15-11Pg1fS.qxd:15-11Pg1fS.qxd 1/1/02 6:17 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం


: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 16 వెల: 6.50




SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT SRIKAKULAM Ph: 8448481380. RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.



శుక్రవారం విశాఖలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రిలయెన్స్ ప్రతినిధి

# ఏపిలో భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

## సిఎం చంద్రబాబుతో భేటీలో కీలక నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా 1 గిగావాట్ సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన జిపియులు, టిపియులు, ఎఐ ప్రాసెసర్‌లతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా 6 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయెన్స్ నిర్మించనుంది. దీంతో పాటు కర్నూలులో 170 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన రిలయెన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

>> ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపిని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామీ ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నా అని ఏపీ గవర్నర్ అన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రారంభోత్సవ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైందే. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నాం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నాం. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి భారతీయ భావన వసుధైక కుటుంబం అనే విషయాన్ని నిరూపించాం. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నాం. బీహార్ ఎన్నికల ఫలితాలు కూడా వచ్చాయి. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నా అని కేంద్ర మంత్రి పీయూష్ అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి వారు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని అన్నారు. గత కొన్ని నెలలుగా ఎపిలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని వివరించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని, ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఎపికి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇక మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను చేరువ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని చెప్పారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుందన్నారు. అగ్రికల్చర్ నుంచి ఏరో స్పేస్ వరకూ వివిధ రంగాల్లో పెట్టుబడులు, యూనిట్లు ఎపికి వస్తున్నాయని పెమ్మసాని చెప్పారు.

# పరిశ్రమలకు వేగంగా అనుమతులు

>> నగరం. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయి. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీపనిచేస్తుంది. వచ్చే పదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం మాకుంది. ప్రధాని మోదీపై ప్రజలు పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచారు. బీహార్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. అందుకే ఎన్డీఏకు మళ్లీ అవకాశం ఇచ్చారు అని ముఖ్యమంత్రి అన్నారు.

# రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం

>>వేస్తుందో, ప్రభుత్వాలు కూడా అంతే వేగంతో స్పందించాలని వారు కోరుకుంటున్నారు. భూమి కేటాయింపులు దగ్గరనుంచి అనుమతులు, ఆమోదాలు, ప్రోత్సహకాలు ఇవన్నీ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేలోగా మంజూరు చేయాలి. మూడో కారణం.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వ్యాపారాన్ని విజయవంతం చేయడంతో పాటు అవసరమైన సంస్కరణలు, విధాన మార్పులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదుతామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

# విశాఖలో 21న శాసనసభ కమిటీ సమావేశం

**విజయవాడ, నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సమగ్ర భూసర్వే తదితరంశాలపై వచ్చిన పిటిషన్లపై శాసనసభ కమిటీ సమావేశం ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు విశాఖ పట్నంలో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కమిటీకి సమర్పించిన సమగ్ర భూసర్వే పిటిషన్‌పై చర్చ జరుగనుందని ఆయన తెలిపారు. సమగ్ర భూసర్వే గతంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు గత నెలల్లో జరిగిన శాసనసభా సమావేశంలోను ఆరోపించారు. ఆయా అంశాలపై ఫిర్యాదులను శాసనసభా కమిటీకి పిటిషన్ రూపంలో అందించాలని ఏపీ శాసనసభా స్పీకరు అయ్యన్న పాత్రుడు ఆదేశించారు. ఈ దశలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ పిటిషన్ దాఖలు చేసారు. దీంతో పాటు భూసర్వే అంశాలపై శాసనసభా కమిటీ చర్చ జరుపుతుంది. పలు ఇతరంశాలపైన విచారణ నిర్వహిస్తుంది.

**17న హౌస్ కమిటీ సమావేశం:** ఆప్కాబ్, డీసీసీబీ, పీఏసీఎస్ లో 2019-2024 మధ్య చోటు చేసుకున్నట్టుగా ఆరోపించబడుతున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తు చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం ఈ నెల 17 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు వెలగపూడి అసెంబ్లీ భవనాల కమిటీ హాల్-1 లో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు.

# కీలక అధికారి అనుమానాస్పద మృతి

>> లకు వివరించారు. పెద్దఎత్తున పోలీ సులు మోహరించి జాగిలాలు, క్లూస్ టీమ్‌లతో సంఘటనా స్థలాన్ని జల్లెడపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన పరకామణి చోరీ కేసులో మృతుడు సతీష్ కీలక అధికారి కావడంతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించారు. సతీష్ మృతదేహం కింద పడిన చోట నుంచి 200అడుగుల దూరంలో పడిపోవడం, ప్రయాణీకులు ఎవరూ చైను లాగి రైలు ఆపకపోవడం పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రధాన కేసులో కీలక అధికారిగా ఉండటంతో సతీష్‌కుమార్ మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తుచేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రయాణం..మరణం మధ్యలో ఏమి జరిగిందోనని విచారిస్తున్నాం: శ్రీనివాసులు ఆచారి, రైల్వే డీఎస్పీ, గుంతకల్లు:** తిరుపతిలో నేడు జరగనున్న సీఐడీ విచారణకు హాజరవడానికి గుంతకల్లులో టికెట్ తీసుకొని రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన సతీష్‌కుమార్ మధ్యలో మరణించడం వెనుక ఏమి జరిగిందోననే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. పలువిషయాలు విచారణలోనే ఉన్నాయి. పూర్తి విచారణ తర్వాత అన్ని విషయాలు నిర్ధారించుకొని వెల్లడిస్తాం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తాం. దర్యాప్తు కొనసాగుతున్నందున కూలంకుషంగా విచారించిన తర్వాతనే పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

**ఉద్దేశపూర్వకంగా చేసిన హాత్యగానే భావిస్తున్నాం: హరి, ఎస్సై సోదరుడు, ప్యాపిలి:**

ఇలాంటి దారుణమైన పరిస్థితి మా సోదరునికి ఎదురవుతుందని ఊహించలేదు. ఇలాంటి పరిస్థితి నిజాయితీగా పనిచేసే ఏ అధికారికి కూడా రాకూడదు. మా ఏ అధికారి సమాచారం ఇవ్వలేదు. మీడియా ద్వారానే తెలుసుకుని ఇక్కడికి వచ్చాం. ఇది ఉద్దేవపూర్వకంగా చేసిన హత్యగానే మేము భావిస్తున్నాం. ఎవరికి ఎలాంటి హాని చేయని, చాలా వరకు సర్దుబాటు మనస్తత్వం ఉన్న వ్యక్తి మా సోదరుడు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి అప్పట్లో అధికారులు ఒత్తిడి తెచ్చి లోక్‌అదాలత్‌లో రాజీచేయించి మా సోదరున్ని బలి తీసుకున్నారు. ఆ తర్వాత ఏ అధికారి కూడా మా సోదరుని పరిస్థితిని పట్టించుకోలేదు. పూర్తి విచారణ చేపట్టి మా సోదరునికి న్యాయం చేయాలి. మా సోదరుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదు. పోలీసులకే రక్షణ కరవైతే ఎలా..?

# సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించుకున్న కోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని తిరుమల పరకామణి నుండి చోరీ చేసిన కేసు విచారణ వేగంగా జరుగుతున్న సమయంలో ఫిర్యాదిదారుడు ,మాజీ ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. కీలక వ్యక్తిగా వున్న పోలీస్ అధికారి అనుమానాస్పదంగా అనంతపురంజిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వేట్రాక్ పక్కన విగతజీవిగా మారడం టిటిడిలో కలకలం రేపుతోంది. సతీశ్‌కుమార్ మృతి పెద్దలపాపపు ఆటలో ఓ ఘట్టంగా అభివర్ణిస్తున్నారు. ఏఆర్ పోలీసువిభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం గుత్తి ప్రభుత్వ రైల్వేపోలీస్‌శాఖలో (జిఆర్‌పి)సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. పరకామణి చోరీ కేసును హైకోర్టు ఆదేశాల మేరకు సిఐడి బృందం తిరుపతిలో విచారణ సాగిస్తోంది. తొలివిడతగా ఈనెల 6వతేదీ సతీశ్‌కుమార్ విచారణకు హాజరై చోరీ కేసుకు సంబంధించి, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకున్న పరిణామాలు వరకు విషయాలు వెల్లడించారు. దర్యాప్తు కీలకదశలో భాగంగా శుక్రవారం విచారణకు గుత్తినుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా ఆయన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఇప్పటికే ఆయన కుటుంబసభ్యులు, బంధువులు కూడా హత్యచేశారనే ఆరోపణలు అనంతపురం జిల్లా పోలీసుఅధికారులకు వెల్లడించారు. దీనివెనుక కుట్ర ఉందనేది తెలిపారు. ఈ నేపథ్యంలో సతీశ్‌కుమార్ మృతితో పరకామణి చోరీ కేసు ఏ మలుపుతిరుగుతుందోననేది టిటిడిలో మరింత ఉత్కంఠరేపుతోంది.

**కీలక ఫిర్యాదిదారుడు మృతి వెనుక కుట్రేనా!?:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో రవికుమార్ అమెరికన్ డాలర్లను 920చోరీ చేశాడు. ఆ సమయంలో పరకామణి భవనంలో విదుల్లో ఉన్న విజిలెన్స్ విభాగం ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరా పుటేజీ ఆధారంగా అక్కడికక్కడే పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులతో వదలిపెట్టారు. ఈ కేసు ఆ తరువాత న్యాయస్థానం వరకు చేరింది. రెండునెలలకు అనూహ్యంగా లోక్‌అదాలత్‌లో ఈ కేసును సతీశ్‌కుమార్ రాజీచేసుకున్నాడు. అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరురాజకీయనాయకులు, టిటిడి ఉన్నతాధికారుల నుండి ,అప్పటి సివిఎస్ఓ నుండి వచ్చిన ఒత్తిడితోనే ఆయన రాజీచేసుకున్నారనేది ప్రధాన ఆరోపణలు. రవికుమార్ కూడగట్టిన ఆస్తులను 14కోట్లవిలువైనవి శ్రీవారికి కానుకగా సమర్పించడం వరకు జరిగిపోయింది. బహిరంగ మార్కెట్లో 80కోట్లు రూపాయలు విలువచేసేవని సిఐడి సమాచారం. రాజీ జరగడంతో భక్తుల కానుకలు, దేవుని సొమ్మును వాటాలుగా పంచుకున్నారనే ప్రధాన ఆరోపణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణకు రావడంతో సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ నృత్వంలోని బృందం తిరుపతిలోనే ఉంటూ దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణ ప్రస్తుతం కీలక దశకు చేరుకుంటున్న సమయంలో రెండవ విడత విచారణకు కేసులో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సతీశ్‌కుమార్ రైల్లో వస్తుండగా రైల్వేట్రాక్ పక్కన మృతదేహంగా మారడం వెనుక కుట్ర కోణం ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లోనూ పోలీస్‌శాఖలోనూ, ప్రజాసంఘాలు అనుమానిస్తున్నారు. ఈఘటనతో పరకామణి కేసులో ఇక టిటిడి మాజీ సివిఎస్ఓ, విజిఓ, ఇద్దరు సిఐలు, ఎస్ఐ కీలకంగా మిగిలారు. మరీ పరకామణి చోరీ కేసులో పెద్ద ట్విస్ట్ నెలకొనడంతో ఇప్పుడు నిందితుడు రవికుమార్‌తోబాటు విచారణ ఎదుర్కొంటున్న సిఐలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందనేది టిటిడిలో వ్యక్తమవుతోంది. మరీ ఆయన మృతి వెనుక కుట్ర దాగివుందనేది అన్ని వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వారం - వర్జ్యం

15-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి రా. 2.39
ఉత్తరఫల్గుణి రా. 11.36, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ. 8.59-10.41
దు.ఉ. 6.12-7.45
శుభసమయం : ఉ. 11.00-11.45
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మొహమాటమునకు పోయి అనుకూలించని పనులు చేయవలసి రావడం అయిష్టతను కలిగిస్తుంది.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మిథునం:** కోర్టు సమస్యలు పరిష్కార మవుతాయి. భూవివాదాలు పరిష్కరించు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి.

**కర్కాటకం:** కీలక నిర్ణయాలలో సొంత నిర్ణయాలు అన్ని విధాల శ్రేయస్కరం. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు వివాదాలకు దారితీస్తాయి. జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపార విస్తరణకు నూతన ఒప్పందాలు సమకూర్చుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు.

**మకరం:** పాత బాకీలు వసూలవుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్య కరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**మీనం :** సంగీత కళాకారులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

>> విజయావకాశాలను మరింత మెరుగుపరిచింది. చిరాగ్ పాశ్వాన్ పాటించిన సక్సెస్ మంత్ర సత్ఫలితాలినిచ్చింది. 29 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఎల్‌జెపిఆర్‌వి 19 సీట్లు కైవసం చేసుకుంది. 2020లో ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఒకే ఒక స్థానంలో గెలుపొందగా, నేడు 19 సీట్లు విజయం సాధించడం విశేషం. అలాగే జెడియు అభ్యర్థులు విజయం సాధించడంలో ఎల్‌జెపి క్రియాశీల పాత్ర పోషించింది. ఇదంతా మోడీ-చిరాగ్ సక్సెస్ మంత్ర అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. మొత్తంగా ఎన్‌డిఏ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి 90, జెడియు 84, ఎల్‌జెపిఆర్‌వి 19, హెచ్ఏఎం(ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. ఇక ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ 34 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఆర్‌జెడి 25 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 స్థానాలతో సరిపెట్టుకుంది. సిపిఐ(ఎంఎల్) (ఎల్) 2, సిపిఐ(ఎం) 1 సీటు గెలుపొందింది. ఎంఐఎం 5 స్థానాల్లో, బిఎస్‌పి 1, ఐఐపి 1 సీటు విజయం సాధించాయి. పార్టీల వారీగా ఓట్ల శాతం పరిశీలిస్తే, బిజెపి, జెడియు కంటే ఆర్‌జెడికి అత్యధికంగా 22.89 శాతం ఓట్లు పడ్డాయి. ఆ తర్వాత బిజెపికి 20.16శాతం, జెడియు 19.23శాతం, కాంగ్రెస్ 8.76శాతం, ఎల్‌జెపిఆర్‌వి 5.02శాతం ఓట్లు లభించాయి. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సొంతంగా జన్ సురాజ్ పార్టీని పెట్టి 239 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టివిస్తృతంగా ప్రచారం చేసినా ఎలాంటి ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్కచోట కూడా ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ సాధించలేకపోయారు. మొత్తంగా 2శాతం ఓట్లను మాత్రమే ఆ పార్టీ పొందగల్గింది.

# త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'

>> టవల్స్ (2)నాప్కిన్లు(6), సబ్బులు(2)సబ్బుపెట్టె, పౌడర్, ఆయిల్, షాంపూ బొమ్మఉంటాయి. బలింగ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే మయంలో కిట్ ఇస్తారు. టిడిపి ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కొన్నాళ్ళు అమలు చేసింది, అయితే కోవిడ్ అనంతరం ఈ పథకాన్ని ఆపేసింది. కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీకిట్' పేరుతో పథకాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించింది.



శుక్రవారం న్యూఢిల్లీలోని నెహ్రూ సమాధి వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా

# మరో తుఫాన్!

>> మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో 350 మి.మీ. వర్షాలు కురిశాయి. 90-100 కి.మీ. వేగంతో గాలులు వీయడంతో భారీ నష్టం జరిగింది. ఐఎమ్‌డీ హైదరాబాద్, చెన్నై కేంద్రాల నుంచి జారీ చేసిన తాజా అలర్ట్ ప్రకారం, బంగాళాఖాతం మధ్య భాగంలో 19 లేదా 20వ తేదీన అల్పపీడనం ఏర్పడనుంది. ఇది త్వరలో డిప్రెషన్‌గా మారి, తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. 25వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్ తీరం దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొదట్లో 4050 కి.మీ. వేగంతో గాలులు, తర్వాత 80100 కి.మీ. వేగానికి పెరిగే అవకాశంని ఉందని చెబుతున్నారు. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు కోస్తా ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# పోలీసుల అదుపులో లిక్కరు స్కామ్ నిందితుడు చొక్రా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులు ముంబాయిలో లిక్కరు స్కామ్‌లో కీలక నిందితులల్లో ఒకరిగా ఉన్న అనిల్ చొక్రాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కరు స్కామ్‌లో ఎంపీ మిథున్‌రెడ్డితో సహా పలువురు వైసిపి నేతలు నిందితులుగా ఉన్నారు. వీరిలో కొందరు రిమాండ్‌లో ఉండగా, మరి కొందరు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న అనిల్ చొక్రా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో చొక్రా ముంబాయిలో ఉన్నట్లు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన విజయవాడకు తీసుకుని వచ్చి. విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉందంటున్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

## రూ.20 కోట్లతో 19 ఆలయాల అభివృద్ధి: డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠాపురం నియోజకవర్గం పరిధిలో శక్తిపీఠం శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీ వల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామనీ, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. కార్తీక మాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగాను, కార్తీక మాసం ముగిసే రోజునా ఆలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చనీ, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రధాన ఆలయాలు అయిన శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళా భక్తులకు దర్శనాలు, పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజంలో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కోరాము. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారి ఆలయం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నాం.

**మండపాల నిర్మాణం... కోనేరు మరమ్మతులు**

శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు రూ.6 కోట్లు వెచ్చించి పిండ ప్రదాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతోపాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరు చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించింది. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరు అయ్యింది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అయిన శ్రీ పురుహూతికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయిస్తున్నాం. పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి రూ.60 లక్షలు, శ్రీ జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.65 లక్షలు, చిత్రాడలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించింది. వీటితోపాటు జీర్ణావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది. పిఠాపురం మండలం నవ ఖండ్రవాడలోని శ్రీ నక్కుల్లమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ రామాలయం, గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం, తాటిపర్తిలోని శ్రీ మార్కండేయసహిత భద్రావతి భావనరుషి స్వామి వారి ఆలయాలను పవన్ కళ్యాణ్ చొరవతో ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయ శాఖ అంగీకారం తెలిపింది. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరరక్షణ అందరి బాధ్యత. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం" అన్నారు.

# ప్రపంచదేశాల్లో తీవ్రతరం అవుతున్న ఉగ్రవాదం

## గ్లోబల్ గార్డియన్ టెర్రర్ సూచీ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం పెను సవాల్‌గా మారిందని, ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలు దీని తీవ్రతతో సతమతమవుతున్నాయని గ్లోబల్ గార్డియన్ టెర్రర్ ఇండెక్స్ 2026 నివేదిక స్పష్టం చేసింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఉగ్రవాదంతో అత్యంత తీవ్రంగా ప్రభావితమైన దేశాల జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. ఈ నివేదికవివరాల్లోకి వెళితే ఆఫ్రికాలోని సుడాన్, మాలి, సోమాలియా, కాంగో వంటి దేశాలతో పాటు ఆసియాలో సిరియా, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ వంటి దేశాలు ఉగ్రవాద కోరల్లో చిక్కుకున్నాయి. అత్యంత తీవ్ర కేటగిరీలో నైజీరియా, మయన్మార్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్ ఉండటం గమనార్హం.

15-11Pg3exHMNWJQE.qxd OK:15-11Pg3exHMNWJQE.qxd 1/1/02 7:33 AM Page 1

సాహిత్య గతి సారంగాల్ని కెలిగ్నే...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

మీ నమ్మకమే మా తరగని సంపద
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 16 వెల: 6.50

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం చంద్రబాబు రోల్ మోడల్

రాష్ట్ర ప్రగతిపై చంద్రబాబు పూర్తి ఫోకస్

సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఎపిలో పుట్టిన ప్రతిబిడ్డ అదృష్టవంతుడే: కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్



శుక్రవారం విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

# ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని, పెట్టుబడులు రావాలని ఆకాంక్షి ంచారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సిఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 'ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఎపిలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా

>>2

# పరిశ్రమలకు వేగంగా అనుమతులు

అవసరమైన మేరకు భూములిస్తాం

72 దేశాల నుంచి ప్రతినిధులు, 522 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారు

సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబరు 14:** రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధరంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన

>>2

# బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

202 స్థానాల్లో ఘనవిజయం

35 సీట్లుదాటని మహాగర్ బంధన్

డిపాజిట్లు దక్కని పికె పార్టీ

**పాట్నా, నవంబరు 14:** బీహార్‌లో ఎగ్జిట్ పోల్స్‌కు మించిన అధికార ఎన్‌డిఏ ఘన విజయం సాధించింది. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే డబుల్ సెంచరీ దాటేసింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 90 సీట్లు గెలుపొంది బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. బీహార్ రాష్ట్ర చరిత్రలో బిజెపికి ఓట్లు, సీట్ల పరంగా ఇదే రికార్డు విజయం. అధికార జెడియు 84 స్థానాల్లో గెలుపొందింది. 2020 ఎన్నికలతో పోలిస్తే జెడియు రెట్టింపు సీట్లు సాధించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన టీమ్ గట్టి సపోర్ట్ ఇవ్వడం జెడియు

>>2


శుక్రవారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద ప్రధాని మోడీ విజయోత్సాహం

జూబ్లీహిల్స్‌ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం 6లో

# త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'



ప్రభుత్వం నిర్ణయం

జోన్ల వారీగా సరఫరాకు టెండర్లు ఖరారు

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే తల్లులకు 'ఎన్టీఆర్ బేబీ కిట్లు'ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు-మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) ద్వారా రెండేళ్ళ పాటు 'రేట్ కాంట్రాక్ట్' పద్ధతిలో కిట్లు సరఫరా చేసేలా ఈ ఏడాది జూన్ 25న టెండర్లు పిలిచారు. కిటలో అదనంగా ఫోల్డబుల్ బెడ్,బ్యాగు చేర్చాలని సిఎం చంద్రబాబు ఆదేశించడంతో ఆ టెండరు రద్దుచేసి సెప్టెంబరు 30న రెండోసారి టెండరు పిలిచారు. 3 జోన్లలో వేర్వేరు సంస్థలకు కిట్ల సరఫరా భాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. టెండరులో 4 బిడ్లు వస్తే జోన్ల వారీగా 13 వస్తువుల కిట్ల సరఫరాకు మూడు బిడ్లు ఖరారు చేశారు. తెలంగాణలో ఒక్కో కిట్‌కు రూ.2,054.60,తమిళనాడులో రూ.2,428.98 చొప్పున ఇస్తుంటే..ఏపీలో ఎల్1గా ఎంపికపైన కేంద్రీయ భాండార్ రూ.1,989.27కు సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీంతో ఎల్2గా అనితా టెక్సాట్ ప్రైవేట్ లిమిటెడ్,ఎల్3గా శంకర్ ఎంటర్‌ప్రైజెస్ అదే ధరకు అందించేలా టెండరు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఏటా సుమారు 3.50లక్షల మందికి కిట్లు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కిట్‌లోబ్యాగు,దోమతెరతో కూడిన పరుపు,ఫోల్డబుల్ బెడ్,వాటర్ ప్రూఫ్ షీట్, దుస్తులు (2),

>>2

# తిరుమల పరకామణి కేసు కీలక అధికారి అనుమానాస్పద మృతి


ఎవిఎస్ఒ సతీష్‌కుమార్(ఫైల్)

తాడిపత్రి సమీపంలో రైలుపట్టాల పక్కన మృతదేహం

కుట్రేనంటున్న కుటుంబసభ్యులు, స్నేహితులు

విచారణ జరుపుతున్న పోలీసులు


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఐజీ షిమోషీ, ఎస్పీ జగదీష్

**తాడిపత్రి, నవంబరు 14, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పరకామణి కేసులో కీలక అధికారిగా వ్యవహరిస్తున్న అప్పటి టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి ప్రస్తుత ఆర్ఐ సతీష్ కుమార్ మృతి ప్రమాదకరమా, పథకమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం తాడిపత్రి సమీపంలోని జూటూరు-కోమలి మధ్య రైలుమార్గంలో పట్టాల పక్కన విగతజీవిగా పడి ఉన్న విషయాన్ని గమనించిన రైల్వే ట్రాక్‌మెన్‌లు సంబంధిత అధికారులకు సమాచారమిచ్చారు. 10.30 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలంలో రక్తపు గాయాలతో చనిపోయిన సతీష్ మృతదేహం వద్ద లభ్యమైన ఐడీకార్డు ద్వారా మృతుడు ఎవరనే విషయాన్ని గుర్తించారు. గతంలో తిరుమల ఏవీఎస్‌వోగా విధులు నిర్వహించి, ప్రస్తుతం గుంతకల్లులో ఆర్ఐ(రిజర్వ్ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న ప్యాపిలికి చెందిన సతీష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో చోటు చేసుకున్న పరకామణి చోరీ కేసులో ఫిర్యాదు దారునిగా ఉన్న సతీష్ కుమార్, లోక్‌అదాలత్‌లో రాజీ అయిన కేసును ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సీఐడీ ముందు హాజరవడానికి గుంతకల్లు నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతికి వెళుతున్నారని తెలిసింది. సతీష్ మృతి సమాచారమందుకున్న డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సతీష్‌కుమార్ ఎక్కడ కింద పడ్డాడు, ఆయన మృతదేహం ఎంత దూరం వచ్చిపడింది అనేవిషయాలను అక్కడి సిబ్బంది పోలీసు అధికారు

>>2

**సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?**

పరకామణి చోరీకేసు దర్యాప్తు చివరలో ఫిర్యాదిదారుడు కనుమరుగు, సిఐడి అధికారులకే షాక్! 2లో

# భాగస్వామ్య సదస్సుకు రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం



వికసిత్ భారత్ లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త:** సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఏపీ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది అనుభవం కలిగిన దార్శనికత కలిగిన నాయకత్వం. ఆయన మరెవరో కాదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారసత్వాన్ని నిర్మించే అవకాశం రాజకీయ నాయకులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే అవకాశం వస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకి రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు.అదే అమరావతి, విశాఖపట్నం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్‌పెట్టుబడులకు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలనేందుకు రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రస్తుతం వేగవంతమైన ప్రపంచంలో మనం ఉన్నాం. మార్కెట్లు, నియంత్రణలు, సాంకేతికత నిరంతరం మారుతున్న ఈ వేగవంతమైన ప్రపంచంలో స్పీడ్ అనేది చాలా ముఖ్యం. నేను వేలాది మంది పెట్టుబడుదారులను, కార్పోరేట్లనుకలిశాను. ఒక్క అంశంపై వారందరిలోనూ ఏకాభిప్రా యం ఉంది. అదే స్పీడ్. కంపెనీ ఎంత వేగంగా అడుగులు

>>2

**భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్** 2లో



# మరో తుఫాన్!

19 లేదా 20న అల్పపీడనం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ మొంథా తుఫాను విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోకముందే మరో సైక్లోన్ వచ్చే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ (ఐఎమ్‌డీ) నిపుణులు ఈ నెల 19 లేదా 20వ తేదీన బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది త్వరగా తుఫానుగా బలపడి, 25వ తేదీన తీరాన్ని దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని ప్రభావంతో కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలపై భారీ నుంచి అతి భారీ వర్షాలుపడే అవకాశం ఉంది. అంతేకాకుండా, మరో నాలుగు రోజుల్లో అంటే నవంబర్ 13 14తేదీల్లో శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడి, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడతాయని ఐఎమ్‌డీ తెలిపింది. అక్టోబర్ చివరిలో తీరాన్ని దాటిన

>>2

# ప్రధాని మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి రుజువు



డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్‌కుమార్‌పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత భారీ విరాళమిచ్చారు. శుక్రవారం తిరుమలలోని టిటిడి ఛైర్మన్ క్యాంప్ కార్యాలయం లో ఛైర్మన్ బిఆర్‌నాయుడును దాత విజయ వాడకు చెందిన మోనిష్ వెంకట సత్యప్రకాశ్ తరపున ప్రతినిధి భూషణ్ కోటి రూపాయలు విరాళాల డిడిని ఎస్వీ అన్నప్రసాదంకు అందజేశారు.



## వేదవిద్యార్థులకు వస్త్రాలు పంపిణీ

తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల ధర్మగిరిలోని వేదవిజ్ఞానం పీఠంలో వేదవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వస్త్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని, వేదపండితులతో కలసి 380మంది విద్యార్థులకు వస్త్రాలను అందజేశారు. ఒక్కొక్కరికి నాలుగు పంచెలు, దుప్పటి వెంకయ్యచౌదరి పంపిణీ చేశారు.



## తిరుమలేశుని ఆశీస్సులందరిపై కలగాలి

తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. శుక్రవారం ఉదయం నైవేద్య విరామసమయంలో సింగపూర్ హోంమంత్రి షణ్ముగం, మలేషియా ఎంపి గణపతిరావుతో కలసి రాష్ట్ర మంత్రి నారాయణ, బోర్డు సభ్యుడు సుదర్శన్, సినీ కళాకారుడు ఆనందసాయి, నటి వాసుకితో వేర్వేరుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయం లోపల ధ్వజస్తంభానికి నమస్కరించిన వీళ్ళు ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అలరించిన థాయ్ డ్రామాటిక్ ఆర్ట్స్

తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవంలో శుక్రవారం థాయ్ డ్రామాటిక్ ఆర్ట్స్ అందరినీ ఆకట్టుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన ట్రెడిషనల్ ఆర్ట్ ఫార్మ్ ఖోన్ నృత్యం. చియాంగ్ మై రాజ్‌భాట్ యూనివర్సిటీ డాక్టర్ విపడా పెచ్చాట్ సదస్సులో నృత్యం గురించి వివరించారు. ఆమె బృందం కళాకారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. మధ్యాహ్నం గర్బానృత్యం గుజరాత్ ప్రజా నృత్యంపై సదస్సు జరిగింది.


## సిఎం, డిసిఎం బాలల దినోత్సవ శుభాకాంక్షలు



విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని సిఎం అన్నారు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని.. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి అని ఉపముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు.

# మాజీ ఎవిఎస్ఓ మృతిలో కుట్ర?

### - ఫిర్యాదిదారుడుకి రక్షణ కల్పించాలంటున్న రాజకీయనేతలు








తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండలస్వామి కానుకల లెక్కించే పరకామణి నుండి విదేశీ డాలర్లు చోరీ కేసులో కీలక ఫిర్యాదిదారుడు, మాజీ ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్రదాగి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరూ ఊహించని రీతిలో ఈ కేసులో విచారణకు వస్తున్న సమయంలో రైల్వేట్రాక్ పక్కన మృతదేహం పడిఉండటం మరిన్ని అనుమానాలకు తావిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ అధికారి, ప్రస్తుతం గుత్తి రైల్వేపోలీస్ సిఐగా పనిచేస్తున్న సతీశ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి డిమాండ్ చేశారు. ఆయన మృతి పెద్దల పాపపు ఆటలో ఓ ఘట్టమేనని అభివర్ణించారు. సతీశ్ మృతి హత్య, అత్మహత్య ప్రజలకు వెల్లడించాలన్నారు. కేసు పూర్వాపురాలు అనేక కుట్రలు, అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కారణంగానే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోరినట్లు గుర్తుచేశారు. విచారణలో పారదర్శకత పాటించాలని, నిందితులు ఎంతటి వారైనా శిక్షించేటట్లు వ్యవహరించాలని మురళీ సూచించారు. ఇదిలా ఉండగా తిరుమల పరకామణి నిందితుడు రవికుమార్‌కు ప్రాణహాని ఉందని, వెంటనే అతన్ని కస్టడీలోకి తీసుకోవాలని జనసేన నేత కిరణ్ రాయల్ సూచించారు. హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణ జరుపుతున్న సమయంలో మాజీ ఏవిఎస్ఓ సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి సంఘటన అనేక అనమానాలకు తావిచ్చిందన్నారు. డిసెంబర్2కి సీల్డుకవర్‌లో దర్యాప్తు అంశాలను సమర్పించాల్సి ఉండటంతో సిఐడి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్న సమయంలో ఇలా జరగడం, గాయాలతో మృతదేహం ఉండటం, అతనిని ఎవరు హతమార్చారనేది తేల్చాలని, డిజిపి దీనిపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజల్లో అనుమానాలను నివృత్తిచేయాలని కిరణ్ రాయల్ తెలిపారు.

ఇదిలా ఉండగా సతీశ్‌కుమార్ మృతిపై ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. సతీశ్ కుమార్‌ను విచారణలో సిఐడి అధికారులు బెదిరించిన కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. బలవంతంగా తనపేరు చెప్పాలని విచారణ అధికారులు ఒత్తిడి చేశారని, పరకామణి కేసులో వస్తున్న వార్తల వల్ల కలత చెంది మానసికంగా బాదపడి విచారణలో వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని భూమన ఆరోపించారు. ఒక సౌమ్యుడు, నిజాయితీ అధికారి అయిన సతీశ్ తనపై అధికారి సివిఎస్ఒ నంసింభకిశోర్ చెప్పినట్లు కేసు రాజీచేసుకున్నానని విచారణలో వెల్లడించాడన్నారు. అయితే కొందరు విజిలెన్స్ అధికారులు, సిఐడితో సంబంధంలేని ఓ అధికారి సతీశ్‌కుమార్‌ను బూతులుమాట్లాడి బెదిరించడంతోనే ఈ దారుణానికి ఒడిగట్టాడని కరుణాకర్‌రెడ్డి చెప్పడం వెనుక పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతోనే విచారణ జరగుతోందని మండిపడ్డారు.

కాగా కీలకదశలో ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ మృతిపై అనుమానాలు వీడటం లేదు. హత్య కోణంలో అనంతపురం పోలీసులు విచారణ చేస్తున్నారు. రవికుమార్ ప్రతిపాదనలతో అతని ఆస్తులపై వైసిపి, అప్పటి టిటిడి పెద్దలు ఆసక్తి చూపారు. రవికుమార్‌కు చెందిన కొన్ని ఆస్తులను విరాళంగా టిటిడి తీసుకుంటున్నట్లు అప్పట్లోనే వెల్లడించి 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసు రాజీ చేయించే వరకు కుట్రదాగి ఉందనేది, ఇప్పుడు మాజీ ఏవిఎస్ఒ సతీశ్ అనుమానాస్పద మృతి వెనుక కుట్ర ఉందనేది వెలుగు చూడనుంది.

### సతీష్ మరణం అనుమానాస్పదం

**- వైసిపి నాయకులు సాకే శైలజానాథ్**

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి మాజీ ఎవిఎస్ఒ సతీష్‌కుమార్ మరణం అనుమానాస్పదమని వైసిపి నాయకులు సాకే శైలజానాథ్ ఆరోపించారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పరకామణి కేసులో సతీష్ కుమార్‌ను విచారించిన సిట్ మళ్లీ విచారణకు రావాలని నోటీసు ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు రైల్వేట్రాక్‌పై మృతదేహం కనిపించిందని అన్నారు. సతీష్‌కుమార్ మరణంపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయని, పోలీసుల వేధింపుల వల్లే ప్రాణాలు తీసుకున్నాడన్న వాదనలూ ఉన్నాయని తెలిపారు. సిట్ విచారణలో ఏం జరిగిందో కూడా తేలాల్సి ఉందని పేర్కొన్నారు. సతీష్‌కుమార్ సిట్ విచారణలో తాను ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయినా వేధించడం వల్లే బలవన్మరణానికి పాల్పడ్డాడని తిరుపతి ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. పరకామణిలో డాలర్ల చోరీ కేసులో అప్పటి టిటిడి ఛైర్మన్ భూమనను లాగేందుకు కుట్రచేసి సతీష్‌పై తీవ్ర ఒత్తిడి చేసినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. అందువల్లే సతీష్‌కుమార్ మరణం అనుమానాస్పదమని, వీటికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడిని రాజకీయ కేంద్రంగా మార్చారని విమర్శించారు.

## పరకామణి కేసు రాజీలో సూత్రధారులెవరు?

### సిఐడి దృష్టి ఇక కీలక వ్యక్తులపైనే!

తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసు వ్యవహారంలో తదనంతరం పరిణామాలపై విచారణ చేపట్టిన సిఐడి అధికారులు అసలు సూత్రధారులెవరనేది గుర్తించే విషయంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఈ కేసులో కుట్రదారులు ఎవరనేది దాదాపుగా సిఐడి నిగ్గుతేల్చేసింది. గత వారం రోజులుపైగానే తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని బృందం పూర్తిగా శుక్రవారం అనుమానాస్పదంగా మృతి చెందిన మాజీ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్, మరో ఇద్దరు సిఐలు, ఇద్దరు విజిఒలు, ఓ ఎస్ఐని, పరకామణి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, ఆ రోజు విధుల్లో ఉన్న ఉద్యోగులను విచారణ చేసి ఆధారాలు రాబట్టారు. ఇప్పుడు కీలక ఫిర్యాదిదారుడు మృతితో తదుపరి గత టిటిడి మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను, టిటిడి మాజీ అధికారిని, మాజీ ఛైర్మన్‌ను కూడా విచారణ చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. శుక్రవారం రెండవసారి సిఐ జగన్మోహన్‌రెడ్డిని, చంద్రశేఖర్, మాజీ విజిఒ బాలిరెడ్డిని, ఎస్ఐని అన్ని కోణాల్లో విచారణ చేసి వివరాలు రాబట్టారు. గత బోర్డులోని పెద్దలు, టిటిడి అధికారి ఆదేశాలతోనే ఇలా చేయాల్సి వచ్చిందని క్లైమాక్స్‌లో వెల్లడించారనేది సమాచారం. సిఐడి బృందం అన్ని కోణాల్లో నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను, గత పోలీస్ అధికారులును విచారణ చేసింది. శ్రీవారి కానుకగా రూ.14 కోట్ల విలువైన ఆస్తులను రవికుమార్ నుండి టిటిడికి విరాళంగా ఇప్పించాలని ఎందుకు అనుకున్నారు. ఎవరు ఆదేశించారనేది ఇప్పుడు కీలకంగా విచారణలో రానుంది. ఇదే కేసులో పిల్‌ను, పిటిషన్‌ను ప్రదాన న్యాయమూర్తి బెంచ్ విచారణ చేయనుండటంతో జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయనేది ఆందోళనకరంగా మారింది.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకున్న గ్రామస్తులు



పెద్దపంజాణి, నవంబరు 14 ప్రభాతవార్త: కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను అటవీ అధికారుల సమాచారంతో గ్రామసు_్తలు అడ్డుకున్న సంఘటన శుక్రవారం వేకువజామున చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలంలోని అప్పినపల్లిలో చోటుచేసుకుంది. నిందితులు పరారయ్యారు. ఈసంఘటనకు సంబంధించి గుర్తు తెలియని స్మగ్లర్లు కారులో రూ.7 లక్షల విలువ చేసే పది ఎర్రచందనం దుంగలను పులిచెర్ల నుంచి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్నారు. పోలీసులు, అటవీ అధికారులకు సమాచారం రాగా వారు వెంబడించారు. అయితే వాహనాన్ని దుండగులు ఆపకుండా ముందుకు నడపసాగారు. మార్గమధ్యలో ఓ వ్యక్తిని సైతం ఢీ కొట్టబోయారన్నారు. విషయాన్ని పలమనేరు ఎఫ్ఆర్వో నారాయణకు తెలుపగా ఆయనతో పాటు పలమనేరు సిఐ మురళీమోహన్, గంగవరం సిఐ పరశు రాముడుకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అప్పినపల్లి గ్రామస్తులను అప్రమత్తం చేయగా గ్రామస్తులు అడ్డుకోగా స్మగ్లర్లు శంకరరాయలపేట చెరువు కట్ట కింద వాహనాన్ని నిలిపేసి పరారైనట్లు చెప్పారు. అనంతరం అక్కడకు చేరుకున్న అటవీ అధికారులు ఎర్రచందనం దుంగలను కారుతో సహా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. ఈ విషయం మండలంలో కలకలం రేకెత్తించింది.

### గ్రామస్తులకు డి.సిఎం పవన్ ప్రశంసలు

అక్రమంగా తరలుతున్న ఎర్రచందనాన్ని పట్టుకున్న అప్పినపల్లి గ్రామస్తులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ఎక్స్ ఖాతా వేదికగా అభినందించారు. గ్రామస్తుల చొరవ, ధైర్యాన్ని ప్రశంసించారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ అభినందించారు.

# శతజయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- భక్తుల కోసం 300 అదనపు బస్సులు, 165 ప్రత్యేక రైళ్లు
- 5 వేల మంది పోలీసులతో భద్రత: జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 14 ప్రభాత వార్త ప్రతినిధి: భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను భవ్యంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం రైల్వే స్టేషన్ నుండి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి రవాణా సేవలు అందిస్తున్నామన్నారు. అలాగే దాదాపు 300 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, యాత్రికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు రైల్వే శాఖ ద్వారా 165 స్పెషల్ రైళ్లు నడపనున్నట్టు సమాచారం ఉందన్నారు. ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల్లో యాత్రికుల కోసం విస్తృతంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా ఫుడ్ కౌంటర్లు, మెడికల్ క్యాంపులు త్రాగునీరు ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల్లో ప్రత్యేక ఫుడ్ కౌంటర్లు, అన్ని పార్కింగ్ ప్రాంతాల్లో రాత్రి వేళ అవసరమైన లైటింగ్ సదుపాయాలు, వృద్ధులు, వికలాంగులకు మినీ బస్సుల ద్వారా ప్రత్యేక రవాణా, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో 300 మంది శానిటేషన్ వర్కర్లు, సూపర్వైజర్లు నియమించి పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. ఈ నెల 19 నుండి 23 వరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు సహా అనేక మంది ప్రముఖులు పుట్టపర్తి చేరుకునే అవకాశముందని చెప్పారు. వారి రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక రవాణా సౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు.

### 5,000 మంది పోలీసుల నియామకం

పుట్టపర్తి మొత్తం ప్రాంతంలో రద్దీ తగ్గేందుకు, భద్రత బలోపేతం చేసేందుకు 5 వేల మంది పోలీసులు షిప్టుల వారీగా విధుల్లో నియమించారని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని వేగంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక యంత్రాంగం సిద్ధం ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 ప్రకారం పర్యవేక్షణ చేస్తారని, అదేవిధంగా పట్టణం చుట్టుప్రక్కల 250 నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాత్రికులు ఏదైనా సమాచారానికి లేదా సహాయానికి 1800 233 5598 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయవచ్చన్నారు.

### ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీ

ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఏర్పాట్లను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. శుక్రవారం ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి ఉచిత బస్సులు ఏర్పాటు, కార్లు, బస్సుల పార్కింగ్, త్రాగు నీటి వసతి, ఉచిత వైద్య శిబిరం తదితరాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించి విధులలో ఉన్న సిబ్బంది నిర్వహిస్తున్న పనిని పరిశీలించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఆర్టీసీ, మున్సిపల్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులీనుతున్న పుట్టపర్తి

### నిరంతరాయ కరెంట్ సరఫరానే ఎస్పిడిసిఎల్ లక్ష్యం



అనంతపురం, నవంబరు 14 ప్రభాతవార్త బ్యూరో: శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు ఎపిఎస్పిడిసిఎల్ నడుం బిగించింది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే పుట్టపర్తిలో విద్యుత్ వెలుగులను విరజిమ్మేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ప్రణాళికతో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసింది. జయంత్యోత్సవాలు-1 సమయంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని అంచనావేసిన ఎపిఎస్పిడిసిఎల్ అందుకనుగుణంగా విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్లు, లైన్ల వంటి విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేసింది. నిరంతరాయ విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు పవర్ బ్యాకప్ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచింది. సరఫరాలో అంతరాయం తలెత్తితే సరఫరా పునరుద్ధరణ కోసం 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసింది. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు(ఎస్ఎస్ఎస్సిటీ) కోసం ప్రత్యేకంగా వెంగలామచెరువు వద్ద 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. లోడ్‌ను సమర్థవంతంగా భరించేందుకు వీలుగా సబ్‌స్టేషన్‌లో 28 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ విధులకు ఆటంకం ఏర్పడకుండా పోలీస్ కార్యాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 100 కెవిఏ నుంచి 160 కెవిఏకి పెంచారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద 100 కెవిఏ ట్రాన్స్ ఫార్మర్, సందీప్ బెల్ వ్యూ లేఅవుట్, వెస్ట్ గేట్, ఇతర పోలీసు వసతి ప్రాంతాల్లో కూడా కొత్త ట్రాన్స్ ఫార్మర్లను, లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

### రూ. 7.20 కోట్ల వ్యయంతో పుట్టపర్తి విద్యుత్ వ్యవస్థ బలోపేతం

పుట్టపర్తిలో విద్యుత్ సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా ముందస్తు ప్రణాళికను రూపొందించి, కట్టుదిట్టంగా అమలు చేశాం. ఈ ప్రణాళికలో భాగంగానే రూ.7.20 కోట్ల వ్యయంతో పుట్టపర్తి విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశాం. శ్రీసత్యసాయి బాబా జయంతోత్సవాలకు ముందే కీలక విద్యుత్ పనులను పూర్తి చేశాం. ఈ ఉత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకుని, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరానే ధ్యేయంగా 150 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిబ్బందిని నియమించడంతోపాటు 60 మంది కాంట్రాక్టు సిబ్బందిని సేవలకు అందుబాటులో వుంచాం. ఈ కృషి వినియోగదారుల పట్ల అంచలంచలమైన సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నాం.

- ఎపిఎస్ పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి

## ఏనుగు జాడకై 'డ్రోన్'తో జల్లెడ

కుప్పం, నవంబరు 14 ప్రభాతవార్త: కుప్పం మండలం కూర్మానిపల్లి మల్లకుంట వద్ద రైతు కిట్టప్పను హతమార్చిన ఏనుగు జాడను కనుగొనేందుకు అటవీ అధికారులు సరిహద్దు అటవీ ప్రాంతాన్ని డ్రోన్ సాయంతో జల్లెడ పట్టారు. కుప్పం సరిహద్దుతో పాటు తమిళనాడు అటవీ ప్రాంతంలో సైతం డ్రోన్ ఎగరవేయించారు.అయితే ఏనుగు జాడ తెలియరాలేదు. అయితే ఏనుగు తమిళనాడులోని హోసూరు వైపు వెళ్లి ఉంటుందని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. మరలా ఏనుగు తిరిగి ఇటువైపు రాకుండా ఇరు రాష్ట్రాల అటవీ అధికారులు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఏనుగును దట్టమైన అటవీ ప్రాంతంలో తరిమేందుకు తమిళనాడు అధికారులతో మాట్లాడినట్లు ఎఫ్ఆర్వో జయశంకర్ తెలిపారు.

## నర్సింగ్ ప్రవేశాల నిబంధనల సవరణ

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: భారత నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) మార్గదర్శకాలకు అనుగుణంటీ అనుగుణంగా ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాల నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 నుంచి నీట్ నర్సింగ్ ప్రవేశపెట్టేవరకు ఏపీ నర్సింగ్ సెట్-2025 ర్యాంకు, స్కోరు ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయని పేర్కొంది. జనరల్ విద్యార్థులకు 50 పర్సంటైల్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు 40, జనరల్-పిడబ్ల్యూడీలకు 45, ఎస్సీ, ఎస్టీ, ఎబీసీ క్యాటగిరీలకు చెందిన పిడబ్ల్యూడీలకు 40 పర్సంటైల్‌ను అర్హతగా నిర్ణయించింది. కన్వీనర్ కోటా 60 శాతానికి రిజర్వేషన్ వర్తిస్తుందని, మేనేజ్‌మెంట్ కోటా 40 శాతం వెబ్ కౌన్సెలింగ్ ద్వారా మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తామని పేర్కొంది. ఈ రెండు కోటాల ప్రవేశాలను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తుందని పేర్కొంది. మైనార్టీ కళాశాలల్లో సీట్లు ముందుగా ఆ వర్గం అభ్యర్థులతో నింపాలని, వారు లేకపోతే మెరిట్ ఆధారంగా ఇతరులకు కేటాయించాలని పేర్కొంది. ఎంపిక బాధ్యతను వీసీ నేతృత్వంలోని కమిటీకి అప్పగించింది.

## ఓఎంసీ గనుల సరిహద్దుల నిర్ధారణ కమిటీ పునర్నియామకం

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి చెందిన గనుల హద్దులను క్షేత్రస్థాయిలో ఖరారు చేసేందుకు సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటు చేసిన కమిటీని పునర్నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. తొలుత ఈ కమిటలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు దులియా ఛైర్మన్‌గా, కేంద్ర సాధికార కమిటీ తరపున చంద్రప్రకాశ్ గోయల్, గనుల శాఖ సంయుక్త సంచాలకుడు డి.శ్రీనివాసరావు, అనంతపురం డీఎఫ్ఓ గురుప్రభాకర్, కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తరపున డాక్టర్ జి.త్రినాథ్‌కుమార్ సభ్యులుగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ సంచాలకుడిని కన్వీనర్‌గా నియమించారు. వీరితో పాటు అనంతపురం కలెక్టర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు చెందిన కర్నూలు ఆర్‌జెడీ, గనుల శాఖ డీడీ కమిటీకి సహకారం అందిస్తానని గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. తాజాగా వీరిని కమిటీ నుంచి తొలగించి, సుప్రీం కోర్టు సూచించిన శాఖ అధికారులనే సభ్యులుగా కొనసాగేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు షురూ!



విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విజయవాడలోని ఠాగూర్ లైబ్రరీలో స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాభివృద్ధికి వ్యక్తి అభివృద్ధికి పుస్తక పఠనం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు ఆధునిక దేవాలయాలు అయిన గ్రంథాలయాల ఆవశ్యకతను ఆధునిక తరానికి తెలియజేయాల్సి న అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్ర, కార్పొరేటర్ నేలిబండ్ల బాలస్వామి, చంద్రిక యుపిఎస్సి ట్రైనర్, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, సిబ్బంది జి ఉమారాణి, వై.ధనలక్ష్మి, డి.నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఫణిబాబు, దుర్గమ్మ, సునీత, బ్రైట్ మైండ్స్ అధ్యక్షురాలు స్వాతి పూర్ణిమ, వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు.




విసిని సత్కరిస్తున్న దృశ్యం

## విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం

### ద్రవిడ వర్సిటీ వి.సి. ఆచార్య దొరస్వామి

కుప్పం, నవంబరు 14 ప్రభాతవార్త: ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని ఇందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని ద్రవిడ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.దొరస్వామి సూచించారు. శుక్రవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో భారత రత్న దివంగత నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి విసి ఆచార్య దొరస్వామి, ఎస్వీ గ్రూప్స్ ఛైర్మన్ బిఎం దయానిధి, డైరెక్టర్ లోహిత కృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విసి మాట్లాడుఎతూ నేటి బాలలే రేపటి నవభారత రత్నాలు అని వారి బంగారు భవితకు అందరూ కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలు ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. చిన్నతనం నుంచే అందరితో సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విజయవాడ భవానీ దీపంలో

## అడ్వెంచర్ థ్రిల్ సిటీ

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: విజయవాడ లోని భవానీ ద్వీపంలో 'అడ్వెంచర్ థ్రిల్ సిటీ' ఏర్పాటుకు విశ్వనాథ్ ఎవెన్యూ సంస్థకు పది ఎకరాల భూమి కేటాయింపుతో పాటు రాష్ట్ర పర్యాటక విధానంలో భాగంగా ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ నెల 7న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస ఐపీబీ) సమావేశంలో నిర్ణయించిన మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖను ఆదేశించింది. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రాజెక్ట్ ఏర్పాటుకు రూ.51.48 కోట్లు వెచ్చించనున్నారు. దీంతో 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించింది.

### తాళ్ళపాలెంలో వినోదాల ఉద్యానం

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: కృష్ణాజిల్లా మచిలీపట్నం వద్ద తాళ్ళపాలెంలో రూ.157.53 కోట్లతో వినోదాల ఉద్యానం, రిసార్ట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మైరా బేసైడ్ రిసార్ట్స్‌కు 20 ఎకరాల భూమి కేటాయించడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్ట్ ఏర్పాటుతో 380 మందికి ఉపాధి లభించ నుంది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పర్యాటక సంస్థను ఆదే శిస్తూ, ఆ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'ఎస్కేపేడ్' సక్సెస్

## అంగారకుడి దిశగా సాగుతున్న ప్రయాణం

## మార్స్‌పై వాతావరణాన్ని పరిశీలించేందుకు నాసా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మార్క్ మిషన్ 'ఎస్కేపేడ్' ప్రయోగం విజయవంతమైంది. అపరకుబేరుడు, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు చెందిన 'బ్లూ ఆర్జిన్'కు చెందిన జంబో రాకెట్ అంతరిక్ష నౌకను నింగిలో ప్రవేశపెట్టింది. తర్వాత సదరు రాకెట్ విజయవంతంగా భూమిని చేరింది. వాతావరణ సమస్యలు, సౌర తుపాను కారణాలతో కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న 'ఎస్కేపేడ్' మిషన్ ఎట్టకేలకు గురువారం అంగారకుడి దిశగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఫ్లోరిడా తీరంలో కేప్ కెనవెరల్ స్పేస్ స్టేషన్ నుంచి అతిశక్తివంతమైన రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'తో అంతరిక్ష నౌక ఆకాశంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగంతో 321 అడుగుల భారీ రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'.. రోబోటిక్ మార్స్‌సైన్స్, భారీ వాణిజ్య రాకెట్లకు సంబంధించి కొత్త శకానికి నాంది పలికింది. 'ఎస్కేపేడ్'ను నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడానికి గల కారణం ఈ మిషన్‌లో రెండు ఉపగ్రహాలు ఉండడమే. బ్లూ, గోల్డ్ పేర్లు కలిగిన ఈ ఉపగ్రహాలు అంగారకుడి వాతావరణాన్ని పరిశీలించనున్నాయి. అంగారక గ్రహం ఎలా తన వాతావరణాన్ని కోల్పోయిందో ఇవి పరిశోధించనున్నాయి. మార్స్ పరిణామం, నివాసయోగ్యతకు సంబంధించి అర్థం చేసుకోవడానికిఈ ప్రయోగం ఉపయోగపడనుంది. అంతేకాకుండా ఈ ఉపగ్రహాలు మార్స్ అయస్కాంత క్షేత్రం, ప్లాస్మా వాతావరణాన్ని శోధించనున్నాయి. బిలియన్ల యేళ్ల కొద్ది నిగూఢంగా ఉన్న డేటాను ఇవి సేకరించనున్నాయి.

'ఎస్కేపేడ్' అంతరిక్ష వాహక నౌక ఒక యేడాదిపాటు భూకక్ష్యలో తిరుగుతూ 2027 నాటికి అంగారకుడి కక్ష్యలోకి చేరనుంది. ఒకసారి మార్స్ కక్ష్యలోకి ప్రవేశించగానే బ్లూ, గోల్డ్ ఉపగ్రహాలు పనిచేయడం ప్రారంభిస్తాయి. ప్రయోగం తర్వాత జంబో రాకెట్ అయిన 'న్యూ గ్లెన్' తిరిగి భూమిని చేరింది. అట్లాంటిక్ సముద్రంలోని రికవరీ షిప్ జాక్లయిన్‌పై సురక్షితంగా దిగింది. దీంతో బ్లూ ఆర్జిన్ చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా మిగిలింది. ఇప్పటి వరకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌కు మాత్రమే రాకెట్ల రీయూజబుల్ టెక్నాలజీ ఉంది. తాజాగా 'బ్లూ ఆర్జిన్' ఆ మార్క్‌ను పొందింది. దీంతో స్పేస్ ఎక్స్‌కు బ్లూ ఆర్జిన్ పోటీదారుగా మారింది.

# పడిలేచిన కెరటం చిరాగ్‌పాశ్వాన్!

## ఒక్కసీటునుంచి 75% స్ట్రైక్‌రేట్ సాధించిన యువకెరటం



**పాట్నా, నవంబరు 14:** ప్రధానిమోడీకి హనుమంతుడి లాంటివాడినని ఆయనకు విధేయుడిగానే కొనసాగుతానని ముందునుంచి చెపుతూ వస్తున్న ఎల్జేపీ పాశ్వాన్ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్ ఒక్కసీటునుంచి పడిలేచి ఏకంగా 22 స్థానాలు సాధించిన అధినేతగా నిలిచారు. బీహార్‌ప్రభుత్వం ఏర్పాటులో ఇపుడు కీలకంగా కొనసాగుతున్నారు. ముందునుంచి కూడా పాశ్వాన్‌కుటుంబం మోడీకి అండగానే నిలిచింది. రాముడికి ఆంజనేయుడిగా ఆనాడు రామ్‌విలాస్‌పాశ్వాన్ నిలిస్తే ఇపుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా అదే విధంగా కొనసాగారు. ఒక్కసీటుకే పరిమితమై రాజకీయాల్లో వెనక్కి నెట్టేసారని భావించిన చిరాగ్‌పార్టీ ఇపుడు ఏకంగా 22 స్థానాలు నిలబెట్టుకుని తన సత్తాను చూపించింది. ఈ విజయంతో చిరాగ్‌పై ఉన్న "ఓట్ కట్టర్" అనే ముద్ర పూర్తిగా తుడిచిపెట్టుకునిపోయింది. ఎన్డీయే కూటమిలోని బిజెపి జెడియులతోకలిసి పోటీచేసిన ఎల్జేపీఆర్వీపీ పార్టీ మంచి పనితీరుచూపించింది. పాట్నాలోని రాజకీయ సమీకరణాలనుపూర్తిగా మార్చివేసింది. 2020 ఎన్నికలతోపోలిస్తే చిరాగ్‌కు అతిపెద్ద రాజకీయ మలుపుగా నిలిచింది. ఆనాటి ఎన్నికల్లో చిరాగ్ 137 స్థానాల్లో పోటీచేసినా ఒకే సీటు గెలిచారు. అప్పటి సీఎం నితీష్‌కుమార్‌ను టార్గెట్‌చేసుకుని చేసిన ప్రచారం జెడియు ఓట్లను సమూలంగా చీల్చివేసింది. దీనితో ఆపార్టీ బలం 71 నుంచి 43స్థానాలకు పడిపోవడంతో చిరాగ్ కీలకం అయ్యారు. అయితే ఈసారి ఎల్జేపీ కేటాయించిన 29 స్థానాల్లో 22 స్థానాల్లో గెలిచి తన టార్గెట్, సత్తాను నిరూపించింది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, బాబా పశుపతినాథ్ పరాస్‌తో చీలిక తర్వాత చిరాగ్ రాజకీయంగా తన బలం క్రమేపీ పునరుద్ధరించుకోగలిగారు.ఎన్నికల సంఘం పార్టీగుర్తును పేరును సైతం హోల్డ్‌లో ఉంచింది. ఆదశలోనే కొత్తపార్టీని స్థాపించి తన తండ్రి వైభవాన్ని కొనసాగించారు. 43 ఏళ్ల చిరాగ్ గతంలో నితీష్‌కుమార్‌పైనే తన అభ్యంతరాలని, ప్రధానిమోడీ లేదా బిజెపితో కానేకాదని స్పష్టంచేసారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన వైరాన్ని పక్కనపెట్టారు. పార్టీ ఉత్తర, మధ్య, దక్షిణ బీహార్‌లలోని బహదూర్‌గంజ్, గోవింద్ గంజ్, మహువా, భక్తియార్‌పూర్‌వంటి నియోజకవర్గాల్లో తన సత్తాను చూపించింది.

# 95సార్లు ఓడిపోయి రికార్డు సాధించిన రాహుల్

## బీహార్ ఎన్డీయే విజయంపై బిజెపి సెటైర్లు



**న్యూఢిల్లీ, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి చితికిలపడిపోయింది. 243 అసెంబ్లీ స్థానాలకు గానూ 30 స్థానాల్లో కూడా ప్రభావంచూపించలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. మూడింట రెండు వంతుల మెజారిటీతో దూసుకుపోయింది. ఏకంగా 200కిపైగా స్థానాల్లో గెలిచింది. ఇక ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఘోర పరాభవం కావడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. రాహుల్ ఇప్పటి వరకూ 95 ఎన్నికల్లో ఓడిపోయారంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 2004 నుంచి 2025 వరకూ దేశంలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ దాదాపు 95 ఎన్నికల్లో ఓడిపోయిందని బీజేపీ నేత అమిత్ మాలవీయ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీకి మరో ఎన్నిక, మరో ఓటమి. ఈ ఓటమితో రాహుల్ 95 సార్లు ఓడిన రికార్డును కైవసం చేసుకున్నారు. ఎన్నికల ఓటముల్లో స్థిరత్వానికి అవార్డులు ఉంటే అవన్నీ రాహుల్‌కే దక్కుతాయంటూ మాలవీయ ఎక్స్ పోస్టులో ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది. కాగా, దేశంలో ఓట్ల చోరీ జరిగిరందంటే రాహుల్ గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల్లో 'ఓట్ చోరీ' అస్త్రంగా బరిలోకి దిగారు. ఎన్నికలకు ముందు దాదాపు 23 జిల్లాల పరిధిలో 16 రోజులపాటూ 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. తమను ఓడించేందుకు బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ 'ఓట్ చోరీ' ప్రభుత్వం అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో జానపద గాయని సంచలనం

## 25 ఏళ్లకే ఆలినగర్ ఎమ్మెల్యేగా మైథిలీ ఠాకూర్ విజయం



**ఆలినగర్,(బీహార్), నవంబరు 14:** ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ సోషల్‌మీడియాను కుదిపేసిన మైథిలీ ఠాకూర్ ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో సంచలన రికార్డు నెలకొల్పారు. బీహార్ అసెంబ్లీ కి ఎన్నికైన 25 ఏళ్ల అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. దాంతో తొలిసారి బీహార్ అసెంబ్లీలో అడుగు పెట్ట బోతున్నారు. వాస్తవానికి 2008లో అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత బీజేపీ ఇక్కడ తొలిసారి జయకేతనం ఎగురవేసింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఫేస్‌బుక్‌లో అయితే 1.4 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. 2024లో శబరి మీద పాడిన ఆమె పాట ప్రధాని మోదీని ఆకర్షించింది. ఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. మైథిలీ ఠాకూర్ 2000 జూలై 25న మధుబని లోని బేనిపట్టిలో జన్మించారు. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు.



# ఉప ఎన్నికల్లో కొంత భేదం, కొంత మోదం

## బిజెపికి జమ్ముకశ్మీర్‌లో గెలుపు, రాజస్థాన్‌లో ఓటమి

## ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలదే హవా

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జమ్మూకాశ్మీర్‌తోపాటు ఏడు రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపికి తీపి విజయాలు, చేదు ఓటములు లభించాయి. ఉప ఎన్నికలు జరిగిన 8 స్థానాల్లో బిజెపి రెండు స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ రెండు సీట్లు చేజిక్కించుకుంది. రాజస్థాన్‌లోని సిట్టింగ్ స్థానాన్ని బిజెపి చేజార్చుకోగా, కాంగ్రెస్ విజయం సాధించింది. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పరిధిలోనిది. జమ్మూకాశ్మీర్‌లోని నగ్రోటాలో బిజెపి సిట్టింగ్ స్థానం తిరిగి కైవసం చేసుకుంది. దేవేందర్ సింగ్ రాణా మరణంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించగా, అతని కుమార్తె దేవ్‌యాని రాణా 24,647 ఓట్ల తేడాతో జమ్మూకాశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ అభ్యర్థి హర్ష్ దేవ్ సింఘ్‌పై విజయం సాధించారు. మరోవైపు అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) సిట్టింగ్ స్థానం 'బుద్గామ్'లో పరాజయం పాలైంది. ఇక్కడ పిడిపి అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజిర్ 4,478 ఓట్లతో గెలుపొందారు. ఒడిశాలో నుపాడ స్థానాన్ని అధికార బిజెపి తిరిగి నెలబెట్టుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి ఘసి రామ్ మాజీపై 83,748 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి జయ్ ధోలకియా విజయం సాధించాడు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానం "అంటా"లో 15,612 ఓట్లతో ఓడిపోయింది. ఇక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి ప్రమోద్ జైన్ విజయం సాధించారు. పంజాబ్‌లో టర్న్‌టరన్ నియోజకవర్గంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మళ్లీ జెండా ఎగరేసింది. శిరోమణి అకాలీదల్ అభ్యర్థి సుఖ్వీందర్ కౌర్‌ను 12,091 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు ఓడించాడు. తెలంగాణలోని జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో నిర్వహించిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున దివంగత గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్లతో విజయం సాధించాడు. జార్ఖండ్‌లో అధికార జెఎంఎం తన సిట్టింగ్ స్థానం ఘట్‌శిలను తిరిగి నిలబెట్టుకుంది. ప్రతిపక్ష బిజెపి అభ్యర్థి బాబులాల్ సొరేన్‌పై 38,601 ఓట్ల తేడాతో జెఎంఎం అభ్యర్థి సోమేష్ చంద్ర సొరేన్ విజయం సాధించాడు. మిజోరంలో ఎంఎన్ఎఫ్ అభ్యర్థి డా. ఆర్.లలాథంగ్లియానా 562 ఓట్ల తేడాతో జారమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అభ్యర్థి వన్‌లాల్‌సైల్వోను ఓడించాడు. మొత్తంగా ఉప ఎన్నికల ఫలితాల తీరును పరిశీలిస్తే,

రాజస్థాన్, జమ్మూకాశ్మీర్ మినహా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోగా, కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ తన స్థానాన్ని ప్రతిపక్ష పిడిపికి అప్పగించింది.



# బుద్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్.. పిడిపి అభ్యర్థి విక్టరీ

**శ్రీనగర్, నవంబరు 14:** జమ్మకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకుషాక్ ఎదురైంది. గత ఏడాది ఆయన రాజీనామా చేసిన కంచుకోట బుద్గామ్ లో నేషనల్ కాన్ఫరెన్స్ ఓడిపోయింది. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా సయ్యద్ ముంతాజీర్ ఈ స్థానాన్ని గెలుచు కున్నారు. గత ఏడాది జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కుటుంబానికి కంచుకోట అయిన గండేర్‌బాల్‌తో పాటు పార్టీ కంచుకోట బుద్గామ్‌లో ఒమర్ అబ్దుల్లా పోటీ చేశారు. రెండు స్థానాల్లో గెలుపొందడంతో బుద్గామ్ స్థానానికి రాజీనామా చేశారు. కాగా, నవంబర్ 11న బుద్గామ్‌తోపాటు నగ్రోటాకు ఉప ఎన్నికలు జరిగాయి. శుక్రవారం వెలువడిన ఫలితాలు సీఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్ ఇచ్చాయి. మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీడీపీ అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజీర్ బుద్గామ్‌లో విజయం సాధించారు.

# బీహార్‌లో కాంగ్రెస్ మరింత పతనం

- 2020కంటె తక్కువగా సీట్లు, ఓట్లు - పనిచేయని రాహుల్ ఓట్ చోరీల ప్రచారం
- తాజా ఫలితాల్లో 6 సీట్లు మాత్రమే - 8.75 శాతానికి పడిపోయిన ఓట్లు

**పాట్నా, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో అత్యంత ఘోరపరాభవం కాంగ్రెస్‌కు ఎదురైంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి భారీ షాక్ ఇచ్చాయి. బీజేపీ ఓట్లను దొంగిలిస్తోందంటూ రాహుల్ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర పూర్తిగా విఫలమైంది. పోటీ చేసిన 61 స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ ఏడాది ఆగస్టులో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభించారు. సుమారు 1,300 కిలోమీటర్ల మేర 25 జిల్లాల్లోని 110 నియోజకవర్గాల గుండా ఈ యాత్ర సాగింది. అయితే, యాత్ర సాగిన ఒక్క నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీయకపోవడం గమనార్హం. గతంలో రాహుల్ చేపట్టిన 'భారత్ జోడో' యాత్ర 2023 తెలంగాణ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి మేలు చేశాయని భావించినప్పటికీ, బీహార్‌లో ఆ మ్యాజిక్ పనిచేయలేదు. ఎన్నికల జాబితా సవరణల పేరుతో బిజెపి ఓట్లను తొలగిస్తోందన్న రాహుల్ ఆరోపణలను బీహార్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడు, మహాఘట్‌బంధన్‌లో ఐక్యత లేకపోవడం, తేజస్వి యాదవ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించడంలో కాంగ్రెస్ సంశయించడం, ఉమ్మడి ప్రచార వ్యూహం కొరవడటం వంటి అంశాలు కూడా ఓటమికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. యాత్రతో కార్యకర్తల్లో వచ్చిన ఉత్సాహం ప్రచారం ముగిసేనాటికి నీరుగారిపోయింది. 2020 ఎన్నికలతో పోలిస్తే... ఓట్లు, సీట్ల పరంగా కాంగ్రెస్ పార్టీ చాలా దిగజారిపోయింది. 2020లో 27శాతం ఓట్లతో 21 స్థానాల్లో విజయం సాధించగా, ఈ సారి 8.75శాతం ఓట్లు రాగా 6 స్థానాల్లో గెలుపొందింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22.2 శాతం ఓట్లు పొంది 3 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బీహార్‌లో చతికిలపడిపోతోంది. ప్రతి ఎన్నికల్లోనూ ఓట్లు, సీట్ల పరంగా తగ్గుతూ వస్తోంది.

## తరన్‌తరన్ సెగ్మెంట్‌లో ఆప్ విజయం



**అమృత్‌సర్, నవంబరు 14:** ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ లో తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంది. తారన్ తరన్ నియోజకవర్గం నుంచి పంజాబ్ అసెంబ్లీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్ ఈ ఏడాది జూన్‌లో మరణించడంతో ఆ స్థానానికి ఈ నెల 11న ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధూ 12 వేలకు పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థికి మొత్తం 42,649 ఓట్లు రాగా శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి రంధావాకు 30,558 ఓట్లు పోలయ్యాయి. అంటే 12,091 ఓట్ల మెజారిటీతో ఆప్ తన సిట్టింగ్ స్థానంలో గెలిచింది. స్వతంత్ర్య అభ్యర్థి మన్‌దీప్ సింగ్ 19,620 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్‌కు నాలుగో స్థానం, బీజేపీకి ఐదో స్థానం దక్కింది. కాగా ఈ విజయం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు కలిసివచ్చే అవకాశం ఉంది. పంజాబ్‌లో ఆప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం ఏడు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగగా ఆరు స్థానాల్లో ఆప్ గెలిచింది.

# పార్టీలను గెలిపించి సొంతింట్లో ఓటమి చవిచూసిన ప్రశాంత్‌కిశోర్



**పాట్నా,నవంబరు 14:** దేశంలో ప్రధాన రాష్ట్రాల ఎన్నికల్లో రాజకీయ పార్టీల విజయాల్లో కింగ్‌మేకర్‌గా నిలిచి ఆపార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు ఎంతో దోహదంచేసిన ఐపాక్ అధినేత, జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ సొంతరాష్ట్రంలో మాత్రం చతికిల పడ్డారు. పోటీచేసిన స్థానాల్లో ఏ ఒక్కస్థానాల్లోను విజయం సాధించలేకపోయారు. బీహార్‌లోని అన్ని 243 స్థానాల్లో తన అభ్యర్థులను పోటీకి దించారు. వస్తే 150 సీట్లు వస్తాయి లేదంటే పదిస్థానాలు వస్తాయి. రాజకీయ పార్టీల ఓట్లను ఖచ్చితంగా చీల్చగలమన్న ధీమాతో 2022నుంచే జన్‌సురాజ్‌పార్టీని స్థాపించి బీహార్ మొత్తం పాదయాత్రలుచేసారు. అన్నిస్థానాల్లో పోటీచేసినా కేవలం 3.5శాతం ఓట్లతోమాత్రమే సరిపెట్టుకుంది. బీహార్‌లో కొన్ని స్థానాల్లో మూడోస్థానానికే పరిమితం కావడం గమనార్హం. ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐపాక్)ను స్థాపించి బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్‌లోని జెడియు అధినేత నితీష్‌కుమార్, ఆప్ కేజ్రీవాల్‌కు సలహాలు వంటివి ఇచ్చి ఆ పార్టీలు విజయంలో కీలక భూమిక పోషించారు. అంతేకాకుండా ఆయన వ్యూహరచన చేసిన పార్టీలన్నీ కూడా భారీ మెజార్టీస్థాపించి ప్రభుత్వాలను ఏర్పాటుచేసాయి. పార్టీపరంగా కొత్తముఖాలు, నేరచరితలేని, రాజకీయ నేపథ్యంలేని వారిని పరిచయం చేయడం కూడా ఆయనకు మైనస్ అయింది. అంతేకాకుండా సామాజికవేత్తలు, ఆర్థికవేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకంచేసేందుకు ప్రయత్నాలుచేసినా అవేమీ ఫలించలేదు. విద్య ఆరోగ్యం, ఉద్యోగాలు, వలసలకట్టడిపై హామీలు ఇచ్చారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం ఎత్తివేసి వచ్చే ఆదాయం మొత్తం అభివృద్ధికోసమే ఖర్చుచేస్తామన్నారు. ఆయనసభలకు రోడ్‌షోలకు భారీసంఖ్యలో ప్రజలు హాజరయినప్పటికీ వాటిని ఓట్లుగా మార్చుకోలేకపోయారు. ఎన్నికలకు ముందు కొన్నిచోట్ల పార్టీకేడర్ తిరుగుబాట్లు, చివరిక్షణంలో పార్టీలు మారడం వంటివికూడా జన్‌సురాజ్‌ను దెబ్బతీసాయని చెప్పాలి. ప్రధాన పార్టీలన్నీ కూడా జన్‌సురాజ్‌ను ప్రధాన పార్టీల బి-టీమ్ అంటూ ప్రచారాలుచేసారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను క్షమాపణ కోరిన బిబిసి

## పరిహారం చెల్లించేందుకు మాత్రం తిరస్కరణ




**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు తెలిపింది. ఆయన డిమాండ్ చేసిన 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు మాత్రం నిరాకరించింది. 2021 జనవరి 6న ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి తమ డాక్యుమెంటరీలో చూపించామని అంగీకరిస్తూ, ఈ మేరకు శ్వేతసౌధానికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా స్వయంగా లేఖ రాశారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీబీసీ తన ఫ్లాగ్‌షిప్ సిరీస్ పనోరమాలో "ట్రంప్: ఎ సెకండ్ ఛాన్స్?" అనే పేరుతో ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. ఇందులో 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడికి ముందు ట్రంప్ చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను ఉపయోగించారు. అయితే, దాదాపు గంట వ్యవధిలో ట్రంప్ మాట్లాడిన వేర్వేరు భాగాలను కలిపి, ఒకేసారి మాట్లాడినట్లుగా చూపించారు. ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి "నాతో పాటు కవాతు చేయండి", "పిడికిలి బిగించి పోరాడండి" అన్న మాటలను ఒకే వాక్యంగా ఎడిట్ చేశారు. కానీ, తన మద్దతుదారులు శాంతియుతంగా నిరసన తెలియజేయాలని ఆయన కోరిన భాగాన్ని తొలగించారు. ఈ ఎడిటింగ్ వల్ల ట్రంప్ నేరుగా హింసకు పిలుపునిచ్చినట్లు పొరపాటున అర్థం వచ్చేలా ఉందని బీబీసీ తన ప్రకటనలో అంగీకరించింది. వేర్వేరు భాగాలను కలిపి చూపడం ద్వారా, అది ఒకే ప్రసంగం అనే తప్పుడు అభిప్రాయాన్ని మా ఎడిటింగ్ ఉద్దేశపూర్వకంగా కాకుండానే కలిగించిందని మేము అంగీకరిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదం బీబీసీ ప్రతిష్టను దెబ్బతీస్తోందని, బాధ్యత తనదేనని పేర్కొంటూ డైరెక్టర్‌జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబొరా టర్నెస్ తమ పదవులకు రాజీనామా చేశారు.

# సంక్షిప్తంగా..

## అల్‌ఫలా వర్సిటీలో ఉమర్ తాలిబన్ తరహా ఆంక్షలు




**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేల్చి ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహమ్మద్, గతంలో తాను పనిచేసిన యూనివర్సిటీలో తాలిబన్ తరహా కఠిన నిబంధనలు అమలు చేసేవాడని విద్యార్థులు వెల్లడించారు. ఈ ఉగ్రకుట్రతో సంబంధమున్న ఇద్దరు డాక్టర్లు పనిచేసిన ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్సిటీలో ఇండియా టుడే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) చేపట్టిన స్టింగ్ ఆపరేషన్‌లో ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నవంబర్ 10న జరిగిన ఐ20 కారు పేలుడులో ఆత్మాహుతి బాంబర్‌గా ఉన్న డాక్టర్ ఉమర్ మహమ్మద్, మరో నిందితుడు డాక్టర్ ముజమ్మిల్ సయీద్ గతంలో ఈ యూనివర్సిటీలోనే అధ్యాపకులుగా పనిచేశారు. వారి గురించి ఇండియా టుడే ప్రతినిధులు విద్యార్థులు, సిబ్బందిని రహస్యంగా పలకరించగా కీలక విషయాలు తెలిసాయి.

## ఆసుపత్రిలో కోలుకున్న బాలీవుడ్ నటుడు గోవిందా!



**ముంబయి, నవంబరు 14:** ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవిందా ముంబైలోని తన నివాసంలో స్పృహ తప్పి పడిపోవడంతో ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అర్ధాంగి సునీత అహూజా స్పష్టం చేశారు. సునీత తన యూట్యూబ్ వ్లాగ్‌లో గోవిందా ఆరోగ్యం గురించి మాట్లాడుతూ గోవిందా ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు. తన కొత్త సినిమా దునియాదారీ కోసం ఆయన చాలా కష్టపడి వర్కౌట్లు చేస్తున్నారు. ఆ క్రమంలోనే అలిసిపోయి స్పృహ తప్పి పడిపోయారు. కానీ ఇప్పుడు ఆయన బాగానే ఉన్నారు. ఎవరూ ఆందోళన పడొద్దని ఆమె తెలిపారు. గోవిందా ఆసుపత్రిలో చేరిన విషయం ఆయన మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ చూసి తనకు తెలిసిందని సునీత పేర్కొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో నాగ్రోటాలో బిజెపి అభ్యర్థి విజయం



శ్రీనగర్, నవంబరు 14: జమ్మూకశ్మీర్‌లోని నాగ్రోటా అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా ఘన విజయం సాధించారు. అత్యంత ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో అధికార పార్టీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశంలోని పలు నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న క్రమంలో నాగ్రోటా తీర్పు వెల్లడైంది. ఈ నియోజకవర్గంలో రాణా కుటుంబానికి ఉన్న పట్టు మరోసారి నిరూపితమైంది. ఈ విజయంపై దేవయాని రాణా స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నాగ్రోటా ప్రజలు నన్ను ఒక కుటుంబ సభ్యురాలిగా భావించి ఆశీర్వదించారు. మా తండ్రి రాణా సాహిబ్‌పై చూపిన ప్రేమాభిమానాలనే నాపై కూడా చూపించారని ఆమె అన్నారు. నాగ్రోటాలో వచ్చిన తీర్పే బీహార్‌లో కూడా కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.

## ' వృక్షమాత పద్మశ్రీ 'తిమ్మక్క' కన్నుమూత

**బెంగళూరు, నవంబరు 14:**ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, 'వృక్షమాత'గా పేరు గాంచిన సాలుమరద తిమ్మక్క (114) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె, బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రకృతిని ప్రేమించి, వేలాది మొక్కలను నాటి వాటినే తన పిల్లలుగా భావించి పెంచిన ఆమె మరణంతో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు ఏర్పడింది. కర్ణాటకలోని తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలో 1911 జూన్ 30న తిమ్మక్క జన్మించారు. వివాహమైన తర్వాత 25 ఏళ్ల వరకు సంతానం కలగక పోవడంతో ఆమె తీవ్ర నిరాశకు గురయ్యా రు. అయితే, ఆ బాధ ను అధిగ మించి తన జీవితాన్ని పర్యావరణ సేవకు అంకితం చే యాలని నిర్ణయించుకున్నారు. తన భర్తతో కలిసి మొక్కలు నాటడాన్ని ఒక ఉద్యమంగా చేపట్టారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.33/VMC/CDB/2025-26, Dt.14-11-2025
Roads, Drain, Culvert, Water supply, Motors, repairs, (Total 33 works)-Est. Amount Rs 426.74 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

# సజ్జల శ్రీధర్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:**లిక్కరు స్కామ్ కేసులో డిఫాల్ట్ బెయిల్ కోసం దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపేలా విజయవాడ ఏసిబీ కోర్టును ఆదేశించాలంటూ నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దానిపై విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. ఆ రోజు తగిన నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. డిఫాల్ట్ బెయిలు మంజూరు చేయాలని వేసిన పిటీషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు రిటర్న్ చేయడాన్ని సవాలు చేస్తూ సజ్జల శ్రీధర్ రెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం తెలిసిందే. న్యాయవాది అభయ్ సిదా ్ధంత్ వాదనలు వినిపిస్తూ...రెగ్యులర్ బెయిలు పిటీషన్లను విచారించాలని, డిఫాల్ట్ బెయిలు పిటీషన్లపై కాదని సుప్రీం కోర్టు

ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో తన పిటీషన్‌పై విచారణ జరపలేదంటూ బెయిలు పిటీషన్‌ను రిటర్న్ చేస్తూ ఏసీడీ కోర్టు గత నెల 29న డాకెట్ ఉత్తర్వులిచ్చిందన్నారు. ఏసీబీ కోర్టు ఏదో ఒక నిర్ణయం ప్రకటించాలి తప్ప విచారణ జరపలేమని పిటీషన్‌ను రిటర్న్ చేయడం తగదన్నారు. పిటీషన్‌కు నంబరు కేటాయించి,విచారణ జరిపేలా ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరారు.

# ఎపిని నాలెడ్జి ఎకానమిగా తీర్చి దిద్దుతాం



## ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేస్తాం

## సింగపూర్ బృందంతో ఎంఒయులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** :సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని...ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్ గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్‌లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు. అద్భుతమైన ప్రయాణానికి నాంది: నారా లోకేష్ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ సింగపూర్ మధ్య కుదిరిన ఎంఒయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు. పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షి ంచారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్‌ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హోం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్ ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ అభివృద్ధి.

# ఎపిలో హైడ్రో టర్బైన్ తయారీ యూనిట్ నెలకొల్పండి

## కిర్లోస్కర్ ఎండి అలోక్ కిర్లోస్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ (కెబిఎల్) ఎండి అలోక్ కిర్లోస్కర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రో టర్బైన్లు, సౌర పంపింగ్ వ్యవస్థల తయారీ యూనిట్ ను ఎపిలో ఏర్పాటు చేయండి. నీటిపారుదల, మునిసిపల్ నీటి సరఫరా, పారిశ్రామిక వినియోగానికి కీలకమైన వర్టికల్ టర్బైన్ పంపుల కోసం తిశిలో ఒక ప్రత్యేక ప్లాంట్‌ను స్థాపించండి. ఎపి పారిశ్రామిక కారిడార్లలో ముఖ్యంగా విశాఖపట్నం చెన్నయ్ కారిడార్ లో ఐఓటి ఆధారిత మురుగునీటి పంపింగ్ వ్యవస్థ, నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పారిశ్రామిక, పట్టణ మౌలిక సదుపాయాల కోసం గీలి/సీలీ సర్టిఫైడ్ ఫైర్ పంపులు, పెద్ద వాల్వ్‌లను ఉత్పత్తి చేసే శిశి పంపుల సౌకర్యాన్ని ఏర్పాటు చేయండి. ఎపిలో పారిశ్రామిక క్లస్టర్లు, స్మార్ట్ సిటీలలో భద్రతా వ్యవస్థలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి లోకేష్ చెప్పారు. అలోక్ కిర్లోస్కర్ మాట్లాడుతూ... తమ సంస్థ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 80దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో తమ సంస్థ కార్యాలయాలు ఉన్నాయని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.




# ఎపిలో మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పండి

## సాగర్ డిఫెన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాత వార్త** మానవ రహిత సముద్ర వ్యవస్థలు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ లో పేరెన్నికగన్న సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. 2015లో ఏర్పాటైన ఈ సంస్థ సముద్ర భద్రత, నిఘా, పర్యావరణ పరిరక్షణ కోసం అత్యాధునిక ప్లాట్ ఫాంలను డిజైనింగ్, తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ ను మెరైన్ రోబోటిక్స్, డిఫెన్స్ ఇన్నొవేషన్ లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష ్యమని అన్నారు. దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు స్వదేశీ సాంకేతికతకు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మెరైన్ రోబోటిక్స్, నావిగేషన్ వ్యవస్థలలో తాము మల్టిపుల్ పేటెంట్లను కలిగి ఉన్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 1057 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో అత్యాధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పాల్సిందిగా కోరారు. ఎఐ, ఐఓటి, స్వయం ప్రతిపత్తి వ్యవస్థలపై దృష్టిసారించాల్సిందిగా సూచించారు.

# మహిళలు, బాలల రక్షణ కోసం సహాయ కేంద్రాలు

## 24గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం

- కట్నం కోసం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181కి కాల్ చేయాలి
- యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100కు ఫోన్ చేయాలి

**విజయవాడ, నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:**మహిళలు, బాలల భద్రత, రక్షణ కోసం సహాయ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు రోజంతా అంటే 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మహిళల భద్రత, రక్షణ కోసం రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగినా బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు చేయూతనిస్తారు. మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకుని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు. కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబర్‌ను ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే బ్యాంకుఖాతా నుంచి నగదు లావాదేవీలను నిలిపేస్తారు. న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్‌చేసి న్యాయసేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూత నిస్తారు. బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే వారిని రక్షి ంచేందుకు హెల్ప్‌లైన్ నంబర్ 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. మహిళలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జెండర్ రిసోర్స్ కేంద్రాలు (జీఆర్‌సీ)ను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నం జిల్లాలో ఇప్పటికే రావికమతం, నక్కపల్లిలో సేవలు అందిస్తున్నాయి. నర్సీపట్నం, కె.కోటపాడుకు కొత్తగా మంజూరయ్యాయి. మరో మూడు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలున్నాయని అధికారులు తెలుపుతున్నారు. సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటుచేసుకుంటున్న పలు ఘటనలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలత చెందడం, ఎవరికీ చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోతే మానసికంగా కుంగిపోతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్లలేక మిన్నకుండిపోతున్నారు. ఇలాంటి వారందరికీ జీఆర్‌సీతో ఎంతో ప్రయోజనం చేకూరనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులే వీటిని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కమిటీలు బాధిత మహిళలకు దన్నుగా నిలిచి కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తోడ్పాటునందిస్తాయి. కేంద్రాల్లోనే ఒకటి రెండు రోజులు వసతి సదుపాయం కలిస్తారు. మహిళలు, యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

# ఎపిలో సెకండరీశాటిలైట్ ఎండిఎఫ్ యూనిట్ ఏర్పాటు చేయండి

## యాక్షన్ టెసా సిఇఓ వివేక్ జైన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** యాక్షన్ టెసా ఎండి, సిఇఓ వివేక్ జైన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో భేటీ అయ్యారు. యాక్షన్ టెసా భారతదేశంలోని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీదారు. 1970లలో స్థాపితమైన ఈ సంస్థ పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్, రసాయనాలు, ఫ్లెక్స్ తయారీ, బొగ్గు మైనింగ్, ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులలో విభిన్న కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865కోట్ల వార్షిక రెవిన్యూ సాధించిన యాక్షన్ టెసా దేశంలో ఎ క్లాస్ నగరాలు, 70శాతం బి క్లాస్ నగరాల్లో పాన్ ఇండియా ఉనికి కలిగి ఉంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సెకండరీ/శాటిలైట్ ఎండిఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి. ప్రస్తుతం సితార్ గంజ్ తయారీ కేంద్రం 7.5లక్షల సిబిఎం సామర్థంతో పనిచేస్తున్నందున, ఎపిలో సెకండరీ యూనిట్ ఏర్పాటుచేస్తే అదనపు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు డిమాండ్ మద్దతునిస్తుందని చెప్పారు. సిఇఓ వివేక్ జైన్ మాట్లాడుతూ డిల్లీ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. 2018లో మేం ఏడోతరం కాంటిరోల్ టెక్నాలజీని విజయవంతంగా ప్రారంభించాం. ఉత్పత్తి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వివేక్ జైన్ తెలిపారు.

# సిఐఐ సదస్సు తొలిరోజు రికార్డ్ స్థాయిలో పెట్టుబడులు

**- ఒక్కరోజులోనే అంచనాలను మించి ఎంఓయులు - 365 సంస్థలతో రూ.8,26,668 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు - ఈ ఒప్పందాలతో 13,32,445 మందికి ఉద్యోగావకాశాలు**

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** విశాఖలో జరుగుతున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజు పెట్టుబడులు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. శుక్రవారం ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఒప్పందాలు, మంత్రుల సమక్షంలో మరో 324 ఒప్పందాలు జరిగాయి. మొత్తం 365 కంపెనీలు రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. తద్వారా 12,05,174 ఉద్యోగాలు రానున్నాయి. ఈరోజు వచ్చిన పెట్టుబడుల్లో అత్యధికంగా 121 వాణిజ్య పరిశ్రమల శాఖకు చెందినవే ఉన్నాయి. తర్వాత స్థానంలో ఐటీఈ అండ్ సీ 95, విద్యుత్ రంగానికి చెందిన సంస్థలు 44 రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు చేసుకున్నాయి. సీఐఐ సమ్మిట్ రెండు రోజులు కలిపి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనావేయగా, అందరి అంచనాలను మించి ఒక్కరోజులోనే పెట్టుబడులు రావడం రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులు పెట్టుకున్న విశ్వాసాన్ని మరోసారి రుజువుచేసింది.

**సిఎం సమక్షంలో 41 ఒప్పందాలు**

సిఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒకేసారి 41 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. ఈ 41 సంస్థలు మొత్తం రూ.3,50,186 కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టనున్నాయి. దీంతో 4,16,290 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. ఎంఓయూ చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జెఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

**సమ్మిట్‌కు ముందురోజు 35 ఎంఓయులు**

సమ్మిట్‌కు ముందు రోజు 35 సంస్థలు రూ.3,65,304 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాయి. 1,26,471 ఉద్యోగాలు రానున్నాయి.

మొత్తంగా గురు, శుక్రవారాలు రెండ్రోజుల్లో రాష్ట్రానికి రూ.11,91,972 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. 400 సంస్థలు పెడుతున్న ఈ పెట్టుబడులతో 13,32,445 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# అభివృద్ధికి మార్గం పెట్టుబడులే : సిఎం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివృద్ధికి మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్‌వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే,

ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

# సిఐఐ సదస్సు వేదికగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శ్రీకారం

## వర్చువల్‌గా సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గోయల్ శంకుస్థాపన

## డ్రోన్, స్పేస్ సిటీల్లో పెట్టుబడులకు 6 సంస్థల ఎంఓయు

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో శుక్రవారం వర్చువల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ముఖ్యమంత్రి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీకి శంకుస్థాపన జరుపుకోవడం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్‌ని తామెప్పుడూ అందిపుచ్చుకుంటూనే ఉంటామని... డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం మరింత సాయం చేయాలని సీఎం కోరారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు తీసుకువచ్చేంతలా ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. క్వాంటం వ్యాలీని జనవరిలో ప్రారంభిస్తున్నామని, అలాగే గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటికి డిమాండ్ విస్తృతంగా ఉందని, దీనిని ముందుగానే ఊహించి డ్రోన్ సిటీని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఆలోచనను కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. ఐటీకి గుర్తింపు లేని సమయంలోనే ఐటీ భవిష్యత్‌ను ఊహించి ఆరోజు అవకాశాలను సీఎం చంద్రబాబు అందిపుచ్చుకున్నారని ప్రశంసించారు. ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఏఐ, క్వాంటం విషయంలోనూ చంద్రబాబు ముందంజలో ఉన్నారని అన్నారు. దేశంలోనే తొలిసారి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు కలిసి కట్టుగా పనిచేస్తున్నారని వెల్లడించారు.

# సత్యసాయి శతజయంతి వేడుకలకు పెరుగుతున్న భక్తుల రద్దీ

## సుందరంగా ముస్తాబైన పుట్టపర్తి పురవీధులు - ప్రత్యేక ఆకర్షణగా సత్యసాయి లేజర్ షో

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలకు దేశ విదేశాల నుండి భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుండడంతో పుట్టపర్తి పురవీధులు భక్తులతో కి కిటకిటలాడుతున్నాయి. పెరుగుతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రశాంతి మందిరం వెస్ట్ గెట్, విద్యుత్ సబ్స్టేషన్ పక్కన, చైతన్య జ్యోతి, భక్తులకు వసతి, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఉదయం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు అన్న ప్రసాదాన్ని ఈనెల 13 నుండి 24 వరకు భక్తులకు అందిస్తున్నారు. పుట్టపర్తి పురవీధులు, సత్యసాయి విద్యాసంస్థలు, పరిపాలనా భవనాలు, ప్రధాన రహదారులు రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో ప్రకాశిస్తున్నాయి. వివిధ ఆకృతులతో ఏర్పాటుచేసిన స్వాగత తోరణాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. సత్యసాయి వైభవాన్ని తెలుపుతూ చిత్రావతి హారతి ఘాట్లో ప్రదర్శిస్తున్న వాటర్ అండ్ లేజర్ షో వేడుకల్లో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్లోని 10 జోన్ల నుండి వేలాది మంది విదేశీ భక్తులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. హిల్ వ్యూయు స్టేడియంలో 19న జరిగే మహిళ దినోత్సవ వేడుకల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతుండడంతో పటిష్ట బందోబస్తు చర్యలను ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుండి 300 బస్సులు పుట్టపర్తికి ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మరో 200 బస్సులను పెంచనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 12 ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలందించనున్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు, పార్కింగ్ ప్రదేశాలు, లైటింగ్, చిత్రావతి సుందరీకరణ, రహదారి మరమ్మత్తులను, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులను చేపట్టారు.

తిరుమల తరహాలో పుట్టపర్తి ప్రధాన రహదారుల గుండా సాయిశ్వరాయ విద్మహే అను నామస్మరణ భక్తులలో ఆధ్యాత్మికతను నింపుతోంది. భద్రతా చర్యల దృష్ట్యా 214 నిఘా కెమెరాలు,

డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రముఖ వీణ వాయిద్య కారిని రూపాపనకర్ బృందం అద్భుతమైన సంగీత ప్రదర్శనను నిర్వహించారు.



వాటర్ అండ్ లేజర్ షోలోని ఒక దృశ్యం

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## - 24729 ఓట్ల మెజార్టీతో గెలిచిన నవీన్‌యాదవ్

**జూబ్లీహిల్స్, నవంబరు 13, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది. ఆ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ఈ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో విజయాన్ని దక్కించుకున్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకోసం 42 టేబుళ్లను ఏర్పాటుచేశారు. మొత్తం నమోదైన 1,94,631 ఓట్లను 10 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించారు. బ్యాలెట్ ఓటింగ్‌లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 43, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌కు 25 ఓట్లు, బీజేపీకి 20 ఓట్లు, నోటాకు 2ఓట్లు పోలయ్యాయి. ఇక షేక్‌పేట డివిజన్ నుంచి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రారంభించగా మొదటి రౌండ్ నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కు అధిక్యత మరింత పెరుగుతూ వచ్చింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యాన్ని ప్రదర్శించ లేకపోయారు. నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, మాగంటి సునీతగోపీనాథ్ కు 74,259 ఓట్లు, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి 17,061 ఓట్లు పోలయ్యాయి. బీజేపీకి ఇక్కడ డిపాజిట్ గల్లంత య్యింది. దీంతో నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నవీన్‌యాదవ్ నియోజకవర్గ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజల విజయమని, అభివృద్ధికి, ప్రజాపాలన ప్రభుత్వానికి ఓట్లు వేశారన్నారు



15-11pg7exHMNWJQE.qxd:15-11pg7exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1





శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న 'ప్రత్తిపాటి'

## ఎన్‌డిఏ విజయంలో లోకేష్ కీలక పాత్ర

చిలకలూరిపేట, నవంబరు 14 ప్రభాతవార్త: టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ విజయపరంపర కొనసాగుతుందని చెప్పడానికి బీహార్‌లో ఎన్డీయే కూటమి విజయమే నిదర్శనమని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎపిని పెట్టుబడులకు గేట్‌వేగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌లకే దక్కుతుందని ఆయన స్పష్టంచేశారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ )లో భాగంగా ప్రజల నుంచి ప్రత్తిపాటి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారంపై అధికార యంత్రాంగానికి సూచనలుచేసి, అర్జీదారులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే పారిశ్రామికవేత్తల చూపు ఎపివైపు మరలిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వర రావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్‌ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.రవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలకూ ఉచిత ఇసుక

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: వైసిపి హయాంలో తీసుకొచ్చిన ఇసుక విధానాన్ని రద్దు చేసి... టిడ్కో గృహాలు పూర్తి చేసేందుకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేలా సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. నిర్దేశించిన గడువు లోగా గృహాల్ని పూర్తి చేసే గుత్తేదారులకు సిమెంట్, ఇనుము, ఇతర సామాగ్రి ధరల్ని చెల్లించేందుకు అనుమతినిచ్చింది. కోవిడ్‌తో పనులు జరగని కారణంగా అప్పట్లో గుత్తేదారులు తీసుకున్న మొబిలైజేషన్ అడ్వాన్స్‌పై వడ్డీకి మినహాయింపునిచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 25 శాతం కంటే తక్కువ పనులు పూర్తైన 42 వేల టిడ్కో గృహాలను వైకాపా ప్రభుత్వం అధికారం లోకి రాగానే రద్దు చేసింది. మరో 62 వేల గృహాలకు రివర్స్ టెండర్ పేరుతో టిడిపి హయాంలో టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులను తొలగించి వేరే వారికి కట్టబెట్టింది. ఈ గుత్తేదారులు అప్పటి వరకు చేసిన పనులకు గాను బిల్లులు చెల్లించకుండా వేధించింది. వారు చేసిన పనులకు ఏ విధంగా బిల్లులు చెల్లించాలనే దానిపై కమిటీ ఇచ్చిన సూచనలకు ఆమోదం తెలిపింది.

## కృష్ణాడెల్టాలో ఆరుతడి పంటలే వేసుకోవాలి

విజయవాడ. నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణాడెల్టా పరిధిలో రైతులు రబీ పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని కృష్ణాడెల్టా సిస్టమ్ స్పోలింగ్ చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈఏడాది రికార్డుస్థాయిలో కృష్ణానదికి వరద రావడంతో శ్రీశైలం, నాగార్జున సాగర్, పట్టిసీమ, ప్రకాశం బ్యారేజ్ కింద ఖరీఫ్ పంటకు 222 టిఎంసిల నీటిని సరఫరా చేశామన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ పరిధిలోని ఖరీఫ్ పంటలకు 208 టిఎంసిలు, 2026 మే వరకు తాగు నీటి అవసరాలకు మరో 20 టిఎంసిలతో, సాగు, తాగు నీటి అవసరాలకు మొత్తంగా 228 టిఎంసిలు కావలసి ఉందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల నుండి ఆంధ్రప్రదేశ్ వాడుకోగా ప్రస్తుతం మిగిలిన వాటా 118 టిఎంసిలు మాత్రమే. రాబోవు జూన్‌లో సాగు, మంచి నీటి అవసరాల దృష్ట్యా పులిచింతల రిజర్వాయర్‌లో నిల్వ ఉంచిన 40 టిఎంసిలతో కలిపి, కృష్ణాడెల్టా పరిధిలో అందుబాటులో ఉన్న నీరు 158 టిఎంసిలు మాత్రమే. ఎగువ నుండి కృష్ణా నదికి వరద ప్రవాహం తగ్గడంతో అందుబాటులో ఉన్న 158 టిఎంసిలతోనే, ప్రస్తుత ఖరీఫ్, తాగు నీటి అవసరాలకు వాటర్ మేనేజ్మెంట్ చేయాల్సి ఉంది. పులిచింతల రిజర్వాయర్ నీటితో 2026 జూన్ మొదటి వారంలోనే తాగునీటి అవసరాలతో పాటు, ఖరీఫ్ పంటకు నీరు విడుదల చేసేలా తగుచర్యలు తీసుకుంటున్నామని చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు వివరించారు.



## దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 14, ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం సినీ దర్శకుడు హరీష్ శంకర్ దర్శించుకున్నారు.

### ఇఓ ఆకస్మిక తనిఖీ

దుర్గమ్మవారిని కార్తీకమాసం శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఇఓ వికె శీనానాయక్ ఆలయ కౌంటర్లు, భోజన ప్రసాదం, ప్రసాదం కౌంటర్లు తదితరాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక దివ్యాంగుని గమనించి ఆయనకు వెంటనే దర్శనం, భోజన ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇఓ తీసుకున్న చర్యలతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎపి అభివృద్ధిలో భాగస్వాములవుతాం

- యువతలో నైపుణ్యం పెంచి ఉద్యోగాలిస్తాం
- సిఎం చంద్రబాబు విజన్ అద్భుతం...
- ఎపి అభివృద్ధి కచ్చితం
- 30వ భాగస్వామ్య సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు

విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: విశాఖలో ప్రారంభమైన రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఎపిలో జరుగుతున్న అభివృద్ధి గురించి పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తెచ్చిన పాలసీల గురించి మాట్లాడారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండి కరణ్ అదానీ మాట్లాడుతూ... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కరణ్ అదానీ అభిప్రాయపడ్డారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి



చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఎపిలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ సంస్థ పనిచేస్తోందని వివరించారు. ఎపి వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని స్పష్టం చేశారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఎపిని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ కితాబిచ్చారు.

జిఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఎపిలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయి నందుకు సంతోషంగా ఉందని జీఎమ్మార్ అధినేత చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకో సిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ సెంటర్ కూడా భోగాపురం ఎయిర్ పోర్టులో వస్తుందని జీఎమ్మార్ సంస్థ అధినేత ప్రకటించారు.

### సిబిఎన్ ఏర్పాటు చేసిన జినోమ్ వ్యాలీ నుంచే కోవిడ్ టీకాలు

ఈ సదస్సులో పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండి, సిఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకు వెళ్తోందని, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని చెప్పారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని... అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా ఎల్లా వివరించారు.

అలాగే బజాజ్ ఫిన్ సర్వ్ చైర్మన్, ఎండి సంజీవ్ బజాజ్ ప్రసంగిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి గ్రోత్ ఇంజిన్‌లా ముందుందని అన్నారు.





వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఎపి... ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు గేట్ వేగా ఉంటోందన్నారు. యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు... విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో ఏర్పాటు చేస్తామని సంజీవ్ బజాజ్ ప్రకటించారు. భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండి అమిత్ కల్యాణి ప్రసంగిస్తూ... ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎపి కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని అన్నారు. ఎపి వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వెల్లడించారు. నౌకా నిర్మాణం, పర్యాటకం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఎపిలో పనిచేస్తున్నామని... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి వివరించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ... ఎపి ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని... రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని అలీ చెప్పారు.

# ఐదేళ్ల పాలనంతా అరాచకం

- అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించారు
- పాలకొల్లులో సైకిల్ ర్యాలీలో మంత్రి రామానాయుడు మండిపాటు

పాలకొల్లు, నవంబరు 14 ప్రభాతవార్త: వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి పట్టించుకోలేని వైసిపి నాయకులు ఏ మొఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తారని.... తిరిగే అర్హత గానీ మాట్లాడే హక్కు గానీ లేదని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ పాలకొల్లు మండల అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలపల్లి సెంటర్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వేలాదిమంది పార్టీ శ్రేణులతో కలిసి పూలపల్లి, బగేశ్వరం మీదుగా లంకలకోడేరు చేరుకున్నారు. అక్కడ జరిగిన సభలో ముందుగా పార్టీ అనుబంధ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకం, నిరంకుశత్వం, కక్షలు, వేధింపులు, కేసులతో ప్రజలను భయభ్రాంతులను చేశారని, నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పరిపాలన తో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని.... ఇది మంచి ప్రభుత్వంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసి విధ్వంసం చేశాడన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని అందుకు ప్రభుత్వం మారడమే కారణమన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఓటును అభివృద్ధి వైపు వెయ్యాలి గాని విధ్వంసం వైపు కాదన్నారు. రాష్ట్రంలో పరిపాలన దక్షత గల చంద్రబాబు, ఆయనకు తోడు పవన్ కళ్యాణ్,



వీరిద్దరికీ అండగా మోడీ కలయికతో కూటమి ప్రభుత్వ 16 నెలల్లో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు వంటి అనేక పనులతో పాటు సూపర్ సిక్స్ నెరవేర్చారన్నారు. ప్రభుత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులు అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నేడు అధికారం కోల్పోయాక అబద్ధాలు అసత్యాలతో కాలయాపన చేస్తున్నారని ఇటువంటి వారి మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగడంతో పాటు పలు పనులు అసంపూర్తిగా ఉన్న దశలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోకపోగా విధ్వంసానికి గురిచేసారన్నారు. నేడు మళ్ళీ అధికారంలోకి కూటమి ప్రభుత్వ రావడంతో ఆయా పనులను పూర్తిచేసేలా పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పెచ్చెట్టి చంద్రమోళి, సర్పంచ్ చొప్పల రజిని, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి ౖ, ఏం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, ఏంసివై చైర్మన్ దాసరి రత్నం రాజు, మాతా రత్నం రాజు, నియోజకవర్గ మండల ప్రెసిడెంట్లు, పాముల రజినికుమార్, గండేటి వెంకటేశ్వరరావు, మామిడశెట్టి పెద్దిరాజుగోట్టిముక్కల సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి బాబు, కర్నేను రోజా రమణి పెనుమత్స సత్యనారాయణ రాజు, కలిదిండి రామచంద్ర రాజు, కామి శెట్టి అయ్యప్పనాయుడు ఇంటి శ్రీరాముడు, అంగర వీరభద్ర కుమార్, పెనుమత్స సాయిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, రాయి ప్రసాద్, అందుకోటి వీరభద్రం, కౌరు సందీప్ కుమార్, , ద్రాక్షారపు జ్యోతి సాగి వెంకటరామరాజు పాల శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీనివాసరావు చెల్లబోయిన సహదేవుడు కౌరు మురళీకృష్ణ, ఉంగరాల సూర్యనారాయణ, నడపనా పురుషోత్తం, నెక్కింటి దుర్గారావు, కుడక కోటేశ్వరరావు, చొప్పల వెంకట్రావు, చాగంటి అన్నవరం, ఇబ్బ నాగార్జున, తలూరి విజయలక్ష్మి ౖ, ఎల్లపు లోకేష్ తులసి రావు, ఆర్మిల్లి చిన్ని, ముప్పిరి సత్యనారాయణ, కర్నేని గౌరీ నాయుడు దేవరపు దొరబాబు, కడలి గోపాలరావు, మహమ్మద్ జానీ, మండల నాయకులు మరియు గ్రామ నాయకులు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# రైల్వేలో ఖాళీ ఉద్యోగాలు భర్తీచేయాలి

- వేతన సంఘం నివేదిక సంబంధం లేకుండా అలవెన్స్‌లు అమలుచేయాలి
- ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ శివగోపాల్ మిశ్రా డిమాండ్

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త: ఎనిమిదవ వేతన సంఘం నివేదిక జాప్యాన్ని నివారించే క్రమంలో 2026 జనవరి 1 నుండి వేతన సంఘం నివేదికతో సంబంధం లేకుండా రైల్వే ఉద్యోగులకు వేతనాలు, అలవెన్సులు అమలు చేయాలని ఎన్‌సిజెసిఎం స్టాఫ్ సైడ్ సెక్రటరీ, ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ 55వ వార్షిక సాధారణ మండలి సమావేశం అనంతరం యూనియన్ జనరల్ సెక్రెటరీ శివ గోపాల్ మిశ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకరరావు మీడియాతో మాట్లాడారు. 55వ వార్షికోత్సవ సమావేశానికి తెలంగాణ, రాయలసీమ, కోస్తా ఆంధ్ర, నాంథేడ్ డివిజన్ల నుంచి రైల్వే ఉద్యోగులు హాజరుకోవటం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఒత్తిడి మేరకు జనవరి మూడో వారం 2025లో ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు చేసినప్పటికీ చైర్మన్ నియామకం నియమ నిబంధనల ఏర్పాటు వంటివి 14 నెలల తర్వాత ప్రకటించడంతో ఉద్యోగులకు ఆర్థికంగా తీవ్రమైన నష్టంతో పాటు అలవెన్స్ రూపంలో మరింత నష్టం జరుగుతుందని, వీటి నివారణకు వేతన సంఘ నివేదికతో సంబంధం లేకుండా ఉద్యోగుల




వేతనాలు, అలవెన్స్ లను ఉద్యోగులకు నూతన సంవత్సరం కానుకగా జనవరి ఒకటి నుండి అమలులోకి తేవాలన్నారు. ఇక్ నాన్ కంట్రిబ్యూటరీ ఫండ్ పెన్షన్ వంటి పదాలను ఉపయోగించటంతో పెన్షన్ ఉద్యోగుల హక్కుగా కాకుండా ప్రభుత్వం పై ఏర్పడే ఆర్థిక భారం దృష్టితో చూపడుతుందని ఇది ఉద్యోగం విరమణ చేసిన వారితో పాటు ఉద్యోగులను ఆందోళన కలిగిస్తుందన్నారు. రైల్వేలను ఆధునికరించడాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ఉద్యోగులపై అధిక పని భారం తగ్గించి, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చూడాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైల్వేలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానం అనేది రైల్వేలకు భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. రైల్వే ఆస్తుల భద్రత, ప్రయాణికుల సురక్షి తం కొరకు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే మంత్రి ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకువచ్చి విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సేవలు ప్రారంభ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో హిందూ మజ్దూర్ సభ ఏపీ జనరల్ సెక్రెటరీ జి ఎన్ శ్రీనివాసరావు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెజవాడ డివిజన్ అధ్యక్షులు ఎస్ రామగుప్త, సెక్రెటరీ ఎం లీల, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎస్సి, ఏజిఎస్ జి ఉదయ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## విస్ఫోట్ కవచ్-9లో ఎపి పోలీసు ప్రతిభ
## జాతీయ స్థాయిలో రెండవ స్థానం

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: విస్ఫోట్ కవచ్-9లో ఆంధ్రప్రదేశ్ అక్టోపస్ బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరచి 2వ స్థానం సాధించింది. ఈ జాతీయ స్థాయి పోటీల్లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ట్రైనింగ్ సెంటర్, మానేసర్, హర్యానాలో ఈ నెల 10 నుండి 14 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాల నుంచి మొత్తం 23 బృందాలు పాల్గొన్నాయి. భారీ పోటీ వాతావరణంలో అక్టోపస్-ఏపీ బృందం అత్యుత్తమ శిక్షణా నైపుణ్యాలు, ఆపరేషనల్ సామర్థ్యాలు, సమన్వయంతో ప్రత్యేక ప్రతిభను కనబరచింది. అక్టోఫస్ ఆంధ్రప్రదేశ్ బృందానికి ఇన్‌చార్జులుగా ఇన్‌స్పెక్టర్లు వి కుమార్, గోపిచంద్, సారథ్యం వహించారు. వారి నాయకత్వం, వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో బృందం అత్యుత్తమ ప్రదర్శన చేసి దేశవ్యాప్తంగా 2వ స్థానం సాధించింది. ఈ విజయంతో ఆక్టోపస్ దళం యొక్క సాంకేతిక నైపుణ్యం, ఆపరేషనల్ సంసిద్ధత, క్రమశిక్షణ, ప్రొఫెషనల్ ప్రమాణాలు మరొకసారి రుజువయ్యాయి. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ అధికారులు శ్రీకాంత్, సెంథిల్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు బృంద సభ్యులను అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయండి

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రి స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోరింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వార్డు, గ్రామ సచివాలయాల్లో శుక్రవారం వినతిపత్రాలు అందించినట్లు యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బేబీరాణి, కె.సుబ్బరావమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రి స్కూల్ పిల్లలకు తల్లికి వందనంతో పాటు యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రిస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారనే కారణం చూపి కేంద్రాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. ఇవి బలోపేతం కావాలంటే 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదయ్యే విధంగా చూడాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా జీవో ఇవ్వాలని తెలిపారు. పిల్లలకు గుడ్లు, పాలు, భోజనం, ఉదయం 12.30గంటలకే పూర్తవుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాల్లో ఉంటున్న సందర్భంగా పిల్లలకు స్నాక్స్, బిస్కెట్స్ అందించాలని కోరారు.

15-11pg10.qxd:15-11pg10.qxd 1/1/02 6:29 AM Page 1



# 'వై నాట్ 300' స్టార్స్‌కు గుడ్ బై



## సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రక్షాళన

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతో ఫ్యాన్స్ చాలా అప్‌సెట్ అయ్యారు. వైనాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. ఇక ప్రస్తుతం వచ్చే 2026 సీజన్ కోసం డిసెంబరులో వేలం జరగనున్న దృష్ట్యా హైదరాబాద్ ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. ఈ నెల 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తమకు అవసరం లేని ప్లేయర్లను వదులుకునేందుకు వై నాట్ 300 సిద్ధమైంది. సన్‌రైజర్స్ తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు, హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా తదితరులను వదులుకోవాలని నిర్ణయించింది. షమీని రూ.10 కోట్లు పెట్టి కొన్నప్పటికీ, కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ.3.20 కోట్లుపెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్ కూడా అంతే. ఇక రూ.2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపా రెండు మ్యాచ్‌లు ఆడేసరికి గాయం బారిన పడి ఇంటికి వెళ్లపోయాడు. అలాగే రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైకరేట్‌తో 61 పరుగులు చేశాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్‌ను వదిలించుకోవాలనే దిశగా హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెన్రిచ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి కేవలం టి20 లీగ్స్ మాత్రమే ఆడుతున్నాడు. పెద్దగా ఫామ్‌లో కూడా లేడు. దీంతో క్లాసెన్‌ను వదిలేసి రూ.23 కోట్లను అకౌంట్‌లో వేసుకోవాలనే ఉద్దేశంలో సన్‌రైజర్స్ ఉంది. ఒక వేళ మళ్లీ వేలంలో క్లాసెన్‌ను రూ.15 కోట్లకు సొంతం చేసుకున్నా రూ.8 కోట్లు మిగులుతాయి. వీరితో పాటు, వేలంలోకి వదిలేసే జాబితాలో హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), జీషన్ అన్సారీ (రూ.40 లక్షలు), ప్యాట్ కమిన్స్ (రూ.18 కోట్లు), ట్రావిస్ హెడ్ (రూ.14 కోట్లు), అభిషేక్ శర్మ (రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ.11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ.1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్ (రూ.1 కోటి), కమిందు మెండీస్ (రూ.75 లక్షలు), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ.కోటి), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), ఇషాన్ మలింగా (రూ.1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ.30 లక్షలు) ఉన్నారు.



## అనుపమకు వరల్డ్ స్నూకర్ కిరీటం

**న్యూఢిల్లీ:** ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ కిరీటాన్ని దక్కించుకున్న తొలి భారతీయ మహిళగా అనుపమ రామచంద్రన్ నిలిచింది. దోహాలో శుక్రవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో అనుపమ రామచంద్రన్ 3-2తో హాంకాంగ్‌కు చెందిన ఎన్‌జి ఆన్ యీని ఓడించి భారతదేశపు మొట్టమొదటి మహిళల ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈమెతో జరిగిన పోటీలో 23 ఏళ్ల అనుపమ ఒత్తిడిలో కూడా ఖచ్చితత్వాన్ని ప్రదర్శించింది. నిర్ణయాత్మక ఫ్రేమ్ 60-61 వద్ద బ్యాలెన్స్ చేయబడినప్పుడు, ఆన్ యీ ఒక బ్లాక్‌ను మిస్ చేసింది. దీంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అనుపమ చివరి లైఫ్‌లైన్‌ను సాధించింది. ప్రారంభ ఫ్రేమ్‌లో ఓడిపోయిన తర్వాత, ఆమె మ్యాచ్‌ను 1-1తో సమం చేసింది, కానీ త్వరలోనే ఆమె మళ్లీ వెనుకబడి పోయింది. నాల్గవ ఫ్రేమ్‌లో ఆమె 29 బ్రేక్‌తో నిర్ణీత స్కోరు సాధించింది. అనుపమ మూడుసార్లు తనను తాను స్నూకర్ చేసింది. ప్రత్యర్థి అవకాశాలను తిరిగి నియంత్రణలోకి తెచ్చుకుంది. ఆన్ యీ పాట్‌లో ఆకుపచ్చ, గోధుమ, నీలం మరియు గులాబీ రంగులతో 25 పాయింట్లు మిగిలి ఉండగా 61-42తో ఆధిక్యంలో ఉంది. కానీ చివరి బ్లాక్‌లో ఊహించని మిస్ మ్యాచ్‌ను మలుపు తిప్పి అనుపమ చారిత్రాత్మక విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో అనుపమ 3-1తో స్వదేశీయురాలు కీర్తన పాండియన్‌ను ఓడించగా, ఆన్ యీ హాంకాంగ్‌కు చెందిన సో మాన్ యాన్‌ను 3-0తో ఓడించింది.

## ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా అంకిత
### ధీరజ్‌కు పురుషుల రికర్వ్ టైటిల్



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన అంకిత భకత్ ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల రికర్వ్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కోసం భారత పురుష ఆర్చర్లు 18 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికారు. బంగ్లాదేశ్‌లో శుక్రవారం జరిగిన ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో రికర్వ్ ఆర్చరీలో భారతదేశపు తొలి వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా అంకితా భకత్ ఢాకాలో చరిత్ర సృష్టించింది. ఆమె ఫైనల్లో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత దక్షిణ కొరియాకు చెందిన నామ్ సుహ్యోన్‌ను 7-3 తేడాతో ఓడించి, మహిళల రికర్వ్ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. ఇక కాంస్య పతక పోరులో దీపికా కుమారికి ఇది మరో ఎదురుదెబ్బ, తోటి దేశస్థురాలు సంగీత చేతిలో షూట్‌ఆఫ్‌లో మరో మ్యాచ్ ఓడిపోయింది, దీంతో సంగీత కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు, పురుషుల రికర్వ్ ఫైనల్‌లో రాహుల్‌ను ఓడించి, ధీరజ్ బొమ్మదేవర మొట్టమొదటి పురుష రికర్వ్ వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక పురుషుల రికర్వ్ జట్టు దక్షిణ కొరియాపై చారిత్రాత్మక విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. యశ్‌దీప్ భోగే, అతాను దాస్‌చ రాహుల్ త్రయం షూటాఫ్‌లో టాప్ సీడ్ దక్షిణ కొరియాను 54 తేడాతో ఓడించి, భారత్‌కు 18 ఏళ్ల పురుషుల రికర్వ్ టీమ్ స్వర్ణ పతక కరువును అధిగమించింది..

## 159కే కుప్పకూలిన సౌతాఫ్రికా
### తొలి రోజు 37 రన్స్‌తో టీమిండియా



**న్యూఢిల్లీ:** రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రోజు సౌతాఫ్రికా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. భారత బౌలర్ల దెబ్బకు 159 పరుగులకు సౌతాఫ్రికా కుప్పకూలింది. ఇక తొలి రోజు ముగిసే సమయానికి టీమిండియా ఒక వికెట్ నష్టపోయి 37 పరుగులు చేసింది. కోల్‌కతా వేదికగా తొలి టెస్ట్ మొదటి రోజు శుక్రవారం భారత్ బౌలర్లు చెలరేగడంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, ర్యాన్ రికెల్టర్ వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడటంతో తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించింది. క్రీజులో సెట్ అయిన ఈజోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా, మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా, టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించడంతో 4 వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ తొలుతే 3 బంతుల వ్యవధిలో సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో మార్క్‌రమ్ (31), వియాన్ మల్డర్ (24), ర్యాన్ రికెల్టన్ 23), టోనీ డీ జోర్జి (24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. తదుపరి టీమిండియా బ్యాటింగ్‌లో ఎడమచేతివాటం పేసర్ మార్కో జాన్సెన్‌పై ఓపెనర్ చెలరేగడంతో, ప్రారంభంలోనే భారత్ యశస్వి జైస్వాల్‌ను కోల్పోయింది. యశస్వి(12) విఫలమైనా, రాహుల్ 59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులోఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు.

## మాస్టర్స్ జపాన్‌లో.. సెమీఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** భారత్ షట్లర్ లక్ష్య సేన్ కుమామోటో మాస్టర్స్ జపాన్‌లో సత్తా చాటుతున్నాడు. అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను వరుస గేమ్‌లలో ఓడించాడు. జపాన్‌లోని కుమా మోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్య సేన్ శుక్రవారం సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను కేవలం 40 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-17 తేడాతో ఓడించాడు. రెండు నెలల తర్వాత అతడు టూర్‌లో తన తొలి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లక్ష్య ఈ మ్యాచ్ ప్రారంభంలో ఆధిపత్యం చెలాయించాడు. తన దూకుడు ఆటతో ర్యాలీలను శాసిస్తూ ప్రారంభ ఆటను 21-13తో సునాయాసంగా ముగించాడు. కానీ రెండవ గేమ్ ఆట మధ్యలో విరామం కావడానికి ముందు స్కోర్లు 9-9తో సమమయ్యాయి. ఆ తర్వాత అతడు వరుసగా 6 పాయింట్లు గెలుచుకుని భారీ ఆధిక్యాన్ని సంపాదించాడు. అయితే, లోహ్ తన ఆశలను కోల్పోకుండా, కొన్ని కఠినమైన పాయింట్లను సాధించి 17-18 వద్ద లోటును ఒకే పాయింట్‌కు తగ్గించాడు. కానీ ఆ తర్వాత లక్ష్య మళ్లీ ఊపును మార్చుకుని చివరి మూడు పాయింట్లను లాక్కొని మ్యాచ్‌ను గెలిచాడు. ప్రస్తుతం వరల్డ్ టూర్ ర్యాంకింగ్స్‌లో 13వస్థానంలో ఉన్న లక్ష్య ఈ ఫలితంద్వారా కొన్ని స్థానాలు ఎదగడానికి సహాయ పడుతుంది. లక్ష్య 3-2 తేడాతో హెడ్ టు హెడ్ ఆధిక్యంలో ఉన్నాడు. కాగా తదుపరి ఈ నెల 15న జరిగే సెమీఫైనల్‌లో హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటోతో తలపడతాడు, ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఆరవ సమావేశం అవుతుంది.

# ఈక్విటీ సూచీలకు బీహార్ ఎన్నికల జోష్
## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో ఈక్విటీ సూచీలు లాభాలతో ముగిశాయి. ఓట్ల లెక్కింపు రోజంతా కొనసాగడంతో, సూచీలు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 84.11 పాయింట్లు లాభపడి 84,562.78 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 30.90 పాయింట్లు పెరిగి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు, బీహార్ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముందురోజు ముగింపు 84,478.67తో పోలిస్తే, సెన్సెక్స్ 84,060.14 వద్ద నష్టాలతో మొదలై, ఒక దశలో 400 పాయింట్లకు పైగా పడిపోయింది. ఎన్డీఏ భారీ మెజారిటీ సాధిస్తుందన్న అంచనాలు బలపడటంతో మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడింది. రోజు కనిష్ఠ స్థాయి నుంచి సూచీ ఏకంగా 550 పాయింట్లకు పైగా పుంజుకుని లాభాల్లోకి మళ్లింది. భారత మార్కెట్లు ఈరోజు రోలర్‌కోస్టర్ సెషన్‌ను చవిచూశాయి. బెంచ్‌మార్క్ సూచీ నిఫ్టీ పదునైన కదలికలను ప్రదర్శించింది. మొదటి అర్ధభాగంలో కీలకమైన 26,000 స్థాయిని పరీక్షించినప్పటికీ, ఆ తర్వాత ఒత్తిడికి గురైందని మార్కెట్ నిపుణులు అంచనాలు వేసారు. రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రోజంతా మార్కెట్లలో అస్థిరత కొనసాగింది. రంగాలవారీగా చూస్తే మిశ్రమ స్పందన కనిపించింది. ఐటీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి నెలకొనగా, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 135 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 95 పాయింట్లు, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 317 పాయింట్లు లాభపడ్డాయి. మరోవైపు, నిఫ్టీ ఐటీ 378 పాయింట్లు, నిఫ్టీ ఆటో 143 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో టాటా మోటార్స్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎయిర్‌పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, ఎన్టీపీసీ ప్రధాన లాభాల్లో నిలిచాయి. కాగా, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టాటా మోటార్స్ పీవీ, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా నష్టాలను చవిచూశాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీ 68 పాయింట్లు లాభపడింది. కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడింది. డాలర్ ఇండెక్స్ 99.20 వద్ద స్థిరంగా ఉండటంతో రూపాయికి స్పష్టమైన దిశానిర్దేశం లభించలేదు. అమెరికాలో షట్‌డౌన్ కారణంగా కీలక డేటా విడుదల కాకపోవడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల మిశ్రమ కార్యకలాపాలు, దేశీయ సంస్థల నిరంతర కొనుగోళ్ల కారణంగా రూపాయి ఒకేశ్రేణిలో కదలాడింది. ముడిచమురు ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. డబ్ల్యూటీఐ ధర 60 డాలర్లపైన నిలదొక్కుకుంటే, రానున్న రోజుల్లో రూపాయిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రూపాయి 88.45-88.95 శ్రేణిలో కదలాడొచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది విశ్లేషించారు.

## దిగివచ్చిన టోకు ధరల సూచీ, ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో మైనస్ 1.21శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులు, పప్పుదినుసులు, కూరగాయల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం మొత్తం దిగివచ్చింది. వీటికితోడు తక్కువ ఇంధన ధరలు,తయారీ రంగ ఉత్పత్తులధరలు తగ్గడం కూడా ఇందుకు తోడయింది. టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 0.13శాతంగా ఉంది. గత ఏడాది అక్టోబరులో 2.75శాతంగా నమోదయింది. ముడి చమురు, సహజవాయువు, విద్యుత్, ఖనిజ వనరులు నూనెలు, తయారీరంగ బేసిక్ మెటల్స్ వంటి వాటిధరలు భారీగా దిగివచ్చాయి. టోకుధరల సూచీ ప్రకారం ఆహార ఉత్పత్తుల ధరలు అక్టోబరులో 8.31 శాతానికి చేరాయి. సెప్టెంబరులో 5.22శాతం ఉన్నవి అక్టోబరులో పెరిగాయి. ఉల్లిపాయలు, ఆలు గడ్డలు, కూరగాయలు, పప్పుదినుసులు వంటివి కొంత ధరలు తగ్గాయి. కూరగాయలు ధరలు అక్టో బరులో 34.97శాతంగా ఉన్నాయి.

సెప్టెంబరులో 24.41శాతం ఉంటే అక్టోబరులో 34.97శాతం గా ఉన్నాయి. పప్పుదినుసుల పరంగా 16.50 శాతం, ఆలుగడ్డలు, ఉల్లిపాయలపరంగా 39.88శాతం, 65.43శాతంగా ఉన్నాయి. ఇక తయారీ రంగ ఉత్పత్తులపరంగా 1.54శాతానికి దిగివచ్చింది. ఇంధనం విద్యుత్‌ల పరంగాచూస్తే ప్రతికూల ద్రవ్యోల్బణం ఉంది. 2.55 శాతంగా ఉంది. అంతకుముందునెలలో 2.58శాతం ఉంది. జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణ తర్వాతనే ద్రవ్యోల్బణం దిగివస్తోందని చెపుతున్నారు. రిటైల్, టోకు ధరల ద్రవ్యో ల్బణాలు తగ్గడంతో ఇపుడు ఆర్బీఐ వడ్డీరేట్లు తగ్గించాల్సి న తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి.

## క్షీణించిన విదేశీ కరెన్సీ ఖజానా

**ముంబయి, నవంబరు 14:** భారత విదేశీకరెన్సీ నిల్వల ఖజానా వరుసగా మూడో వారంలో కూడా స్వల్పంగా క్షీణించింది. 2.699 బిలియన్ డాలర్లు తగ్గి 687.034 బిలియన్ డాలర్లకు చేరింది. ఈనెల ఏడో తేదీతో ముగిసిన వారానికి సంబంధించి ఆర్బీఐ ఫోరెక్స్ నివేదిక విడుదల చేసింది. అంతకుముందు వారంలోనే 5.623 బిలియన్ డాలర్లుక్షీణించి 689.733 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రస్తుత వారంలోకూడా అదే తీరు కనిపించింది. విదేశీ కరెన్సీ ఆస్తుల పరంగా 2.454 బిలియన్ డాలర్లు క్షీణించా 562.137 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువలంటే విదేశీ కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటివి అమెరికా డాలర్లతో మారకం విలువలను గమనిస్తారు. ఇక బంగారం నిల్వలు కూడా 195 మిలియన్ డాలర్లు క్షీణించి 101.531 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్‌రైట్స్(ఎస్‌డిఆర్)కూడా 51 మిలియన్ డాలర్లు క్షీణించి 18.594 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్‌వద్ద భారత్ రిజర్వు స్థాయి స్థిరంగా 4.772 బిలియన్ డాలర్లవద్దనే కొనసాగిందని ఆర్బీఐ వెల్లడించింది.





## టోల్‌ప్లాజా రోడ్డు కేసులో అనిల్ అంబానికి మరోసారి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ,నవంబరు 14:**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రిలయన్స్‌గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానికి మరోసారి సమన్లు జారీచేసారు. ఈనెల 17వ తేదీ ఫెమా కేసుకు సంబంధించి మళ్లీ ఈడీ అధికారులముందు హాజరుకావాలని ఆదేశించారు. వాస్తవానికి శుక్రవారం ఆయన హాజరుకావాల్సి ఉండగా ఈడీ కార్యాలయానికి వెళ్లలేకపోయారు. అయితే వర్చువల్‌గా వాంగ్మూలం ఇస్తామన్న అనిల్ అభ్యర్థనను ఈడీ తిరస్కరించింది. 66 ఏళ్ల అనిల్ అంబాని ఈడీ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెపుతున్నారు. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం పరిధిలో ఆయన నిధులు దుర్వినియోగం చేసారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జైపూర్ రీన్‌గస్ హైవేప్రాజెక్టుకు సంబంధించి ఈ దర్యాప్తు సాగుతోంది. అంతకుముందు ఈడి ఈకేసులో 7500 కోట్ల విలువైన అనిల్ అంబాని ఆస్తులను జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోజప్తుచేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా ఈ ప్రాజెక్టులో 40 కోట్లు నిధులు బదలాయించిందన్న ఆరోపణలతో ఉంది. నిధులు సూరత్ కేంద్రంగా ఉన్న డొల్లకంపెనీలకు బదలాయించి ఆపై దుబాయికి వెళ్లాయి. ఈ దర్యాప్తులోనే అంతర్జాతీయంగా హవాలా నెట్‌వర్క్ 600 కోట్లకుపైగా మళ్లింపు జరిగిందని ఆరోపణలునానన‌యి. వివిధ వ్యక్తులను అరెస్టు చేసిన ఈడీ వారినుంచి సాక్ష్యాలు సేకరించింది. ఈ ఫెమాకేసు 15 ఏళ్లనాటిది. ఈ అంశం ఒక రోడునడ కాంట్రాక్టరుకు చెందినదిగా తెలుస్తోంది. 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రా ఇపిసి కింద జెఆర్‌టోల్‌రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టుపొందింది. దేశీయ కాంట్రాక్టు, ఎలాంటి విదేశీ కరెన్సీ నిధులు ఇందులోలేవు. జెఆర్‌టోల్‌రోడ్డు 2021 కే పూర్తి అయింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాతోనే ఉంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాలో అంబాని బోర్డుసభ్యుడు కూడా కాదు. 15 ఏళ్లపాటు కంపెనీలో ఉన్నా ఆయన నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గామాత్రమే ఉన్నారు. 17వేల కోట్ల బ్యాంకు మోసాలకు సంబంధించి ముందు ఒకసారి ఈడీ ముందుకు హాజరయిన సంగతి తెలిసిందే.

## వెయ్యిలోపు ఉత్పత్తులపై ఫ్లిప్‌కార్ట్‌కు జీరో కమిషన్




**ముంబయి, నవంబరు 14:** ఈకామర్స్ రెండో అతిపెద్దసంస్థ ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ రేట్‌కార్డ్‌ను సవ రించింది. మరిన్ని ఉత్పత్తులను తమ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చేందుకుగాను వెయ్యి రూపాయల విలువలోపు ఉన్న ఉత్పత్తులకు ఎలాంటి కమిషన్ తీసుకోవడంలేదని ప్రకటించింది. 1000 లోపు ఉత్పత్తులపై జీరోకమిషన్ విధానం అమలుచేస్తామని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. అంతేకాకుండా వ్యయ నిర్మాణక్రమాన్ని కూడా మరింత సరళీకృతం చేస్తామని, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను మరిన్ని ఈ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చుకునేదిశగా ఈ ఏర్పాట్లు చేసినట్లు సంస్థ ప్రక టించింది. తన పరిధిలోని షాప్సీ విభాగానికి కూడా ఈ సడలింపులు వర్తిస్తాయని వెల్ల డించింది. అన్ని శ్రేణుల్లోని ధరల ఉత్పత్తులకు వెయ్యిలోపు వాటికి హైపర్ వాల్యూ సెగ్మెంట్‌లో కూడా వీటిని పరిగణన లోనికి తీసుకుని విక్రేతలకు సడలింపులు ఇచ్చినట్లుతేలింది. ఈ విధానం వల్ల ఇటు బయ్య ర్లు, ఇటుఉత్పత్తిదారులకు కూడా ఎంతోమేలు జరుగుతుందని, 30శాతం వరకూ ఆదా అవు తుందని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ ఉపాధ్యక్షుడు సాకైత్ చౌదరి తెలిపారు.

## ఇన్ఫీ బైబాక్ రిటైల్ ఇన్వెస్టర్లకు పండగే..




**బెంగళూరు, నవంబరు 14:** దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ ప్రకటించిన రూ. 18,000 కోట్ల షేర్ బైబ్యాక్ రికార్డుతేదీ తేదీ క్రమంలో ఇన్ఫోసిస్ షేరు నష్టాల్లోకి వెళ్లింది. ఇన్ఫీఒక్కో షేరుకు 18 శాతం మేర అధికంగా చెల్లించి రూ.1800చొప్పున కొనుగోలు చేస్తోంది. ఇన్ఫోసిస్ చరిత్రలోనే అతిపెద్ద షేర్ బైబ్యాక్ కావడంతో ఇన్వెస్టర్లు ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలనే దానిపై నిపుణులు కీలక సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ బైబ్యాక్ కోసం నవంబర్ 14ను రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అంటే టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ నిబంధన ప్రకారం నవంబర్ 13 లోపు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ బైబ్యాక్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హత ఉంటుంది. నవంబర్ 14 లేదా ఆ తర్వాత కొనుగోలు చేసిన షేర్లు బైబ్యాక్‌కు అర్హత ఉండదు. మొత్తం రూ.18,000 కోట్లు విలువైన 10 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ. 1,800 చొప్పున వెచ్చించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరపై సుమారు 18 శాతం అధికంగా చెల్లిస్తోంది. ఈ బైబ్యాక్ అనేది టెండర్ ఆఫర్ పద్ధతిలో జరుగుతుంది. అర్హులైన వాటాదారులు తమ షేర్లను కంపెనీకి విక్రయించడానికి అవకాశం ఉంటుంది. బైబ్యాక్ షేర్లలో 15 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు అంటే రూ.2 లక్షల కంటే తక్కువ విలువైన షేర్లు ఉన్నవారి కోసం రిజర్వ్ చేశారు. రిటైల్ ఇన్వెస్టర్లలకు యాక్సెప్టెన్సీ నిష్పత్తి, ఇతర కేటగిరీల కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రమోటర్ల నాన్‌పార్టిసిపేషన్. నందన్ నీలేకని, నారాయణ మూర్తి, సుధామూర్తి వంటి ప్రమోటర్లు ఈ బైబ్యాక్‌లో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నారు. దీని వల్ల కూడా రిటైల్ ఇన్వెస్టర్ల యాక్సెప్టెన్సీ నిష్పత్తి మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే 18 శాతం అధికంగా ఉండటం వలన బైబ్యాక్‌లో అంగీకరించిన షేర్ల వరకు రిటైల్ ఇన్వెస్టర్లకు తక్షణ ప్రీమియం లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.






# విశాఖలో భాగస్వామ్య సదస్సు.. అదరహో..!





-అట్టహాసంగా ప్రారంభమైన సదస్సు
-తొలిరోజు ఒప్పందాల్లో భారీగా పెట్టుబడులు

-సుసంపన్న దేశంగా భారత్ -అభివృద్ధి సంక్షేమంలో 'చంద్రబాబు' రోల్ మోడల్ ..
అతిపెద్ద స్టార్టప్ ఏకో సిస్టంగా భారత్..

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

-ప్రతి ఆలోచన, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదే
-ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీ

గవర్నర్ అబ్దుల్ నజీర్

-నాలెడ్జ్ ఎకానమీగా ఏపీ
-గ్లోబల్ బ్రాండ్‌గా అరకు కాఫీ.. ఆక్వా, ప్రకృతి సాగుతో ఏపీ ఆగ్రస్థానం
-పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతా
-వేగంగా అనుమతులిస్తాం.. అసరమేరకు భూములిస్తాం..
-ఒప్పందాలు చేసుకుందాం.. భవిష్యత్ అవసరాలపై ప్రణాళికలు రూపొందిద్దాం..

సీఎం చంద్రబాబునాయుడు

-విశాఖలో కంపెనీల ఏర్పాటుకు ముందుకురావాలి
-దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ... ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖ
-ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు
-ఏపీలో మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పండి..
-ఏపీలో పరిశ్రమల ఏర్పాటు పూర్తి అనుకూలం

విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్

వార్తలు 10, 11లో









### రాష్ట్రానికి జాతరలా వస్తున్న పెట్టుబడులతో

## దూరం కానున్న నిరుద్యోగ సమస్య

### వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిఐఐ సదస్సులో జాతరలా వస్తున్న పెట్టుబడులతో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య దూరం కానుందని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుతో ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికీ లేనంత పొడవైన సముద్ర తీరప్రాంతం మన రాష్ట్రానికి ఉందని, అలానే పరిశ్రమలు స్థాపనకు తగిన వనరులు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకునేందుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమించి పెట్టుబడులు తెస్తున్నారన్నారు. దీనికి ప్రస్తుతం జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకి దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి దారులు తరలి రావడమే నిదర్శనమన్నారు. ఈ రెండు రోజుల 10వ పేజీలో

## విశాఖ సమ్మిట్.. బిగ్ హిట్

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

విశాఖ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 400 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు జరిగిన ఒప్పందాల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 13,32,445 ఉద్యోగాలపై హామీ పొందింది. ఇవీ గత రెండు రోజులుగా వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూల విలువ. మొత్తంగా 7 రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఏపీసీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు - వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ శాఖల్లో ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో విశాఖ సమ్మిట్ మొదటి రోజునే బిగ్ హిట్ అయింది. ప్రభుత్వ అంచనాలకు మించి పరిశ్రమలు స్పందించాయి. రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకుంది. అయితే ఆ అంచనాలకు మించి పారిశ్రామిక వేత్తల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. భాగస్వామ్య సదస్సుకు ముందు రోజే భారీ ఎత్తున పెట్టుబడులు రాగా సదస్సు రెండో రోజున అంతకు మించిన స్పందన కన్పించింది. సదస్సు తొలి రోజైన శుక్రవారం నాడు 365 ఎంఓయూలు కుదుర్చుకోగా... వీటి ద్వారా రూ. 8,26,668 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అలాగే ఈ ఎంఓయూల ద్వారా 12,05,175 మందికి ఉద్యోగాలు ఇచ్చేలా వివిధ పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. ఇదంతా ఒక్క రోజులోనే జరిగింది.

**ముఖ్యమంత్రి సమక్షంలో...**

భాగస్వామ్య సదస్సు సందర్భంగా గత రెండు రోజుల్లో సీఎం సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ. 7,15,490 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 5,42,761 మంది ఉద్యోగాలకు హామీ పొందింది రాష్ట్ర ప్రభుత్వం. భాగస్వామ్య సదస్సు తొలి రోజున వివిధ రంగాలకు చెందిన కంపెనీలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహించారు. గురువారం వరుసగా 15 భేటీలు నిర్వహిస్తే.. శుక్రవారం కూడా దాదాపు అదే స్థాయిలో ముఖ్యమంత్రి వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సీఎం సమక్షంలో ఎంఓయూలు చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జెఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి. ఇక విడివిడి భేటీల్లో రాష్ట్రంలో ఉన్న పెట్టుబుడులను ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులకు ఆసాంతం వివరిస్తూ... పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. అలాగే పారిశ్రామికాభివృద్ధికి 10వ పేజీలో

-విశాఖ వేదికగా రెండు రోజుల్లో భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్న ప్రభుత్వం
-జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకున్న ప్రభుత్వం
-400 ఎంఓయూల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులు, 13,32,445 ఉద్యోగాలు
-తొలిరోజు సీఎం సమక్షంలో 41 ఎంఓయూల ద్వారా రూ.3.50 లక్షల కోట్ల పెట్టుబడులు ద్వారా 4.16 లక్షల ఉద్యోగాలు
-ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు - వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ శాఖల్లో ఒప్పందాలు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

## నర్సీపట్నంలో విజయవంతంగా పూర్తయిన టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం





నర్సీపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం నర్సీపట్నంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సుమారు 1800 మంది కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో మండల కమిటీలు, మండల అనుబంధ కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, మున్సిపాలిటీ వార్డు కమిటీల సభ్యులు ఉన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్‌గా చింతకాయల రాజేష్, కార్యదర్శిగా లాలం మురళి కృష్ణ, నర్సీపట్నం మండలం సుకల అప్పల నాయుడు, మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా ఆర్ వై పాత్రుడు, నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గొలుగొండ అధ్యక్షులు తారక వేణుగోపాల్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, జిల్లా జనరల్ కార్యదర్శి లాలం కాశీ నాయుడు పాల్గొన్నారు.

**కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది: బత్తుల తాతయ్య బాబు**

ఈ సందర్భంగా బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ, టీడీపీ కార్యకర్తగా కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ వివరించాలని కోరారు. మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**అయ్యన్నకు వెన్నుదన్నుగా నిలిచారు: జ్యోతుల నవీన్**

అనంతరం జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ ఎన్ని జన్మలెత్తినా మర్చిపోలేనని అన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనలో అయ్యన్నకి 10వ పేజీలో

### వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా

## తేజ్ భారత్ బాధ్యతలు స్వీకరణ

వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన కలిసిన మెట్రోపాలిటన్ కమిషనర్



10లో

## రాష్ట్రానికి జాతరలా వస్తున్న పెట్టుబడులతో ..

7వ తరువాయి ..

సదస్సులో మొత్తం 410 ఒప్పందాలతో సుమారు రూ.10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయన్నారు. తద్వారా పెద్ద ఎత్తున యువత కి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. సదస్సుకి ముందు రోజు విశాఖలో ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ 5 రంగాల్లో 35 సంస్థ లతో రూ. 3.65 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అలానే పలు సాఫ్ట్వేర్ సంస్థలకు, కార్పొరేట్ కంపెనీల కోసం శంకుస్థాపన కూడా చేశారన్నారు. పెట్టుబడి దారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలకుల రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులతో అనేక సంస్థలను తరిమికొట్టారని, దీంతో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులకు సానుకూల వాతావరణం సృష్టించారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దేశ, విదేశాల్లో పర్యటించి, పెట్టు బడి దారులకు ప్రభుత్వం అందించే పారిశ్రామిక ప్రోత్సాహకాలు, రాయితీలు వివరి స్తూ, రాష్ట్రంలో ఉన్న వనరుల గురించి వివరిస్తూ పెట్టుబడిదారులో నమ్మకాన్ని కలిగి స్తున్నారన్నారు. వీటన్నింటి ఫలితంగా పెట్టుబడి దారులు రాష్ట్రానికి తరలివస్తు న్నారన్నారు. వీటన్నింటిని గమనిస్తున్న పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. భవిష్యత్తు లో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావటానికి ఆస్కారం ఉందని ఆశాభావం వ్యక్తం చేసారు.

## సింహాచలానికి ఆధ్యాత్మిక శోభ

### తొందర్లోనే దేవస్థానానికి రెగ్యులర్ ఈఓ: గంటా

సింహాచలం, నవంబర్ 14, ప్రభాతవార్త



అయోధ్య వంటి పుణ్య క్షేత్రాల మాదిరిగా సింహాచ లంలో కూడా ఆధ్యాత్మిక శోభ వెదజల్లేలా వివిధ డిజైన్లతో లైటింగ్ ఏర్పాటు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో రూ. 1.37 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి వచ్చే యాత్రికులు, నిత్యం రాకపోకలు సాగించే ప్రజల కోసం యుద్ధ ప్రాతిపదికన పాత గోశాల నుంచి అడవివరం జంక్షన్ వరకు లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. సింహాచలం స్ట్రెచ్ లో మాత్రమే ఒకే డివైడర్ తో బి.ఆర్.టి.ఎస్. రోడ్డు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. సింహాచలం క్షేత్ర గొప్పతనాన్ని తెలియజేసే ఆర్చ్ లు.. నామాలు.. డిజైన్ లైటింగ్.. లకు అవసరమైన నిధులు ఇవ్వడానికి మేయర్ సంసిద్ధత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు పెండింగ్ టీడీఆర్ ల సమస్య కొలిక్కి వచ్చిందని, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా నియమించిన కమిటీ అనుకూలమైన నివేదిక ఇచ్చిందన్నారు. పంచగ్రామాల భూ సమస్యను కోర్టు ముందు ఉంచామని, తొందర్లోనే 12 వేల కట్టడాల రెగ్యులరైజేషన్ జరుగుతుందని తెలిపారు. స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులు ఒకటి, రెండు రోజులు గడిపే అవకాశం లేకపోవడం విచారకరమన్నారు. దేవస్థానానికి రెగ్యులర్ ఈఓ లేకపోవడం వల్ల అనేక అంశాలు పరిష్కారానికి నోచుకోలేక పోతున్నాయని చెప్పారు. దేవస్థానం సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. 3 వేల మందికి పైగా పెట్టుబడిదారులు పాల్గొన్న విశాఖ సమ్మిట్ రాష్ట్రానికి వెల్లువలా పరిశ్రమలను తెస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పంచదార్ల శ్రీనివాస్, బూర్ల కనకారావు, గుసిడి అవినాష్, తోట మధు, సీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, LAKKOJU SURESH S/O LAKKOJU SREENIVASA RAO previously called LOKKOJU SURESH R/O 9-7-5/2, SIVAJI-PALEM, VIZAG now changed my name from LOKKOJU SURESH to LAKKOJU SURESH. Henceforth I will be called as LAKKOJU SURESH for all purposes.
(Ro.30113)

★ I, REBA DEY W/O VALISETTI SRIDHARAN, previously called VALISETTI REBA DEY R/O FNO.4138, BLOCK-4, 13TH FLOOR, MVV CITY, PM PALEM, VIZAG now changed my name from VALISETTI REBA DEY to REBA DEY. Henceforth I will be called as REBA DEY for all purposes.
(Ro.No.30120)

★ I, LAKKOJU SREENIVASA RAO S/O LAKKOJU SURYA-NARAYANA, previously called LOKKOJU SRINIVASA RAO R/O 9-7-5/2, SIVAJIPALEM, VIZAG now changed my name from LOKKOJU SRINIVASA RAO to LAKKOJU SREENIVASA RAO. Henceforth I will be called as LAKKOJU SREENIVASA RAO for all purposes.
(Ro.No.30115)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం నోటీసు)

ఆర్‌సి/339/2024 తేది.11.11.2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, కలెక్టరేట్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం

వర్సస్

మెస్సర్స్ స్టార్ ఫర్నీచర్ మరియు ఇతరులు

టు

(సిడిఆర్-1) మెస్సర్స్ స్టార్ ఫర్నిచర్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్: శ్రీమతి ఆనాల లక్ష్మి శ్రీదేవి, ఫ్లాట్ నెం.బి4, ఆకృతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

(సిడి-2) శ్రీమతి ఆనాల లక్ష్మి శ్రీదేవి, భర్త: శ్రీ ఆనాల శంకర్ నారాయణరావు, మేనేజింగ్ పార్టనర్: మెస్సర్స్ స్టార్ ఫర్నిచర్, ఫ్లాట్ నెం.బి4, ఆకృతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

(సిడి-3) శ్రీ ఆనాల శంకర్ నారాయణరావు, మేనేజింగ్ పార్టనర్: మెస్సర్స్ స్టార్ ఫర్నిచర్, ఫ్లాట్ నెం.బి4, ఆకృతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.578/2021లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.47,87,925.67 పై (అక్షరాల నలబై ఏడు లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై అయిదు రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే) అనగా వార్షికంగా రూ.33,69,126/- @ 8.65% మరియు వార్షికంగా రూ.12,18,046/- @ 11.65% చొప్పున పెండెంటలైట్ మరియు భవిష్య వడ్డీ నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేదీ:27.07.2021 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 11వ రోజు నవంబర్, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం


## నర్సీపట్నంలో విజయవంతంగా పూర్తయిన టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

7వ తరువాయి ..

వెన్నుదన్నుగా ఉన్న మీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా తప్పు చేస్తే నేరుగా చెప్పే ఏకైక వ్యక్తి అయ్యన్నని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు కార్యకర్తల కోసం ఆలోచించే అరుదైన వ్యక్తి విజయ్ అని, రాబోయే రోజుల్లో మీకు నాయకుడిగా వచ్చే వ్యక్తి విజయ్ అని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ నియోజకవర్గంలో ఎదురులేని పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

విజయ్ మాట్లాడుతూ, కొంతమంది పార్టీలో ఒక్కసారి ప్రొటోకాల్ లేకున్నా అందరూ పార్టీకి కట్టుబడుతున్నారని ప్రశంసించారు. తాను సీటు కోసం మూడు దఫాలుగా ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదని, అయినా ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా బయటపడ్డ దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రస్తుతం పార్టీ పదవులు రాని నాయకులు ఉంటే, వారికి తదుపరి అవకాశం వస్తుందని, ఈ విషయాన్ని అందరూ గమనించుకోవాలని సూచించారు. మన నాయకులు లోకేష్ ముందుగా కార్యకర్తల గురించే మాట్లాడతారని అన్నారు. గతంలో అయ్యన్నపాత్రుడుని గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టే సమయంలో లోకేష్ తమ కుటుంబానికి భరోసా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. గత ఎన్నికల్లో కష్టపడ్డ వారందరినీ సత్కరించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసి నెలకు ఒక్కసారైనా కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. ఇటీవల పార్టీలో చేరిన నాయకులను కలుపుకు తీసుకెళ్లాలన్నారు. పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచిన వారిని క్షమించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. కార్యకర్తలకు అన్ని విధాల తమ కుటుంబ సభ్యులంతా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. తనకు గత ఎన్నికల్లో ఇతర ప్రాంతంలో పోటీకి అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించానని, మన కార్యకర్తల మీద ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) పద్ధతికి నిర్ణయిస్తే, దాన్ని ప్రైవేట్‌కు ఇస్తున్నట్టు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్ఎంసి అనుమతి లేకుండా మాకవరపాలెం వద్ద నిర్మాణం చేస్తున్న కాలేజీకి, రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన జీవోను చూపించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల నేపథ్యంలో నిర్మాణం ప్రారంభించి మొక్కుబడి తంతు చేశారని విమర్శించారు. కేవలం కార్యక్రమం కోసమే మెడికల్ కాలేజీపై ఆందోళన చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ పిలుపునిచ్చారు.

## వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఇటీవల నియామకమైన తేజ్ భారత్ శుక్రవారం వీఎంఆర్డీఏలో వున్న తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాధిపతులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. తదుపరి వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం సంస్థ ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఇరువురు చర్చించుకున్నారు.

## విశాఖ సమ్మిట్.. బిగ్ హిట్

7వ తరువాయి ..

చేపడుతున్న చర్యలను వివరించారు. వీటితో పాటు.. కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి రాయితీలు వచ్చే పరిస్థితి ఉంటే.. వాటిని కూడా వచ్చేలా తాము సహకరిస్తామని సీఎం ఆయా కంపెనీల ప్రతినిధులకు వివరించారు. భాగస్వామ్య సదస్సు తొలిరోజు జరిగిన ఒప్పందాల కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రుల సమక్షంలోనూ భారీగా ఒప్పందాలు...

ఇక వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భాగస్వామ్య సదస్సు తొలి రోజున భారీ ఎత్తున ఒప్పందాలు చేసుకుని భారీ పెట్టుబడులను రాబట్టారు. మంత్రులంం దరూ కలిసి మొత్తంగా 324 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 4,76,482 కోట్ల పెట్టుబడులకు హామీ పొందారు. ఈ ఒప్పందాల ద్వారా 7,88,884 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. తొలి రోజు సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న మంత్రుల్లో నారా లోకేష్, టీజీ భరత్, గొట్టిపాటి రవి, బీసీ జనార్దన్ రెడ్డి, నారాయణ ఉన్నారు. నారా లోకేష్ రూ. 1,38,752 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకోగా... మిగిలిన మంత్రులు కూడా భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నారు.

### రెండు రోజుల్లో రంగాల వారీ పెట్టుబడి వివరాలిలా...

విద్యుత్ -రూ.5,11,502 కోట్ల పెట్టుబడులు-245222 మందికి ఉద్యోగాలు.. ఐఅండ్ఐ-రూ.2,05,008 కోట్ల పెట్టుబడులు-3,05,574 మందికి ఉద్యోగాలు.. సీఆర్డీఏ-రూ.50,511 కోట్ల పెట్టుబడులు-42,225 మందికి ఉద్యోగాలు.. మున్సి పల్ -రూ.4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు.. ఫుడ్ ప్రాసె సింగ్ -రూ.13,009 కోట్ల పెట్టుబడులు-47,390 మందికి ఉద్యోగాలు.. పరిశ్రమ లు- వాణిజ్యం-రూ.2,68,248 కోట్ల పెట్టుబడులు-4,23,869 మందికి ఉద్యో గాలు.. ఐటీ-రూ.1,38,752 కోట్ల పెట్టుబడులు-2,56,015 మందికి ఉద్యోగాలు.

## అట్టహాసంగా ప్రారంభమైన 30వ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్..


విశాఖపట్నం,14 నవంబరు, ప్రభాతవార్త

విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది.ఈసమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందని ఆదిశగా కృషి జరుగుతోందని పేర్కొన్నారు. ఏపీలో సుపరిపాలన,అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని అభివృద్ధికి,సంక్షేమానికి చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని అన్నారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సియంగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలు,మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని చెప్పారు.దేశంలో ఇ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఉప రాష్ట్రపతి చెప్పారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని సదస్సులో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలందరికీ ఆయన పిలుపునిచ్చారు.రానున్న రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు.అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ చెప్పారు.ప్రతి దేశంతోను భారత్ మైత్రినే కోరుకుంటుందని అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిదని ఆయన స్పష్టం చేశారు.ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని ఉప రాష్ట్రపతి స్పష్టం చేశారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని కావున పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయెల్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదే నాని పేర్కొన్నారు. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోందని స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా,ఆర్థికంగా బలోపేతం అవుతోందని పియుష్ గోయల్ పేర్కొన్నారు.2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని ఆకాంక్షించారు.టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని అన్నారు.టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామన్నారు.భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానాన్ని ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని కేంద్రమంత్రి అన్నారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని పియుష్ గోయల్ పేర్కొన్నారు.104 ఉప గ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా మన సాంకేతికతకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని చెప్పారు.స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ స్పష్టం చేశారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నామని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు,సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్టే ఆంధ్రా మండపం నిర్మించడానికి మేం సిద్ధంగా ఉన్నామని పియుష్ గోయల్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దార్శనికత,ఆవిష్కరణ, ఉత్సాహం,ఆశయం,వృద్ధి,ఇదే విశాఖపట్నానికి నిర్వచనం అన్నారు.పెట్టుబడులకు ఏపీ సరైన వేదిక అనే అంశాన్ని ప్రతిబింబించేలా రెండు రోజుల %జ××% భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అందరికీ అర్థమయ్యేలా ఏపీలో ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ ఇక్కడ ఈ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసిన ప్రముఖులందరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నట్టు చెప్పారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఎపి మొదటి స్థానంలో ఉందని ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. సుమారు 72 దేశాల నుండి 2500 దేశ విదేశీ పారిశ్రామిక వేత్తలు,వ్యాపార వేత్తలు ఇక్కడకు రావడం ఆనందదాయకం అన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందన్నారు.ముఖ్యంగా పోర్టులు,ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయన్నారు. ప్రస్తుతం 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఏరోస్పేస్,ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువసతామని అన్నారు. మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను కంపెనీలను చేరువ చేస్తున్నట్టు చెప్పారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు నమ్మకమైన భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని అన్నారు. అగ్రికల్చర్ నుంచి ఏరో స్పేస్ వరకూ వివిధ రంగాల్లో పెట్టుబడులు,యూనిట్లు ఏపీకి వస్తున్నాయన్నారు. మరో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశాభివృద్ధి విషయంలో ఎపి కిందికి పాత్ర పోషిస్తోందని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖ తయారు అవుతున్నాయన్నారు. అమరావతి నిర్మాణం,విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా చేస్తున్నారన్నారు.ఎపికి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలోను కేంద్రంలోను డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని దాంతో అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందని తెలిపారు.ఎపిలో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎపిలో చంద్ర బాబు బ్రాండ్‌తో ప్రగతి పరుగులు పెడుతోందన్నారు. పెట్టుబడులకు ఎవరు ముందుకొచ్చినా మద్దతుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని పేర్కొన్నారు.550 పారిశ్రామిక పార్కులు ఏపీలో పెట్టుబడుల కోసం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన మంచి ఇకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు అదానీ పోర్ట్స్ సెజ్ ఎండీ కరణ్ అదానీ మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని దానికి మార్గదర్శిగా సియం చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు,సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ పెట్టుబడులు పెడుతోందని అన్నారు. భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకువెళ్తోందని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని అన్నారు. భాగస్వామ్యం,ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అన్నారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని ఆమె గుర్తు చేశారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు,ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందన్నారు.రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, సిఐఐ అధ్యక్షులు రాజీవ్ మెమాని,జిఎంఆర్ సంస్థ చైర్మన్ జీవితం రావు,బజాజ్ ఫైనాన్స్ సిఎండి సంజీవ్ బజాజ్,అపోలో ఆసుపత్రుల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శోభన కామినేని,భారత్ ఫోర్జ్ లిమిటెడ్ జెఎండి అమిత్ కళ్యాణి,టివిఎస్ మోటార్స్ సిఎండి సుదర్శన్ వేణు,సిఎస్ కె.ఎస్ విజయానంద్,పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ పారిశ్రామిక వేత్తలు,ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఇఎల్ చైర్మన్ సుఖ్ భీర్ ఆవ్లాతో మంత్రి లోకేష్ భేటీ

### డాటా సెంటర్లపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి

విశాఖపట్నం నవంబర్ 14 ప్రభాతవార్త




ఎస్ఎఇఎల్ చైర్మన్ సుఖ్ భీర్ ఆవ్లాతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది అని చెప్పారు. ఇప్పటికే రాయలసీమలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టిన డాటా సెంటర్ హబ్ గా మారుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించామన్నారు. ఈ సందర్భంగా సుఖ్ భీర్ ఆవ్లా మాట్లాడుతూ రెన్యువబుల్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఎస్ఎఇఎల్ సంస్థ 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేసిందని చెప్పారు. వ్యవసాయ, మున్సిపల్ వ్యర్థాల ఆధారిత విద్యుత్ ప్లాంట్లను నిర్మించిందని. ఎస్ఎఇఎల్ హైవేలు, ఇండస్ట్రియల్ పార్కులు, సస్టయినబుల్ హౌసింగ్ ప్రాజెక్టులను చేపట్టిందని అన్నారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై ప్రతిపాదనలపై సుఖ్ భీర్ ఆవ్లా సానుకూలంగా స్పందించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో వడ్లపూడి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది, అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీ బండ్ల పృథ్వీ రాజ్ (ఋణగ్రహీత), తండ్రి : బండ్ల కాంతారావు, డి.నెం.6-37-4/3, ఎల్.వి. నగర్, రోడ్డు నెం.4, డ్రైవర్స్ కాలనీ, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, 7-6-1032, 1/4వ లైన్, వెంగళరావు నగర్, మార్స్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు - 522002. వేరొక చిరునామా: శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, పవన్ హైట్స్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046. (బరోడా హోమ్ లోన్ (టెర్మ్‌లోన్) ఖాతా నెం.24230600005867)

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
| --- | --- | --- | --- |
| 13-06-2024 | 10-09-2024 | 12-09-2024 | 03-10-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.09.06.2024 నాటికి రూ.39,64,946/- + అన్‌సర్వీస్డ్ వడ్డీ మరియు తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, విశాఖపట్నం. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.36/పి మరియు పట్టా నెం.308, ప్లాట్ నెం.1 లోని 500 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున 267 చ॥గ॥లు లేదా 223.246 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన స్టిల్ట్ (పార్కింగ్ కొరకు) మరియు క్రింది మరియు మొదటి మరియు రెండవ మరియు మూడవ అంతస్తులతో కూడిన పవన్ హైట్స్ అను పేరు గల గ్రూప్ హౌస్ / అపార్ట్‌మెంట్‌నకు హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : సరిపల్లి గోవిందరావు గారికి చెందిన ఆస్తి, పడమర : షేక్ గుల్నాజ్, భర్త: అన్వర్ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : గోర్జా. ఈ హద్దుల మధ్య కొలతలు : తూర్పు : 50 అ॥లు లేదా 15.24 మీ॥లు, దక్షిణం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు, పడమర : 30 అ॥లు లేదా 09.14 మీ॥లు, ఉత్తరం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తిలోని 193.575 చ॥గ॥లు లేదా 161.853 చ॥మీ॥ల డెవలపర్స్ వాటా విస్తీర్ణంలో 36.71 చ॥గ॥లు లేదా 30.694 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "పవన్ హైట్స్" క్రింది అంతస్తు నందు 1144 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ ప్రదేశంతో గల సెమి ఫినిష్డ్ నివాస యూనిట్ ఫ్లాట్ నెం.జిఎఫ్-1 నకు హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.3008/2023, తేది.20.05.2023 ప్రకారం శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : శ్రీ బండ్ల కాంతారావు గారి పేరున రిజిష్టరు కాబడినది.

తేది : 03-10-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం



**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది, అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : 1. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. వేరొక చిరునామా: మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ప్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. (ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.36560400000105, టెర్మ్‌లోన్ -1 అకౌంట్ నెం.36560600009301 & టెర్మ్‌లోన్ -2 ఖాతా నెం.36560600010848).

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
| --- | --- | --- | --- |
| 02-11-2024 | 4 ఆస్తుల లాంఛనాత్మక స్వాధీనత 3 వేరు వేరు తేదీలలో తీసుకోబడినవి. 1. 25.03.2025 2. 04.04.2025 3. 22.08.2025 | 1. 29.03.2025 2. 08.04.2025 3. 23.08.2025 | 30-09-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.06.10.2024 నాటికి రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ, లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

ఐటమ్ నెం.1: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పరిధిలో, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, రాంబిల్లి మండలం యొక్క హరిపురం గ్రామం వద్ద ఎస్.నెం.లు 1-1,1-2,1-4,1-5,1-7,1-8,1-9,1-10,1-11,3-1,3-2,3-3,3-5,3-6 ద్వారా డిటిసిపి ఎల్.పి.నెం.12/2009/వి ఆమోదం పొందిన "సువర్ణ కుటీర్" లే అవుట్ లోని 240 చ॥గ॥లు లేదా 207.12 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.125 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.126, దక్షిణం : ప్లాట్ నెం.130, పడమర : ప్లాట్ నెం.124, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.4546/2013, తేది.21.12.2013 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో, దేవరపల్లి గ్రామం, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం.838, 839, C No.1128/2008/R2 LP No 116/2008/R ఆమోదం పొందిన లే అవుట్ లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.39 మరియు అందు డి.నెం.10-237 తో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.38, పడమర : పాలకొడేటి పీపుల్ యొక్క భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.40.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.245/2012, తేది.20.01.2012 ప్రకారం శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ యలమంచిలి నరసింహారావు గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.3: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, నరుకుళ్ళపాడు గ్రామ డి.నెం.89/3 లోని 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు లేదా 121.4 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : పోతుపాలెం సుబ్బారావు గారి తాటాకు ఇల్లు, దక్షిణం: 1.1/2 చ॥గ॥ల దారి, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : ఇనకొల్లు యోగానందం గారి ఆస్తి.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.998/2014, తేది.26.05.2014 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.4: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, రజక బజారు, 4వ వార్డు, సమీప డి.నెం.79 లోని 157.7 చ॥గ॥లు లేదా 132.108 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సర్కార్ బజారు, దక్షిణం : తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, పడమర: పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.547/2006, తేది.26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిష్టరు అయినది.

తేది : 30-09-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

# సిఐఐ భాగస్వామ్య సదస్సు దృశ్యాలు



## నరేడ్కో ప్రాపర్టీ షోను సందర్శించిన వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, నవంబర్14, ప్రభాతవార్త

గాదిరాజు ప్యాలెస్‌లో వీఎంఆర్‌డిఏ నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోను వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ సంయుక్తంగా అక్కడ వివిధ రియల్ ఎస్టేట్ సంస్థలవారు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన తదుపరి చైర్మన్‌ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ సంస్థలవారు ఒకే తాటి పైకి వచ్చి ఇక్కడ ఈ ప్రాపర్టీ షోను ఏర్పాటు చేయడమనేది ఎంతో ముదావహమని, ఇంత చక్కగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు నా అభినందనలన్నారు. దీని వల్ల కొనుగోలుదారులు వారి సందేహాలను నివృత్తి చేసుకొని ప్లాట్లు కొనుగోలు చేయడం మరింత సులభతరం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవవల్ల విశాఖకు టిసిఎస్, గూగుల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని ఈ చర్యలవల్ల ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగం ఊపు అందుకొని ఉత్తరాంధ్ర - ఉత్తమ ప్రాంతంగా మారుతుందన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విశాఖను రాష్ట్రంలోనే కాకుండా దేశం, ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతమంతా ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని కాబట్టి ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు చాలా మంచి నిర్ణయమని అన్నారు. నార్కెడో సభ్యులు చక్రధర్, సురేష్ సుబ్బారావు, హుస్సేన్, వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

## అనాధ బాలలకు గీతంలో ఉచిత దంత పరీక్షలు

విశాఖపట్నం, నవంబర్14, ప్రభాతవార్త



బాలల దినోత్సవ సందర్భంగా నగరంలోని వేపగుంట వద్దగల గ్రేషియస్ జస్ట్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ అనాధ పాఠశాలల బాలలకు గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం తేది:14%-11-%2025న దంత సంరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, దంతాల ప్రాధాన్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దంత వైద్యులు సమక్షంలో బాలల దినోత్సవ వేడుకలలను జరిపి పండ్లు, కేక్‌లను పంచారు. ఈ సందర్భంగా దంతవైద్యులు బాలలకు నోటి ఆరోగ్యం ప్రాధాన్యతను, ఆహారం తీసుకున్న అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను వివిధ ఛార్టులు, వీడియో చిత్రాలు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు మాట్లాడుతూ నగరంలోని పాఠశాలలో ఏడాది పొడవునా "శిశు గీతం" పేరిట ప్రత్యేక దంత వైద్యశిభిరాలను నిర్వహిస్తూ వస్తున్నామని, బాలల దినోత్సవం రోజున అనాధ బాలలకు గీతం దంతకళాశాలకు ఆహ్వానించి వారి సమక్షంలో దంత సంరక్షణ, బాలల దినోత్సవం జరపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిన్నపిల్లల దంత వైద్య విభాగం (పెడోడాంటిక్స్) అధిపతి డాక్టర్ సి.శ్రీనివాస కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ పి.జయలక్ష్మి, డాక్టర్ బి.నళిని, డాక్టర్ పి.కోమలి, డాక్టర్ సి.హెచ్.పద్మజ, డాక్టర్ బి.శాంతి తదితరులుతో పాటు పి.జి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలలకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## నాలెడ్జ్ ఎకానమీగా ఏపీ

ఒప్పంద పత్రాలను ఇచ్చిపుచ్చుకున్న మంత్రి నారా లోకేష్ - సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ -విజయవాడ- సింగపూర్ మధ్య విమాన సర్వీసు నడపాలని నిర్ణయం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని...ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్-సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్సు, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్సు ట్రాన్సఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్ గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్‌లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అద్భుతమైన ప్రయాణానికి నాంది: నారా లోకేష్

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ -సింగపూర్ మధ్య కుదిరిన ఎంఓయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు. పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ- సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షించారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్సు, డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ- సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్‌ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హోం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్-ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ అభివృద్ధి ప్రయాణం వేగంగా జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో డౌన్ స్ట్రీమ్ స్టీల్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటుచేయండి

శ్యామ్ మెటాలిక్స్ ఎండి షీజిత్ అగర్వాల్ తో మంత్రి లోకేష్ భేటీ

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం: శ్యామ్ మెటాలిక్స్, ఎనర్జీ లిమిటెడ్ ఎండి షీజిత్ అగర్వాల్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డైవర్సిఫైడ్ మెటల్స్, ఎనర్జీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న శ్యామ్ మెటాలిక్స్... రూ.30వేలకోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో దేశవ్యాప్తంగా 5వేలమంది నిపుణులైన సిబ్బంది కలిగి ఉంది. ఆసియా, యూరప్, మిడిల్ ఈస్ట్ దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఒరిస్సా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్ లు, స్టీల్, అల్యూమినియం ఫ్లాట్ ప్రొడక్ట్స్, ఫెర్రో అల్లాయ్స్, పవర్ జనరేషన్ యూనిట్లు కలిగి ఉంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై శ్యామ్ మెటాలిక్స్ సంస్థ దృష్టిసారించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో వ్యాల్యూయాడెడ్ డౌన్ స్ట్రీమ్ స్టీల్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తిస్థాయి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. అనకాపల్లి సమీపంలో ఆర్సెలర్స్ మిట్టల్ సంస్థ రూ.1.35లక్షల కోట్లతో దేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేస్తోంది. ఇక్కడ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తిచేశారు. రాబోయే అయిదేళ్లలో రూ.2,500 కోట్లతో తమ సంస్థను విస్తరించాలని భావిస్తున్నాం, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

## వేగంగా అనుమతులిస్తాం... అవసరమైన మేరకు భూములిస్తాం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### డ్రోన్ ట్యాక్సీలను అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు

"ప్రపంచవ్యాప్తంగా ఐటీ కంపెనీలను భారతీయులే నడిపిస్తున్నారు. ఏపీలో త్వరలోనే క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా ప్రయత్నం చేస్తున్నాం. డ్రోన్, ఎలక్ట్రానిక్, ఏరోస్పేస్, స్పేస్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా పని చేస్తున్నాం. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీలతో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. ఆర్థిక వ్యవస్థలను నిర్మించటంతో పాటు సంపద సృష్టించటంలో కలసి పని చేద్దాం. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్గానిక్ ఉత్పత్తులు, పర్యాటకం ఇలా వేర్వేరు రంగాల్లో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని పారిశ్రామికవేత్తలను కోరుతున్నాను.




# సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి

**- పీజీఆర్ఎస్ కు 121 అర్జీలు రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర రావు**

**పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త**

తల్లికి వందనం అందని వారికి వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర రావు సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 121 వినతులు వచ్చాయి. రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. వి.ఎస్ లోకేశ్వరరావు, గ్రామ సచివాలయాల శాఖ జిల్లా నోడల్ అధికారి కుమార్ తో కలసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, డిపివో కె.పి. చంద్ర శేఖర్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ జయప్రకాష్, గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వహక ఇంజనీర్ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ కొండయ్య పడాల్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ పలువురు తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.



## ఘనంగా బిర్సాముండా 150వ జయంతి వేడుకలు

**హుకుంపేట, నవంబరు 14, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం మజ్జివలస గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భగవాన్ భీర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించామని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణారావు నాయకులు వి లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈనెల 11వ తేదీ నుండి భీర్స ముండా జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు, ఆదివాసీల పోరాట వీరుడు,ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, జల్ జంగల్ జమీన్ ఆదివాసులదేనని నినదించిన విప్లవకారుడు బిర్సాముండా అన్నారు. అడవి, భూమి, నీరు కాపాడుకోవడమే ఆయన ఆశయ సాధన మన్నారు. బిర్షముండా ఆశయానికి విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల భూమి,అడవి, నీరు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారనీ ఆరోపించారు ఆరోపించారు. అందులో భాగంగానే నేటి ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందన్నారు.భీర్ష ముండా స్ఫూర్తితో అడవి భూమి నీరు పరిరక్షించుకోవడానికి యావత్ ఆదివాసి సమాజం కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్నారులకు హెచ్ఆర్‌పిసి బహుమతుల ప్రధానం

**- అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం**

**అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త**



అరకలోయ మండలంలోని యండపల్లివలస అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి, బాలల దినోత్సవం గురించి వివరించారు. చిన్నారులు బాగా చదువుకొని మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ఎటువంటి కల్మషం లేని మనుషులు చిన్నారులేనని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏ అరుణ, ఆశా వర్కర్ మణి, వార్డు సభ్యుల రవి, మహిళా పోలీస్ ఎస్ భవాని పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి ఏ.పి.యంగా రామాంజనేయులు

వార్త ప్రభావం

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**



ఈనెల 12 తేదీన వార్తలో " ఏ. పి. యం బదిలీ.. రూ. 6 కోట్లు శ్రీనిధి రుణ జాప్యం " అంటూ వచ్చిన కదనానికి జిల్లా డి. పి. యం. మురళి స్పందించారు.రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య ఏ.పి. యం గా రామాంజనేయులు శుక్రవారం ఉదయం విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ పని చేసిన ఏ. పి. యం నీలి సూరిబాబు దేవీపట్నం బదిలీ అయ్యారు. మహిళా సంఘ అభివృద్ధి కుంటుపడుతుందని జిల్లా పి. డి. మురళి తనను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇదే రోజు మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. నూతన ఏ. పి. యం. ను సిబ్బంది పరిచయం జరిగింది. ఈకార్యక్రమంలో సి. సి లు లింగమ్మ, సూర్యనారాయణ, రామకృష్ణ, చిలకమ్మ, గణపతి, మండల సమాఖ్య ప్రతినిధులు సాగిన దేవి, వెల్లం మంగ, కోసూరి లక్ష్మీ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- శాంతి దూత నెహ్రూ చిత్రపటానికి నివాళులు**

**కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ, బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. డౌనురులో హెచ్‌ఎం రవికుమార్, పి మాకవరంలో ఎస్. సంధ్య, కొమ్మికలో దర్శి సత్యనారాయణ, శరభన్నపాలెం లో అప్పలనాయుడు, వైఎన్ పాకలలో గీతాంజలి, రామణాపల్లి, మృదుభాషిని, కొయ్యూరు బాలురు 2 పాఠశాలలో దట్టెం మురళి, బాలుర 1 పాఠశాలలోనూ నడింపాలెం బాలన్న, రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ అలాగే వివిధ పాఠశాలల్లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు మాట్లాడుతూబాలల దినోత్సవ విశిష్టతను గురించి, నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినులు ఇలాంటి దేశ నాయకులు ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. కాగా బాలారం పాఠశాలలో హెచ్‌ఎం వేంపాడు తలుపులు, సర్పంచ్, అప్పన అప్పల నరస, విద్యా కమిటీ సభ్యులు నేతృత్వంలో చిల్డ్రన్స్ డే నిర్వహించారు.

## పిల్లలే దేశ భవిష్యత్తు అని చెప్పిన మహనీయులు నెహ్రూ.. ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**



పిల్లలే దేశ భవిష్యత్తు అని చెప్పిన మహనీయులు భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలను వేశారు. ఈసందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అన్నారు. అందుకే నెహ్రూ పుట్టిన రోజున బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థినులకు ప్రిన్సిపాల్ స్వీట్లను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్. ఎల్. కామేశ్వరి, విజయ్, వీరబాబు, పరదేశి, ఏ. ఎన్. యం రమణ, ఉమ, సోనియా, గీత, దేవి, విజయ, శిరీష, 484 మంది గిరిజన విద్యార్థినులు పాల్గొన్నారు.

## 16న ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజి పాడేరు రాక

**- భారీ భద్రతా ఏర్పాట్లు: బిర్సాముండా విగ్రహం ఆవిష్కరణ**

**- పాడేరులో బహిరంగ సభజిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్**

**పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త**




ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజి పాడేరు పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ పరిశీలించారు. ఈ నెల 16 వ తేదీన అల్లూరి జిల్లా పాడేరు పోలీసు స్టేషన్ పరిధిలోని చింతలవీధి వద్ద ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజీ చేతుల మీదుగా స్వాతంత్ర సమరయోదుడు బిర్సా ముండ విగ్రహ ప్రారంభోత్సవ జరగనున్న నేపథ్యంలో అనంతరం స్థానిక ప్రజలతో జూనియర్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో బహిరంగ సభ జరగనిన్న దృష్ట్యా ఎస్పీ ఇతర శాఖల అధికారులతో కలిసి పాడేరు చింతలవీధి మరియు సభ జరగబోవు ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో పరిసరాలు పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగుసూచనలు సలహాలను ఎస్పీ అమిత్ బర్ధర్ జారీ చేసారు. చింతలవీధి విగ్రహ పరిసర ప్రాంతాలలో మరియు సభా ప్రాంగణంలో, వివిఐపి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసారు. పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం శాంతి యుతంగా, సురక్షితంగా నిర్వహించడం జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో, క్రింది భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. ఏరియా డామినేషన్: కార్యక్రమం జరిగే ప్రదేశం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ నిమిత్తం స్పెషల్ పోలీసు మోహరించబడ్డాయి. బలగాలు,వాహనాల విస్తృత తనిఖీ: పాడేరు ముఖ్యంగా కార్యక్రమం జరిగే ప్రదేశానికి చేరుకునే మార్గాల్లో వివిధ చెక్ పోస్టు ఏర్పాటు చేసారు. వాహనాల యావత్తు తనిఖీ నిర్వహిస్తున్నారు.. బాంబు డిస్పోజల్ టీమ్లు: ప్రత్యేక బాంబు డిస్పోజల్ టీమ్లు మరియు డాగ్ స్క్వాడ్లను ఏర్పాటుచేసి, ఏవైనా అననుకూల పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా చేసారు. డ్రోన్స్: సభా మరియు విగ్రహ ప్రతిష్ట ప్రాంగణంలో 24/7 డ్రోన్స్ తో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ముందస్తుజాగ్రత్తలు: కార్యక్రమం సజావుగా మరియు నిర్భయంగా జరిగేలా అన్ని అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని అధికారులు, అత్యంత అప్రమత్తంగా, చురుకుగా ఉండాలని ప్రతి స్థాయిలో భద్రతను నిర్ధారించాలనిఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశించారు.



## రేవళ్ళులో ఏఎస్ ఆర్ యూత్ హెల్పింగ్ హాండ్స్

**- రూ. 5వేలు విరాళమిచ్చిన ఎంపీపీ బడుగు రమేష్ బాబు**

**కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



బాలల దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండలంలోని రేవళ్లలో ఏ ఎస్ ఆర్ యూత్ హెల్పింగ్ హాండ్స్ పేరుతో ప్రత్యేక ఆర్గనైజేషన్ నెలకొల్పారు. యువత సేవా కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంగా ఏర్పాటైన ఏ ఎస్ ఆర్ యూత్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ప్రారంభోత్సవంలో గ్రామ ప్రజలు, యువత, పెద్దల సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, స్థానిక ఉపాధ్యాయులు పివీఎస్ నారాయణ, ఎన్.అప్పారావు, గ్రామ పెద్దలు బి.కుశల, జె.నాగేంద్ర బాబు, ఎం .సింహాచలం స్థానిక పాఠశాల చిన్నారులకు నోటుబుక్స్, పెన్స్, స్టేషనరీ సామగ్రి అందజేసి, వారిలో విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సేవ భావనతో ముందుకొచ్చిన యువతను అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కాగా ఈ నూతన సంస్థకు ఎంపీపీ బడుగు రమేష్ బాబు తనవంతుగా రూ.5వేలు విరాళంగా అందజేసి, భవిష్యత్ కార్యక్రమంలో ఏ సాయయమైనా చేస్తానని హామి ఇచ్చారు. హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలోని యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని పెంపొందించుకోవడం ప్రధాన లక్ష్యమని, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమం అనంతరం సభ్యులు గ్రామలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రాంగణంలో నివాళులు అర్పించి, సమాజ సేవలో నిరంతరం పనిచేస్తామని ప్రతిన బూనారు.

## అరకులోయలో చలి పంజా...రోజురోజుకీ పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**అరకు రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త**






పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ లో చలి పంజా విసురుతుంది. చలి తీవ్రత పెరగడంతో అరకలోయ లో గజగజ లాడుతుంది. రోజురోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో, ప్రస్తుతం 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దట్టమైన పొగ మంచు. కురుస్తుండడంతో వాహన చోదకుల ప్రయాణాలు కష్టతరమవుతున్నాయి. ఉదయం 9 దాటినా మంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో వాహనాలు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నాయి. దీనికి తోడు చలి గాలులు ఎక్కువగా ఉండటంతో పిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే అరకలోయలో విభిన్న వాతావరణం ఉండడంతో అరకు అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకలు వణికించే వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అరకులోయ ప్రస్తుత సీజన్ లో కొత్త అందాలను సంతరించుకొని సందర్శకులను రా..రమని పిలుస్తోంది. అరకు లోయలో ఎటు చూసినా దట్టమైన పొగ మంచు దర్శన మిస్తుండడంతో వాతావరణం అత్యద్భుతంగా కనిపిస్తుంది.



## 30వ సిఐఐ సదస్సులో జీసీసీ స్టాల్‌ను పరిచయం చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో నిర్వహించిన 30వ సిఐఐ సదస్సులో గిరిజన సహకార సంస్థ (జీసిసి) ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గురువారం అధికారికంగా పరిచయం చేశారు. గిరిజనుల చేత తయారయ్యే ఆర్గానిక్, హ్యాండ్‌క్రాఫ్ట్, విలువాధికరణ ఉత్పత్తులను సదస్సుకు విచ్చేసిన పరిశ్రమల ప్రతినిధులకు వివరిస్తూ జీసీసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,"గిరిజనుల ఆర్థిక సాధికారత కోసం జీసీసీ అమలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం అత్యంత ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. అదే విధంగా జీసీసీను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లడానికి అత్యధిక మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గిరిజన ప్రాంతాల పురోగతికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, గిరిజన సంక్షేమం కోసం సమర్థవంతమైన మార్గదర్శకత అందిస్తున్న గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రోత్సాహం గిరిజనుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తోందని ఆయన అన్నారు. సదస్సుకు హాజరైన పలువురు పరిశ్రమల ప్రతినిధులు కూడా జీసీసీ ఉత్పత్తులపై ఆసక్తి చూపి, భవిష్యత్తులో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం విశేషమైంది.



## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**హుకుంపేట, నవంబరు 14,ప్రభాతవార్త**



విద్యతో పాటు క్రీడారంగంలో విద్యార్థులను రాణించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్. ఎక్స్ కమ్యూనిటీ మొగలైజేషన్ ఆఫీసర్ గుజ్జెలి సింహాచలం అన్నారు .మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలురు ప్రధానోపాధ్యాయులు సువర్ణ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అంద చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య లయమే దేవాలయంగా భావించి క్రమశిక్షణతో పాటు విద్యాభ్యాసం చేయాలని కోరారు. విద్యా ద్వారానే అనేక మార్పులు తీసుకురావచ్చు అని మన భవిష్యత్తును మార్చి విద్య మాత్రమే అని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తరగతి గదులు మరమ్మతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, సమస్య పరిష్కరించాలని చెప్పడంతో ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం వెంటనే ప్రకటించాలి

**- ఆదివాసి జేఏసీ డిమాండ్**

**చింతూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరు ఐటీడీఏ వద్ద ఆందోళన చేపట్టారు. ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర 6వ రోజు చింతూరు డివిజన్ లో ముగింపు సభ చింతూరులో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీల ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని, మెగా డి ఎస్ సి ని ఆదివాసీల దగా డి ఎస్ సి చేశారని,మళ్ళీ జనవరిలో మరో డి ఎస్ సి అంటున్నారు. మరి ఆదివాసీలకు మీరిచ్చిన హామిలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు.హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని, మా ఉద్యోగాలు దోచుకున్నవారే మా బడిలో మా పిల్లలకు పాఠాలు చెప్పడం ఇది మరో దగా అని స్పష్టం చేశారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకస్తున్నాం అని, డిసెంబర్ నుండి ఏజెన్సీ విద్యాసంస్థల బందు చేసి గో బ్యాక్ నాన్ ట్రైబల్ టీచర్లు ఉద్యాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 3 జి ఓ పునరుద్ధరణ హామి, వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం రూపంలో వెంటనే కార్యరూపం దాల్చాలని, ముంపు మండలాలు, రంపచోడవరం తో కలిపి కారం తమ్మన్న దొర పేరిట రంపచోడవరం కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేయాలని, పోలవరం బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేసిన తరువాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలని, ప్రతికుటుంబానికి భూమి లేని వారికి ఎకరం భూమి, ప్రతికుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, మెగా డి ఎస్ సి నాన్ ట్రైబల్ టీచర్లను ఏజెన్సీ నుడి మైదానప్రాంతానికి పంపించి, స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జాతీయ నాయకులు మడివి నెహ్రూ, డివిజన్ చైర్మన్ జల్లి నరేష్,డివిజన్ వైస్ చైర్మన్ లు వెటకాని మల్లయ్య,కారం సాయి,మడివి రాజు,ముర్ల కనక రెడ్డి,పాయం లక్ష్మణ్,సర్పంచ్ లు పాయం చంద్రయ్య,బి.సుభాలక్ష్మి రవ్వ, భద్రమ్మ చింతూరు మండల జేఏసీ చైర్మెన్ పొడియం రామకృష్ణ, కాక సీతారామయ్య,, పద్దం అర్జున్, మాజీ ఎంపిటిసి బొక్కలి ప్రసాద్, మాజీ సర్పంచ్ సోయం కన్నయ్య, చట్టి సర్పంచ్ తుర్రం రామయ్య, తుర్ర ముత్తయ్య,తూర్రం నీలయ్య నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాప్రతినిధులతో ప్రధాని

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**

గ్రామాల్లో జరిగే ఆదికర్మయోగి కార్యక్రమాలపై ప్రధానమంత్రి గుజరాత్ నుండి ప్రజాప్రతినిధులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాట్లాడే కార్యక్రమం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిలు, అధికారులతో ఉంటుందని అన్నారు. ప్రతీ సచివాలయంలో సర్పంచులతో కార్యక్రమాన్ని నిర్వహించాలని కార్యదర్శులకు సూచించామన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/14/2025 10:39 PM Page 1






# ఘనంగా 58 గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**

చోడవరం కోపరేటివ్ కాలనీలో గల శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు అనంతరం శాఖ గ్రంథాలయ అధికారిని జోగేశ్వరి గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గ్రంథాల సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని అలాగే విద్యార్థులకు బాల్యం నుండి పుస్తక పఠనం అలవాటు చేసినట్లయితే రాబోయే రోజుల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ గ్రంథాలయ డైరెక్టర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కందర్పరమణమూర్తి, జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు మూలి నాయుడు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, టిడిపి టౌన్ అధ్యక్షులు చిన్న, రిటైర్డ్ హెడ్మాస్టర్ టివీ రమణ, దొడ్డి కిషోర్, ఉపాధ్యాయుల శ్రీనివాస్, జ్యోతిరావు పూలే ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారాలు చేస్తే క్షమించేది లేదు..

### - ఊట కూటి రమేష్ నాయుడు...

**ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రజల సంక్షేమం దిశగా చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయడం తగదని జనసేన నాయకుడు ఊట కూటి రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రమేష్ నాయుడు మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఒకసారి ఆలోచించుకోవాలని అన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని బయటకు వస్తాయని ఇప్పుడు అదే జరిగింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎదుగుతున్న బలమైన నాయకుడు సుందరపు విజయ్ కుమార్ అని ఈ విషయాన్ని జీర్ణించుకోలేని వారు ఈ విధంగా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ఇది వారికి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎన్ని కుయుయేత్తులు వేసిన ఆయన ప్రజలతో ఉంటారని అన్నారు. జిల్లాలోని నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో వచ్చేందుకు కృషి చేస్తారని అన్నారు.

## ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

**ఎలమంచిలి నవంబర్ 14 ప్రభాతవార్త**





పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆనంద్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి చంద్రశేఖర్, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి భాగ్యవతి, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ ఆడారి పూరి జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భముగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు ఉపయోగించుకోవాలని విద్యార్థులకు భవిష్యత్తులో బంగారు బాట అవుతుందని తెలిపారు. గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వనం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## సమస్యలపై చలపతిరావుకు అర్జీ సమర్పించిన కరణం రవికుమార్

**ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త**




పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు పాల్గొనే అర్జీలను స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలోను మండలం పరిధిలో గల కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలపై అర్జీలను సమర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శులు రాజన రమేష్, ధూళి రంగనాయకులు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, తులసీరామ్, లాలం భరత్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, క్లస్టర్ ఇంచార్జిలు బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, వార్డు అధ్యక్షులు కరెడ్ల మల్లికార్జునరావు, దాడి రమేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం..

### - పిల్లా రామకుమారి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు...

**ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త**



బీహార్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పట్టణములోని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి కేక్ కట్ చేసి పంచారు. దిమిలి రోడ్డు జంక్షన్ వద్ద ప్రజలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీహార్ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లా రామకృష్ణ అశోక్, ఆదారి చిన్న, మళ్ల కొండబాబు, పప్పు ఈశ్వరరావు, పిట్టా దాసుబాబు, రాజాన సత్యనారాయణ, సుందరపు బాబ్జి, అత్తిలి నూకరాజు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంఇఓగా బాధ్యతలు చేపట్టిన సుసర్ల సూర్య ప్రకాష్..

**ఎలమంచిలి,నవంబర్ 14, ప్రభాతవార్త**



ఎలమంచిలి మండల విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని ఉపాధ్యాయ సంఘాలు ప్రకాష్ కి పుష్పగుచ్ఛమిచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుసర్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మారుతున్న టెక్నాలజీని ప్రతి ఉపాధ్యాయుడు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల ఏపీటీఎఫ్, పి ఆర్ టి యు, ఎస్ టి యు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్ లో శుక్రవారం ఉదయం ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.నెహ్రూకి బాలలతో ఉన్న అనుబంధాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. భారతస్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ కృషిని వివరించారు. నెహ్రూ స్వాతంత్ర్యోద్యమంలో చేసిన కృషిని తొమ్మిదవ తరగతి విద్యార్థిని కే.మేఘన మాట్లాడిన తీరు



పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, వి.పద్మావతి, శ్రీదేవి, రమేష్ బాబు, దవర్సింగు నాగేశ్వరరావు, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

**ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త**




పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోనే బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ రోడ్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు సందర్భముగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతును ప్రజ్వలన చేసిన అనంతరం నెహ్రూ బాల్యం విద్యాభ్యాసం పిల్లల పట్ల ఆయనకున్న మమకారం తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులను సత్కరించిన యుటిఎఫ్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం లోని వివిధ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ ద్వారా చేరిన ఉపాధ్యాయులను యుటిఎఫ్ మండల శాఖ తరపున జిల్లా నాయకులు, మండల నాయకులు కలిసి ఆయా పాఠశాలకు వెళ్లి అభినందనలు తెలియజేశారు. మండలంలోని డి ఎల్ పురం, చిన్న దొడ్డి గళ్ళు, గొడిచర్ల పాఠశాలను సందర్శించారు. వారిని కలిసిన సందర్భంలో సంఘం డైరీలు, సీఎల్ బుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సర్వీస్ కావాలన్నా మండలం తరపున చేయడానికి మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. సమాజంలో ఎంతో గౌరవప్రదమైన ఉపాధ్యాయులకు వృత్తిలోకి ప్రవేశించిన మీరంతా బాగా కష్టపడి ప్రభుత్వ పాఠశాలలకు మరింత పేరు తీసుకురావాలని, పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. గత సంఘ నాయకులు చేసిన పోరాట ఫలితంగానే ఈరోజు మనం అనుభవిస్తున్న జీతభత్యాలు, సెలవులు, ఇతర సౌకర్యాలు దక్కాయని, ఉపాధ్యాయులంతా పాఠశాలలో చురుగ్గా ఉంటూనే సంఘ కార్యకలాపాల్లో కూడా పాల్గొనాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన ఉపాధ్యాయులను యూటిఎఫ్ సంఘంలోకి ఆహ్వానించి, వారి సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావు, నక్కపల్లి మండల అధ్యక్షులు డి. ఆర్ కే శాస్త్రి, ప్రధాన కార్యదర్శి గారా రాజబాబు, జిల్లా కార్యదర్శి కాళింగ సతీష్, జిల్లా కౌన్సిలర్ ఎమ్. జయనాయక్, కార్యదర్శి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## ప్యాకేజీ ఇవ్వండి.. ఆర్డీవోకు వినతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీఐఐసీలో పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు సంబంధించిన నిర్వాసితుల పెళ్లైన ఆడ పిల్లలకు పరిహారం అందజేయాలని కోరుతూ శుక్రవారం ఆర్డిఓ వీవి రమణకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని అమలాపురం, మూలపర్ర, తమ్మయ్యపేట గ్రామాలకు చెందిన మహిళలు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆర్డిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## చోడవరంలో గణేష్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆత్మీయ కలయిక

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**

చోడవరం శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 16న కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కందర్ప కృష్ణమూర్తి (కిష్టప్ప), అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. చోడవరం నుండి చీడికాడ రోడ్డులో గల చైతన్య బి.ఈడి కాలేజీ ప్రాంగణంలో బ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బ్రాహ్మణ బంధువులందరూ కార్తీక వన సమారాధనలో సాంప్రదాయ రీతిలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు దూర ప్రాంతాల వారికి వృద్ధులకు ఆటో సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శ వింజమూరి శంకర్, కోశాధికారి కందర్ప సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు

## బాలల దినోత్సవ వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బాలల దినోత్సవ కార్యక్రమం లో భాగంగా మండలంలోని గొడిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటామని భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన దినోత్సవం సందర్భంగా పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలిపారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారని విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. విద్యార్థులకు బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్, ఉపాధ్యాయులు అందజేశారు.

## గవరవరం హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**



చోడవరం మండలం గవరవరం జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జీజే సుందర్ సింగ్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుందర్ సింగ్ మాట్లాడుతూ బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు, చిత్రలేఖనము, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులలో ప్రతిభను గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాచా నెహ్రూ గురించి మాట్లాడిన విధానము అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల జగన్‌కు ఇష్టం లేదు

**అనకాపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**



పేదవాని సొంతింటి కల జగన్ కు ఇష్టం లేదని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహాలకు రాష్ట్రవ్యాప్తంగా రంగులు మార్చి పాడు బెట్టి ఒక్క రూపాయి నిధులు కేటాయించకుండా ఐదు సంవత్సరాలు లబ్ధిదారులకు గృహాలకు కోసం పరితపించే వారికి చుక్కలు చూపించి వారిని నట్టేట ముంచారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3 లక్షల నాయుడుగృహాలకి నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు గృహప్రవేశాలు కల్పిస్తే తట్టుకోలేకపోతున్నాడని అన్నారు . జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలకు 25 లక్షలు గృహాలు నిర్మించి ఇస్తామని ప్రగల్భాలు పలికి, కనీసం ఐదు శాతం ఇల్లులు కూడా నిర్మించలేని అసమర్థ ముఖ్యమంత్రిగా పేరుగాంచారని, పేదవాళ్ళకి సెంటు భూమని చెప్పి రైతుల నుండి వైసీపీ కార్యకర్తలు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అమ్మి 7,500 కోట్లు లూటీ చేశారని మండిపడ్డారు. ఈ పట్టాలు కూడా చెరువుల్లోనూ, స్మశానాలు, లోతట్టు ప్రాంతాల్లో కేటాయించారని, చిన్న వర్షానికి మునిగిపోయిన ప్రాంతాల్లో పట్టాలిచ్చారని అన్నారు. నిన్న ప్రారంభించిన గృహాలు నేనే నిర్మించానని, నా క్రెడిట్ చంద్రబాబు కొట్టేసారని చెప్పడం నీతి బాహ్య చర్యలని అన్నారు. ఇచ్చిన పట్టాల్లో గృహ నిర్మాణాలు ప్రభుత్వ పరంగా నిర్మిస్తామని చెప్పి ఒక్కొక్క లబ్ధిదారుల నుండి 35000 వేలు వైసిపి కార్యకర్తలు వసూలు చేసి దోచుకున్నారని, లబ్ధిదారులను గాలికి వదిలేసారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని ఎస్సీ బీసీ లబ్ధిదారులకు 50 వేలు ఎస్టీ లబ్ధిదారులకు 75 వేలు, ఆదివాసి గిరిజన లబ్ధిదారులకు లక్ష చొప్పున అదనపు సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లు నిధులు విడుదల చేశారని, అందులో భాగంగానే మూడు లక్షల గృహాలు పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించారని, పేదలకు న్యాయం జరగనప్పుడు, అభినందించవలసిన జగన్ రెడ్డి తాను చేయలేని పనులు కూడా తానే చేశానని మానసిక రోగంతో ఏం మాట్లాడు తున్నారో తెలియని పరిస్థితిలో ఉన్నాడని అన్నారు.

## బిక్ష దాతలకు ఘన సన్మానం

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండల కేంద్రమైన నక్కపల్లి లో అయ్యప్ప, శివయ్య, భవానీ దీక్షాపరులకు శుక్రవారం బిక్ష ఏర్పాటు చేసిన ఆచంట రామకృష్ణ, డీవీ రామారావు సహా పి. రామకృష్ణ రాజును ఉపమాక దుర్గా భవానీ పీఠం తరపున ఘనంగా సత్కరించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మాజీ చైర్మన్ పెంకులరాజు,శ్రీపాద ప్రణవ్ రాం, పండుశర్మ, కోసూరి శ్రీను, డాక్టర్ కిషోర్ కుమార్,గురుభవానీ దవరసింగి రాంబాబు, నరిశే హరి ప్రసాద్ తదితరులు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు.

## పీఎం స్వానిధి సంకల్ప అభియాన్ ద్వారా రుణాలు పంపిణీ..

**ఎలమంచిలి, నవంబర్ 14 ,ప్రభాతవార్త**




పట్టణములోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆవరణలో పీఎం స్వా నిధి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎం స్వ నిధి సంకల్ప అభియాన్ రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులు అందరూ పీఎం స్వా నిధి సంకల్ప అభియాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, ఫైనాన్స్ వ్యాపారుల వద్ద, చీటీలు తీసుకుని ఇబ్బందులు నుండి విముక్తి పొంది ఈ పథకం ద్వారా రుణాలు పొంది సక్రమంగా చెల్లించుకోవాలని సూచించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో వీధి వ్యాపారస్తులకు 10000 నుండి15000 వరకు,20,000 రుణం 25000 పెంచారని, కాబట్టి పెంచిన రుణాన్ని మీకందరికీ అందిస్తున్నామని, తిరిగి చెల్లింపులు సక్రమంగా చేసి మరల వెంటనే రుణాలు పొందాలని సూచించారు. రుణాలు పొందిన వాళ్ల డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చేసినట్లయితే వీరికి వడ్డీ తిరిగి చెల్లింపు జరుగుతాయని ఈ సందర్భంగా బ్యాంకు నుండి 84 మంది లబ్ధిదారులకు 126000 రుణాలను అందించారని సిఎంఎం పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రతినిధి శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ బిందు కుమార్, మెప్మా డీఎంసీ వరలక్ష్మి, మెప్మా సీఈవోలు ఆర్పీలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయానికి గేట్లు అమర్చిన భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం పట్టణంలోని ఒక వీధిలో ఉన్న సిద్ధి వినాయక ఆలయానికి గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి నాగేశ్వరరావు ,కాంతం, కుమారుడు శ్రీనివాసరావు, భార్య టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి లు కలసి 16000 ఖర్చు చేసి ఎస్ ఎస్ గేట్ ను ఏర్పాటు చేశారు. వేదమంత్రాలు నడుమ శుక్రవారం అమర్చారు.

## విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను స్వదియోగం చేసుకోవాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలనిస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ సూచించారు. నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయాధికారి కే జనార్ధన్ ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ముందుగా బాల దినోత్సవ సందర్భంగా, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పోటీ పరీక్షలలో విజయం సాధించి తాను 24 సంవత్సరాలుగా ఉపాధ్యాయుని వృత్తిగా పని చేస్తూ ఉన్నత స్థానాన్ని పొందానని గ్రంథాలయాలలో తనకున్న అనుభవాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఆదిత్య డిగ్రీ కళాశాల పిఠ కే. తమ్మా రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. సామాజిక సేవ కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు కు దూరంగా ఉండాలని, పుస్తకాలు చదవడం వలన ఎంతో జ్ఞానం పెంపొందుతుందని, విద్యార్థులు పుస్తకాలపై ఆసక్తిని నీ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కే. తమ్మారావు, డి. దుర్గాబాం దవి, ఎన్. త్రిమూర్తులు, సిహెచ్ జ్యోతి, కే. రాజేష్ ఉన్నారు.



Main tab page 8_Main tab page 8.qxd 11/14/2025 10:39 PM Page 1



## దివ్యంగ విద్యార్థులకు ప్రత్యేక ఆటలు పోటీలు

**గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త**



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జోగుంపేట హైస్కూల్లో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఆటలు పోటీలను ప్రధానోపాధ్యాయులు నాగభూషణం నిర్వహించారు. పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పిల్లల పట్ల చూపిన ప్రేమ అభిమానాలను చాటి చెప్పారు. ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు ఇష్టే వలు ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం పర్యవేక్షణలో పోటీలను జరిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటలు పోటీలు అనగా చిత్ర లేఖనం, క్రాఫ్ట్ వర్క్, మ్యూజికల్ చైర్, చెస్, క్యారోమ్స్, రన్నింగ్, మట్టితో ప్రతిమలు తయారు చేయుటం చేయించారు. దివ్యాంగ చిన్నారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహముగా పాల్గొని ఉత్సాహంగా గడిపారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు పలు రకాల బహుమతులు పెన్స్, పెన్సిల్ బాక్స్, స్నాక్ బాక్స్, వాటర్ బాక్స్, నోట్ బుక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ గుడివాడ మురళి చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రామ్ కుమార్, వ్యాయమ ఉపాధ్యాయులు ఈశ్వర్, క్రాంతి కుమార్, సత్యనారాయణ, రామ రాజు, సతీష్,నాగరాజు, బాబూరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త**



58వ గ్రంథాలయ వారోత్సవాలు గొలుగొండ శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా సరస్వతి దేవి,చాచా నెహ్రూ చిత్రపటాలకు ముందుగా పూలమాల అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక యుపి స్కూల్ దాసు పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతపై వివరించారు. వారం రోజులు పాటు జరిగే వారోత్సవాల్లో రోజుకు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తారని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రతిరోజు హాజరు కావాలన్నారు. విజ్ఞానం వినోదంతో పాటు ప్రశంసలు, బహుమతులు కూడా వారోత్సవాల్లో అందజేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో సి ఆర్ పి రామకృష్ణ, ఉపాధ్యాయులు బానోజి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయ వారోత్సవముల పై కథలుగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీ, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**



జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు చోడవరం ప్రాంతీయ కార్యాలయంలో చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ చైర్మన్ డాక్టర్ పి వసంత కుమార్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించామని ప్రాంతీయ చైర్మన్ దేవరపల్లి నవకుమార్ తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ద్వారక నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఈశ్వరరావు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాగే ఎన్ హెచ్ ఆర్ సి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 35 మంది విద్యార్థులకు పెన్సిల్స్, రబ్బర్లు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్యదర్శి, కోఆర్డినేటర్లు దేవరపల్లి నవకుమార్, ఆశ, ఫణి జ్యోతి, జోగా తరుణ్, నాగేష్, నాగేశ్వరరావు, అనిల్ కుమార్, పి అబ్రహం, మణికంఠ, శివకుమార్, పైడినాయుడు, చిట్టిబాబు, కావ్య, ఆరాధ్య, తదితరులు పాల్గొన్నారు

## విజయ్ చేతులమీదిగా మండల పార్టీ అధ్యక్షుడు వేణు సన్మానం

**గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ప్రమాణస్వీకారంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాలను రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సన్మానించారు. ఇటీవలే మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వేణును సన్మానిస్తూ పార్టీలో యువత పాత్ర కీలకం కావాలని అన్నారు. మండల కమిటీలు, గ్రామ కమిటీలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పార్టీని బలోపేతం చేస్తూ పని చేయాలన్నారు. గతంలో వేణు జెడ్పిటిసి గా పనిచేసి మండలంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై రథసారథిగా మారారని యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో మండల గ్రామ కమిటీల సభ్యులు 1800 మంది ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

## చోడవరం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా సిమ్మునాయుడు

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**



చోడవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు సరగడం సిమ్ము నాయుడును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని ఆయన శుక్రవారం తెలిపారు. మొదటినుంచి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా నాయకునిగా పనిచేస్తూ ఏ పదవులను ఆశించకుండా నిస్వార్థ సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు అమరనాథ్ కోరిక మేరకు పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచి కూడా నాయకత్వ పటిమ కలిగిన వ్యక్తిగా ఉన్నప్పటికీ పదవుల మీద వ్యామోహం లేకుండా పార్టీ అభివృద్ధికి విజయానికి కృషి చేస్తున్నారు. అలాంటి వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పగించడం ఎంతో అభినంద నీయమని పార్టీ నాయకులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునికి ఆయన ధన్యవాదాలు. అలాగే చోడవరం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా దేవరపల్లి సత్యానీ నియమించారు.

## కమిటీగా ఏర్పడిన మత్స్యకారులు.. అధికారులకు జాబితా అందజేత.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట వద్ద బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా బల్క్ డ్రగ్స్ వద్దు రాజయ్యపేట ముద్దు అనే నినాదానికి సంబంధించి నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియజేసేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచనల మేరకు మత్స్యకార నాయకులు 52 మందితో కమిటీ ఏర్పాటు అయింది. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటును నిరసిస్తూ రాజయ్యపేట కేంద్రంగా 62 రోజులుగా జరుగుతున్న శాంతియుత ఆందోళన పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు శాంతియుత పోరాటం జరుగుతున్న మత్స్యకారులు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలిసేందుకు ఏర్పాటైన 52 మంది కమిటీ సభ్యులు వివరాలను ఆర్డిఓ వివి రమణకు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ చేతుల మీదుగా జడ్పిటిసి గోసల కాసులమ్మ, పిక్కి తాతయ్యలు, గోసల స్వామి తదితరులు శుక్రవారం సాయంత్రం అందజేశారు. మత్స్యకారుల మీద పెట్టిన కేసులు విషయాని కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు తీసుకొచ్చారు. తక్షణమే 52 మందితో ఏర్పడిన కమిటీ వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో తీసుకెళ్లేటట్లు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆర్డీవోకు తెలియజేశారు. స్పందించిన ఆర్డిఓ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, రాష్ట్ర హోం మంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సిఐ లు జూరెడ్డి మురళి, అప్పన్న తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు " నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి కార్యక్రమాల్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయం వంటివని, పుస్తకం విజ్ఞానానికి ,మనిషి ఎదుగుదలకు కళాశాల గ్రంథాలయమునకు 13 మ్యాగజైన్స్ కాంపిటేటివ్ పరీక్షల కు ఉపయోగపడేవని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేయవలసినదిగా కోరారు. సత్యవతి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డా.ఎస్.పాల్ రాజ్ 82వ జయంతి వేడుకలు..

**ఎటపాక, నవంబర్ 14, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గల డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకులు రెవ. డా. ఎస్. పాల్‌రాజ్ 82వ జయంతి వేడుకలను కాలేజ్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన సతీమణి ఎస్. శ్యామల రాణి , వైస్ చైర్మన్‌గా, అలాగే ఆయన మనవడు వి. రాజశేఖర్ కరస్పాండెంట్‌లు విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జయంతి కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పి.ఎస్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ వి. హతిరామ్, విభాగాధిపతులు బి. రామకోటి ఎం. రమేష్, జి. ధనలక్ష్మి. పీ. సంతోష రత్నం, వి. శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణ వసూళ్లు నూరుశాతం చేయండి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**



మహిళా సంఘ సభ్యులు తీసుకొన్న శ్రీనిధి రుణాల వసూళ్లు నూరుశాతం పూర్తిచేయాలని వి.ఓఏలకు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య సమావేశం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ఏ. పి. యం రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ అర్హత ఉన్న ఎస్.హెచ్. జి.లకు గుర్తించి రుణాలను ఇప్పించాలన్నారు. బకాయిలు ఉన్న సంఘాలకు నోటీసులు ఇవ్వాలని వి.ఓ అధ్యక్షులకు సూచించారు.కార్యక్రమంలో యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.పి.యం రామాంజనేయులు, మండల సమాఖ్య ప్రతినిధులు సాగిన దేవి, వెల్లంమంగ కోసూరి లక్ష్మీ, సి.సిలు. లింగమ్మ, సూర్యనారాయణ,రామకృష్ణ,చిలకమ్మ,గణపతి, సిబ్బంది రాజశేఖర్ 59 వి.ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి.. ప్రిన్సిపాల్ షీలా

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**



ఇంటర్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత కు కృషి చేస్తున్నామని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ షీలా అన్నారు. ప్రిన్సిపాల్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏడుగురు లెక్చలర్లు వచ్చి విధుల్లోకి చేరారని అన్నారు. కళాశాలలో హెచ్.ఇ.సి, బై.పి.సి, యం. పి. సి గ్రూపులు ఉన్నాయని అన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 250 మంది గిరిజన విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్నారని వివరించారు. కళాశాలలో నీటి సమస్య కూడా పరిష్కారం అయ్యిందన్నారు. రాత్రి వేళల్లో మగ కాపలాదారుని ఏర్పాటుపై పి. ఓ దృష్టికి తీసుకొని వెళ్ళానున్నామని ఆమె అన్నారు.

## విద్యార్దులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ

**పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిన్న రాత్రి కలుషితమైన ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఇద్దరు విద్యార్దులు పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు పొందుతున్న సమాచారం తెలుసుకొని వైసిపి ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మీ శుక్రవారం పరామర్శించి విద్యార్దులు ఆరోగ్యంపై వారికి అందుతున్న వైద్యసేవలు ఆరా తీసారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త**



బాలల దినోత్సవం సందర్భంగా శ్రీ అక్షర హై స్కూల్లో విద్యార్థిని, విద్యార్థుల చే ఇతిహాసము, భారత స్వాతంత్ర్య సమరయోదులు, ప్రముఖులు, శాస్త్రవేత్తులు, భారత సైనికులు, డాక్టర్లు రైతులు, అదివాసుల సంస్కృతి సంబంధించి, విషయాలపై వేషాదరణ లో చిన్నారులు ఎంతగానో అలరించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమలు ఘనంగా నిర్వ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు సందర్శించి, పిల్లలందర్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పీ. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరసింహమూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు..

## ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన దొడ్డి గల్లులో గత వారం రోజుల నుంచి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఆదిత్య డిగ్రీ కళాశాల లో చదువు తున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ ద్వారా చేపట్టిన పరిసరాలు పరిశుభ్రత, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్, వేంపాడు పీఏసీఎస్ చైర్ పర్సన్ వెలగ శ్రీనివాసరావు మాట్లాడుతూముఖ్యముగా మా గ్రామాన్ని ఎన్నుకొని సహకరించిన ఆదిత్య యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. మా ఊరు మరొకసారి ఎన్ఎస్ఎస్ క్యాంపు జరిపినట్లైతే, మా స్కూల్ పిల్లలు కూడా మీతో కలుపుకొని సర్వీసులు చేస్తే వాళ్లకు కూడా తెలుస్తుందని, ప్రిన్సిపాల్ దీప్తికి సూచించారు. హెచ్‌యం వి. బాలాజీ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు చేపట్టిన పరిసరాలు పరిశుభ్రత మొక్కల నాటడం, మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు ధూమపానం తదితర చెడు అలవాట్లపై యువత దూరముగా ఉండాలని, డ్రగ్స్, ధూమపానము చెడు అలవాట్ల పై ప్రచారం చేసినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంప్ విద్యార్థులు చేపట్టిన కార్యక్రమానికి, నేను కూడా సహకరించానని, విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు పట్ల గ్రామంలోని ప్రజలకు ఎంతో ఆనందదాయకమని, ఇందుకు ప్రోత్సహించిన ఆదిత్య యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీనివాసరావు, బాలాజీ, సన్యాసిరావు, జనార్ధన్ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దీప్తి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. మన్నయ్య ఏవో ఏ. సుధాకర్ రెడ్డి, పీవోస్ కే. తమ్మారావు, డి దుర్గా బాంధవి, ఎన్ త్రిమూర్తులు, సిహెచ్ జ్యోతి, కే రాజేష్, డిగ్రీ చదువుతున్న 60 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన సమపార్జనకు విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాయకరావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త**




విజ్ఞాన సమపార్జనకు విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ విజ్ఞప్తి చేశారు.పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయం ఇంచార్జ్ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు తో కలసి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎంఈఓ జి.రమేష్ బాబు గ్రంథాలయ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో పతాకావిష్కరణ గావించారు. దేశ మాజీ ప్రధాని దివంగ తజవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే బాలల దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ప్రదీప్ మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్న గ్రంథలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞాన సమపార్జనకు కృషి చేయాలన్నారు. పిల్లలంతా గ్రంథాలయంలో జరిగే ఆటల పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని టిడిపి అధ్యక్షులు ప్రదీప్ సూచించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తరచూ గ్రంథాలయానికి వచ్చి గత చరిత్రకు ప్రతీకగా ఉన్న పాఠ్యాంశాల పఠనం ద్వారా విజ్ఞాన సమపార్జన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,విద్యార్థినీ విద్యార్థులు సహ పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లను ఫ్రీ స్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలి..!

### - సిఐటియు మండల కన్వీనర్ పాయం సీతారామయ్య

**కూనవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**



అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలని కోరుతూ ఏపీ అంగన్వాడి అండ్ వెల్ఫేర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్యకర్తలు శుక్రవారం కూనవరం మండలంలోని అన్ని సచివాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం సీతారామయ్య మాట్లాడారు. అంగన్వాడి సెంటర్లను ఫ్రీ స్కూల్ పిల్లలతో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్‌లో ఉండే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మెనూ క్వాంటిటీని పెంచాలని కూడా ఆయన కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మీ ప్రసన్న, ముత్తమ్మ, కుమారి, లక్ష్మి, అర్జమ్మ, అన్నపూర్ణ, భీమమ్మ, శ్రీదేవి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాలలో బాలల దినోత్సవం

**రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త**



బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్. యం రమేష్ బాబు అధ్యక్షతన బాలల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా పూలమాలలను వేశారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ సమాజానికి మంచి చేసే వారిని ఎప్పుడూ గుర్తు పెట్టుకొంటారనడానికే నెహ్రూ పుట్టినరోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్, కృష్ణ, ధర్మరాజు, రాజబాబు, విజయబాబు, కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎటపాక గ్రామంలో రక్త దాన శిబిరం..

### - భారీ స్థాయిలో పాల్గొన్న యువత..

**ఎటపాక, నవంబర్ 14, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏటపాక జటాయువు లైన్స్ క్లబ్ అధ్యక్షులు నక్క వెంకన్న 56 వ జన్మ దిన వేడుకల్లో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమం లో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ...రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి తో నిత్యం మమేకమై ఉండే గొప్ప వ్యక్తి అని కొనియాడారు.తన పుట్టిన రోజు సందర్భంగా ఇటువంటి సామాజిక కార్యక్రమం చేయడం చాలా హర్షించదగ్గ విషయం అని అన్నారు.రక్తదానం...మహాదానం అని ఎంతో మందికి ప్రాణ రక్షణ కల్పిస్తుంది అని అన్నారు. ఈ రక్త దాన శిబిరం లో అధిక సంఖ్య లో యువకులు పాల్గొన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర శ్రీను గంగుల నరసింహారావు, మల్లికార్జునరావు, నక్క నరసింహారావు, నాయకులు కిలారి వెంకటేశ్వర రావు వేగి సూర్యనారాయణ, యస్.ఎల్ కాంతారావు, సురేష్ దుద్దుకూరి హరి నాథ్ వెంకన్న,అభిమానులు వివిధ పార్టీ నాయకులు ప్రముఖులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక రుద్రాభిషేకాలు చేస్తున్న భక్తులు

**పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త**



పాడేరుగిరి కైలాస క్షేత్రం దేదీప్యమానంగా, మహిమాన్విత బ్రహ్మసూత్ర శివలింగ స్వరూపుడు స్వయంభు పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దివ్య అలంకరణ.. విశేషమైన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ గౌరవాధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నర్సింగరావు దోస్తులు రుద్రాభిషేకం పాల్గొన్నారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించడం జరిగింది.పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి పంచామృత తీర్థమును ప్రసాదంగా భక్తులకు అందజేసారు.ఈ కార్యక్రమం ఆలయ ధర్మ కర్త మండలి సభ్యులు సి హెచ్ రమాదేవి,ఉపాధ్యక్షులు కొట్ట గుల్లి రామారావు,పోతురాజు ,బాలన్న,ఆధ్యాత్మిక బృంద సభ్యులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ


**పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త**




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఓ అనకాపల్లి మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాకూరు వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా శ్రీ కృష్ణాపురం స్కూల్‌లో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని ఆడపిల్లలకు సైకిల్ లు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా పాడేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సంగ్రామ్ జిత్ సాహో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యార్థులు దూరా ప్రాంతాల లో ఉన్న విద్యార్థులకు వాహన సదుపాయాలు లేకపోవడం, చలివల్ల ఆటోలు సరైన సమయంలో రాకపోవడం జరుగుతుంది అని ఆ ఇబ్బంది గుర్తిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ అఖిల,ప్రిన్సిపాల్ మంజుల, ఎస్బిఐ మేనేజర్ సహో, డి.ఎమ్.ఎన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లైబ్రరీ వారోత్సవాలు ప్రారంభం

**పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమై 20 వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా లైబ్రరీ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ ఫోటోకు పూలమాలవేసి కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు నివాళులర్పించారు. ఎస్సార్ రంగనాథ్ తెలియజేసిన ఐదు సూత్రాల గురించి వివరించారు.1. పుస్తకాలు ప్రజల కోసం2. ప్రతి పాఠకుడికి అతని పుస్తకం3. ప్రతి పుస్తకానికి దాని పాఠకుడు,4. పాఠ్ కుల సమయాన్ని ఆదా చేయడం,5. గ్రంథాలయం అనేది నిరంతరము అభివృద్ధి చెందుతూ ఉండాలని తెలియజేశారు. కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయమును ఉపయోగించుకొని సేకరణ మరియు సేవలను సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ విభాగ్యపతి డాక్టర్ జానకిరామ్, కెమిస్ట్రీ విభాగ్యపతి డాక్టర్ జి. గణేష్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్, లైబ్రరీ ఇంచార్జ్ బి. మణికుమార్, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**పాడేరు, నవంబర్ 14, ప్రభాతవార్త**




బాలల దినోత్సవం పురస్కరించుకొని పాడేరు నియోజకవర్గం మేజర్ పంచాయతీలో ముల్లు మెట్ట గ్రామ అంగన్వాడి సెంటర్ వద్ద పిల్లలతో ఆనందంగా బాలల ఉత్సవం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పంచుకున్నారు. అంగన్వాడి పిల్లలకు తన వంతు చిన్న కుర్చీలు 20, పలక బలపం పెన్నులు పుస్తకాలు మరియు పిల్లలు అన్నం తినటానికి ప్లేట్లు గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ, అంగన్వాడి టీచర్ విజయ, కనకమ్మ, గ్రామ పెద్దలు బంగారు, కొండమ్మ, లక్ష్మీ, రంజిత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ప్రమాణ స్వీకార మహోత్సవం



టెక్కలి, నవంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు శుక్రవారం టెక్కలి నియోజకవర్గంలో కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్, ఎర్రన్నాయుడుల విగ్రహాలకు పూల మాల వేసి, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నియోజకవర్గ పరిశీలకులు కొండేపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్, గ్రామ కమిటీలతో ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల అధ్యక్షులు బోయిన రమేష్, టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నందిగాం మండల అధ్యక్షులు వెనకా నందిగాం మండల అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, సంతబొమ్మాళి మండల అధ్యక్షులు జీరు భీమారావు, వెలమల కామేశ్వరరావు, హనుమంతు రామకృష్ణ, మట్ట సుందరమ్మ, రెడ్డి అప్పన్న, మల్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలకు బాసటగా సోంపేట లయన్స్ క్లబ్

కంచిలి, నవంబర్ 14 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంకు సోంపేట లయన్స్ క్లబ్ ప్రతినిధుల బృందం పిల్లల దినోత్సవం సందర్భంగా పలు విద్యా పరికరాలను, బహుమతులు, బిస్కెట్స్, చాక్లెట్స్ అందజేసి బాసటగా నిలిచారు. ఈ మేరకు శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా సోంపేట లయన్స్ క్లబ్ పాఠశాలకు14 కుర్చీలు అందజేశారు. కేజీబీవీ ఉపాధ్యాయ బృందం బాలికలకు పిల్లల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపి కిరణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికానికి విద్య శాపం కాకూడదన్న ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థినిలు ఉపాధ్యాయ బృందం అందిస్తున్న విద్యను సరైన పద్ధతిలో సద్వినియోపరుచుకొని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బృందం జామి ఈశ్వరరావు, బెల్లాన సుమన్, టీ.క్రాంతి, డి.శ్రీరాం, ఎం.పింటూ, జే.యువరాజ్, కే.సుజిత్‌తో పాటు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వాణి కుమారితో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా బాలికలకు ఉపాధ్యాయ సిబ్బంది పలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి చాచాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు మాణిక్యపురం విద్యార్థులు



కవిటి, నవంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాణిక్యపురం నుంచి అండర్ 19 (ఎస్‌జిఎఫ్) బేస్ బాల్ బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడా పోటీలకు రాష్ట్ర స్థాయికి ముగ్గురు విద్యార్థులు సమీరా బిసాయి 9వతరగతి, అంజలి బిసాయి 9వ తరగతి, నౌపడ ఝాన్సీ 10వ తరగతి ఎంపిక అయినందుకు ప్రధానోపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు అభినందన తెలియజేశారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ, రైల్వే కోడూరు, అన్నమయ్య జిల్లాలో జరిగే ఈ పోటీలలో క్రీడాకారులు మరింతగా రాణించి జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, ఎమ్.తోటారావు సేవలను కొనియాడారు

## అమ్మవారి కాలనీ సమీపంలో మంచినీటి పైప్ లైన్ లీక్

రాజాం, నవంబర్ 14 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీలో అమ్మవారి కాలనీ సమీపంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన మురుగు కాలువలో మంచినీటి పైప్ లైన్ చాలా రోజులుగా మరమ్మతులకు గురైంది. మరమ్మతులకు గురైన మంచినీళ్ల పైపులైన్‌ను తాత్కాలికంగా రబ్బరు తాళ్లతో చిట్టి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ విధంగా పైప్ లైన్ లీక్‌ల వలన మంచినీళ్ల సరఫరాలో ప్రెషర్ తగ్గి తక్కువ మోతాదులో నీరు వస్తుందని స్థానికులు చెప్తున్నారు. వర్షం పడితే చాలు ప్రధాన మురికి కాలువ పొంగి మంచినీళ్ల పైప్ లైన్‌లోకి మురికి నీరు చేరి మంచినీటి పైప్ లైన్ నుంచి మురికి నీరు వస్తుంది. ఈ పైప్ లైన్ విషయంలో చాలాసార్లు అధికారులకు తెలియజేసిన తూతూ మంత్రంగా స్పందించి, తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులిపేసుకున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన మంచినీటి పైప్ లైన్‌ను సరి చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## పేదల ఇళ్ల విషయంలో కూటమి ప్రభుత్వం రాజకీయం మానుకోవాలి : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, నవంబర్ 14 ప్రభాతవార్త:




గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన పేదల ఇళ్లకు సంబంధించిన ఘనతను ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కొట్టేయడంపై వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆమె ఈవిధంగా పేర్కొన్నారు. నిరుపేదల గృహాల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం రాజకీయం చేయడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ హయాంలో లక్షలాది మంది నిరుపేదలకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను, నిర్మించిన ఇళ్లను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఇది దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆమె దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం పునర్విచారణకు ఆదేశించడం మరియు అనర్హులను గుర్తిస్తున్నామనే పేరుతో వాటిని రద్దు చేసేందుకు ప్రయత్నించడం ఏ మాత్రం సరికాదని హితవు పలికారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చే గృహాల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. జగనన్న పాలనలో ఏ ఒక్కరినీ విస్మరించకుండా, తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలను అందించామని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి అంకితమైన వైఎస్సార్సీపీ ప్రభుత్వ కృషిని వక్రీకరించి, ఘనతను దొంగిలించే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని రెడ్డి శాంతి అన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్న విద్యార్థులు

కంచిలి, నవంబర్ 14 ప్రభాతవార్త:



బాలల దినోత్సవం శుభ సందర్భంగా శుక్రవారం సోంపేట పట్టణ కెపిసి స్కూల్ ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులుతో సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంను సందర్శించి చిన్నారులకు ఆటలు ఆడిపిస్తూ వేడుకలు జరుపుకుంటూ పిల్లల మనసులను సామాజిక సేవలో భాగస్వామ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో ఆశ్రయం పొందుతున్నటివంటి దక్షత లేనటువంటి వయోవృద్ధులకు, అనాథలకు. విద్యార్థుల స్వహస్తాలతో పండ్లు, మిఠాయిలు పంచిపెడుతూ చిన్నారుల హృదయాలలో సేవా తత్వం నింపారు. విద్యార్థులతో వృద్ధాశ్రమం సందర్శించిన సోంపేట పట్టణ కెపిసి స్కూల్ ప్రినిపాల్ పక్కి బాలమురళీకృష్ణ పట్నాయక్, సహచర ఉపాధ్యాయులలకు సీతయ్య ఫౌండేషన్ తరుపున నిర్వాహకులు గ్ల రమేష్, మోహన్‌లు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## చిన్నరాజపురంలో విద్యుత్ బిల్లులు షాక్

### ఐటిడిఎ ఎదుట మొరపెట్టుకున్న ఆదివాసీలు



సీతంపేట, నవంబర్ 14 ప్రభావతవార్త

చిన్నరాజపురం, బుగతలగూడ గ్రామాలకు చెందిన గిరిజనులకు విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయని వీరంతా ఐటిడిఎ ఎదుట మొరపెట్టుకున్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్‌లో పిఓ పవర్ స్వప్నలకు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలకు రెండువందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుందని, అయితే తమకు విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ బిల్లులు వచ్చాయని బుగతలగూడకు చెందిన సవర సన్నాయి 15 వేల రూపాయలు చెల్లించాలని, అదేవిధంగా చిన్నరాజపురం చెందిన అప్పలమ్మ 9 వేల రూపాయలు చెల్లించాలని బిల్లు వచ్చాయని తమ గ్రామంలో అందరికీ ఇదే తరహా బిల్లులు రావడంతో వీరంతా ఆందోళన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలని పిఓకు విన్నవించారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి శాఖ గ్రంథాల యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జె.చిన్నవాడు, ఏ.అర్జునుడు, సర్పంచ్ లక్ష్మి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కే కాంతా రావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం వారోత్స వాలు ప్రాధాన్యతను గ్రంథాలయ అధికారి రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం ఏ.రామారావు, కె.శంకర్, తెలుగు యువత అధ్యక్షులు కే.భాను ప్రకాష్ భవిత స్కూల్ హెచ్‌ఎం భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ట్రేడర్స్ పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి అండగా లోళ్ళ రాజేష్



కవిటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలం గొండ్యాలపుట్టుగ గ్రామానికి చెందిన జనసైనికుడు బైరెడ్ల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన నేపథ్యంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లోళ్ల రాజేష్ మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రమేష్‌కు ముగ్గురు చిన్నపిల్లలు ఉండటంతో, వారి విద్యాభవిష్యత్తు దృష్ట్యా శ్రీ కళ్యాణి విద్యాసంస్థలో పూర్తిగా ఉచిత విద్యా సదుపాయం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైరెడ్ల ప్రకాష్, బైరెడ్ల జానకిరావు, కొరికాన జగదీష్, పిరియా శ్రీను, తంబూ ప్రసాద్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పాతపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త :

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాలయం నందు సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ జి. వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం చాచా నెహ్రూ చిత్రపటంనకు విశ్రాంత ఎంపీడీఓ ఎస్.చిరంజీవి, మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఛత్రపతి పూలమాలలు వేశారు. ముందుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.రామరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చదివి విద్యార్థులు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయాధికారిణి డి.సాయమ్మ మాట్లాడుతూ పాతపట్నం గ్రంథాలయ విశిష్టతను, గ్రంథాలయంకి వస్తున్న దిన, వార, పక్ష, మాస పత్రికల గురించి తెలియజేస్తూ వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. పలువురు అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకుని వారి భావి జీవితాన్ని సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మెట్ట ఆంజనేయులు, కోల్లి లక్ష్మినారాయణ మాస్టారు, రవి మాస్టారు, మెకానిక్ భయ్యా, ఇప్పిలి సింహాచలం, బీడీసీ నిర్వాహకులు గంగయ్య, పాఠకులు, స్థానిక మహేంద్ర జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 25 వినతులు



సీతంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త

ఐటిడిఏ పిఓ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 25 వినతులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ పీవో పవార్ స్వప్నిల్ శుక్రవారం తెలిపారు. సీతం పేట మండలం కొత్త పనుకువలస గ్రామానికి చెందిన రేవల్ల యమున మినీ అంగన్వాడీ సెంటర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. రాజన్న గూడ గ్రామానికి చెందిన సవర నరేష్ ఆటో లోన్ మంజూరు చేయాలని, కొత్తూరు మండలం భూతలగూడ గ్రామా నికి చెందిన సవర జమ్మయ్య రచ్చబండకు రేకులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఐటిడిఏ ఇంచార్జ్ ఏపీవో ఎస్.వి. గణేష్, ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, పాల్గొన్నారు

## గ్రామ సభల్లో ఉపాధి హామీ పనుల గూర్చి అవగాహన




సరుబుజ్జిలి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలో సరుబుజ్జిలి, చిన్న కాగితాపల్లి, డకరవలస పంచాయతీలలో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులకు గూర్చి అవగాహన సదస్సులు జరిపారు. 2026-27 సంవత్సరంనకు గాను చెరు వులు కాలువులలో జరపబోయే పనులను గూర్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల వేతనం గూర్చి చర్చలు జరిపారు. రైతులకు, రైతు కూలీలకు ఉద్యానవనం సాగు గూర్చి తెలియ పరుస్తూ వారికి కావలసిన పండ్లు, కూరగాయలు మొక్కల పెంపకం గూర్చి తెలియజేశారు. మునగ, జీడి మామిడి మొదలగు మొక్కలు కావలసిన రైతుల పేర్లను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ రాంబాబు, పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి హరిబాబు, ఆమదాలవలస ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు దవల సింహాచలం, ఇల్లాకుల ప్రకాష్ రావు, మెట్ట రామ్ మనోహర్ రాజు, పాతిన శ్రీనివాసరావు, పాతిన రామారావు, ఎండ అన్నం దొర ఇల్లాకుల ప్రభాకర్, ఎం.ఎన్.ఆర్.జి.ఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ గురుగుబెల్లి రమాకాంత్, పంచాయతీ రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## డాన్స్ పోటీలలో సత్తా చాటిన బిటివాడ హైస్కూల్ విద్యార్థులు



వీరఘట్టం, నవంబరు 14 ప్రభాతవార్త

నృత్యాలతో అందరినీ ఆకర్షించి, మంత్రముగ్ధుల ను చేసి, జిల్లాలో ప్రథమ స్థానం సంపాదిం చడమే కాకుండా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతు లను అందుకున్నారు మండలంలోని బిటివాడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రం పార్వతీపురంలో కలెక్టర్ సమక్షంలో డాన్స్ ప్రదర్శన చేసి అందరిచే శభాష్ అనిపించుకున్నారు డి.ధనుశ్రీ టీమ్ వీరంతా బిటివాడ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు. జిల్లా స్థాయిలో వీరఘట్టం మండలం పేరు ప్రతిష్టలను ఇనుముడింపజేసిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరు నాయుడు, ఆర్.ఆనందరావు, హై స్కూల్ హెడ్మాస్టర్ సిహెచ్.రత్నాకర్ రావులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా బాలల దినోత్సవం



కోటబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయబాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి రోషిణి ఆదేశాలు మేరకు విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు మండల న్యాయవాధుల సంఘం అద్యక్షులు ఎల్. శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డి.గోవిందరావు, ఉపాధ్యాయులు ఎస్.సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖాగ్ని పెట్టిన సహధర్మచారిణి

కోటబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని జర్జంగి పంచాయతీ గుంజిలోవ గ్రామానికి చెందిన తిర్లంగి లక్ష్మణ రావు (35) శుక్రవారం తన స్వగృహంలో అనారోగ్యం తో మృతి చెందారు. ఆయన సహధర్మచారిణి రోహిణి ముఖాగ్ని పెట్టడం తో అంత్యక్రియలకు హాజరైన ప్రతి ఒక్కరు కంట తడిపెట్టుకున్నారు. జీవిత భాగస్వామి రుణం ఈ రకంగా తీర్చుకుందని పలువురు కన్నీటిపర్యంతులయ్యారు. వీరికి కుమారులు శ్రావన్ (6), నితిన్ (4)లతోపాటు వృద్దురాలు అయిన తల్లి ఉన్నారు. ఈయన మరణవార్త విని పరిసర గ్రామాలైన ఊడికలపాడు, కోటబొమ్మాళి, కొత్తపేట, జర్జంగి, హరిశ్చంద్రపురం, యలమంచిలి, వెంకన్నపేట గ్రామాలకు చెందిన వందలాదిమంది స్నేహితులు, బంధువులు అశ్రునయినాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వీరితో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పార్థవ దేహానికి అంజలి ఘటించారు. అలాగే గ్రామస్థులు కూడా ఈ అంతమయాత్రలో పాల్గొన్నారు. మృతుడు భార్యకు ఓదార్చటానికి ఎవ్వరి తరముకాలేదు.

SRI SAI LEELA COLLEGE OF EDUCATION
(Recognized by NCTE & Govt. of A.P., Affiliated to Dr.B.R.Ambedkar University, Srikakulam)
Rajayyapeta, RAJAM--532127
B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2025-26
25% మేనేజ్‌మెంట్ సీట్లు : మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ / పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC, 45 % మార్కులు పొందిన BC, SC, ST అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు : APSCHE & Ed.CET 2023 నిబంధనల ప్రకారం Ed.CET ర్యాంక్ ఉండేవారు గాని, ర్యాంకులేని విద్యార్థులు గాని స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో తేది 15-11-2025 లోపు ఉ. 10 గం.లకు కాలేజికి వచ్చి ప్రవేశం పొందగలరు.
Cell : 9704025142 / 9885112142 -ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సంతకవిటి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలో చుట్టుపక్కల పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీహరినాయుడుపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందు రోజు విద్యార్థులందరికీ ఆటల పోటీలు పెట్టారు. గెలుపొందిన విద్యార్థులకి బహుమతులను అందజేశారు. జవహర్‌లాల్ నెహ్రూ గురించి హెచ్ ఎం విద్యార్థులకు చెప్పారు. పిల్లలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమణ జిఎంటర్ అమ్మవారావు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బీహార్ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి ఘన విజయంపై హర్షం

### సంబరాలు జరుపుకున్న ఎచ్చెర్ల ఎన్‌డిఎ కూటమి నాయకులు... హాజరైన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, నవంబర్ 14 ప్రభాతవార్త:

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల కేంద్రం జె ఆర్ పురం రామతీర్థం కూడలి వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్ దేశానికి, రాష్ట్రానికి ఎంత అవసరమో ఈ ఎన్నికలు నిరూపించాయని, దేశాన్ని ఒక త్రాటిపై నడిపే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని ప్రజలు బలంగా నమ్మకం వ్యక్తం చేయబట్టే ఈ ఫలితాలని, అందుకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పనితీరు కూడా ఒక చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంక శ్యామలరావు, ఎన్డీఏ ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, నారాయణశెట్టి కల్యాన శ్రీనివాసరావు, దన్నాన మహేష్, కలిశెట్టి రామారావు, రెడ్డి కోటేశ్వరరావు, సంజాన రమేష్, కెల్ల హేమంత్, కొత్తకోట్ల సత్యాప్పుడు, జక్కంపూడి గోపాలకృష్ణన్, దన్నాన స్వామి నాయుడు, పాశపు వెంకటరావు, దన్నాన రాజేంద్ర, కాయిత రమణ తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా బాలల దినోత్సవం



సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం లోని పలు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలలదినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న నెహ్రూ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసారు. ఉపాధ్యాయులు పుష్పాంజలితో వారోత్సవం చేశారు. అలాగే ఆరికివలస పాఠశాల లో హెచ్ఎం ఎల్వి రమణ, దేవళ్లపానిపేట ప్రాథమిక పాఠశాలలో కొన్న లింగరాజు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజి పురం పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ప్రధానోపాధ్యాయులు బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూకి బాలలంటే ఎంతో మక్కువ అని నెహ్రూజీ మరణానంతరం, పిల్లల పట్ల ఆయనకున్న మక్కువ మరియు వారి అభివృద్ధి గౌరవంగా ఆయన జన్మదినం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకోవాలని పార్లమెంటులో తీర్మానం చేశారని తెలిపారు. ఈనాటి బాలలే రేపటి పౌరులని బాలల భవిష్యత్ పైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులు బాలల దినోత్సవ గేయాలు ఆలపించారు. విద్యార్థులు వేసిన గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, ఝాన్సీలక్ష్మీబాయి వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాస్, అన్నాజీ, మురళీధరరాజు, రాము, పి.శ్రీధర్, విజయలక్ష్మీ, లక్ష్మునాయుడు, కె.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై కఠిన చర్యలు... 25 మందిపై బైండోవర్ కేసులు



రాజాం, నవంబర్ 14 ప్రభాతవార్త

అక్రమ మద్యం అమ్మకాలను నియంత్రించే చర్యలలో భాగంగా, రాజాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో అనధికార మద్యం అమ్మకాలు (బెల్ట్ షాపులు) నిర్వహిస్తూ పట్టుబడిన 9 మంది పాత నేరస్థులను బిఎన్ఎస్ఎస్ చట్టం 2023లోని సెక్షన్ 129 కింద బైండోవర్ చేశారు. నేరనియంత్రణలో భాగంగా 16 మంది అనుమానిత వ్యక్తులను బిఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 128 కింద రేగిడి ఆమదాలవలస తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడమైనది. ఈ బైండోవర్ ప్రక్రియలో ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల అపరాధ రుసుము పూచీకత్తుపై ఒక సంవత్సర కాలవ్యవధికి బైండోవర్ చేయడమైనది. ఈ సందర్భంగా రాజాం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ, బెల్ట్ షాపులు నిర్మూలించడం అనేది చట్టరీత్యా నేరమని భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## బాలల దినోత్సవం సందర్భంగా మూగ, చెవుడు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



రాజాం, నవంబర్ 14, ప్రభాతవార్త

నేడు బాలల దినోత్సవం సందర్భంగా రాజాంలో మూగ చెవుడు విద్యార్థులకు ఆయా పాఠశాలలో మీ సేన మీ సేవ సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గండి చిరంజీవులు పిల్లలకు నోటు బుక్స్, పెన్నులుచ పెన్సిల్ పౌచ్‌లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేకు కట్ చేశారు.

## కొత్తూరు ప్రభుత్వ దావాఖానలో రోగులు ఫుల్... వైద్యులు, స్టాఫ్ నిల్

### ప్రతిరోజూ 300 మంది రోగులకు వైద్యం కరువై తీవ్ర ఇబ్బందులు .. గర్భిణీ, మత్తు వైద్యుల పోస్టులు ఖాళీ .. పట్టించుకోని కమిటీ చైర్మన్




కొత్తూరు, నవంబరు 14 ప్రభాతవార్త

మండలంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో తీవ్రమైన వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్‌ల కొరతతో కొట్టుమిట్టాడుతోంది. ఈ కొత్తూరు ఆసుపత్రి ఒడిషాకి సరిహద్దు ప్రాంతం కావడంతో అలాగే గిరిజన ప్రాంత వాసులు కూడా ఎక్కువుగా ఈ ఆసుపత్రికి వైద్యం కోసం ఎక్కువుగా వస్తుంటారు. ఈ ఆసుపత్రికి రోజువారీగా సుమారు 200 నుంచి 300 వరకు అవుట్ పేషెంట్లు వస్తుంటారు. ఇంత అధిక సంఖ్యలో రోగులు ఉన్నప్పటికీ, ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, ముఖ్యంగా రోగులకు సేవలందించిన స్టాఫ్ నర్సులు ఉన్న సంఖ్యలో ఇక్కడ లేకపోవడంతో సేవలు అందించడం చాలా కష్టంగా మారింది. దీని కారణంగా ప్రతిరోజూ వందల మంది రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ (స్త్రీ వైద్య నిపుణులు) మరియు ఎనస్తీషియాలజిస్ట్ (మత్తు వైద్యులు) అందుబాటులో లేరు. దీని కారణంగా గర్భిణులు అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రసవాల కోసం వేరే ప్రాంతం సుమారు 67 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం శ్రీకాకుళంకు రాత్రిపూట వెళ్లాల్సి వస్తోంది. సరైన వైద్య నిపుణులు లేకపోవడంతో, కీలక సమయంలో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు ఈ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరత మరియు వైద్యుల లేమిపై హాస్పిటల్ కమిటీ చైర్మన్ అయిన స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి ఇక్కడ నాయకులు, ప్రజల నుంచి ఈ ఆసుపత్రి సమస్యలపై ఇదివరకే ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ ఎమ్మెల్యే నుంచి ఇంతవరకు ఈ సమస్యను పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఇక్కడ ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా ఉందన్న నాయకులు ఇప్పుడు ఎందుకు ముందుకు వచ్చి ప్రశ్నించారని వీరి నిర్లక్ష్యం కారణంగానే ఆసుపత్రి సేవలు క్షీణిస్తున్నాయని స్థానికులు, మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే, తక్షణమే ప్రభుత్వం మరియు జిల్లా వైద్యారోగ్య శాఖ ఈ సమస్యపై దృష్టి సారించాలి. తక్షణమే గైనకాలజిస్ట్, మత్తు వైద్యులు, మరియు సరిపడా స్టాఫ్ నర్సులను నియమించి, పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని మండలంలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలు

### జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు

ఆముదాలవలస, నవంబర్ 14 ప్రభాతవార్త



ఆమదాలవలస పట్టణంలో ఉన్న గ్రంథాలయ శాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు పాల్గొనడం జరిగింది. మొదటిగా భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర ఉద్యమానికి గ్రంథాలయాలు కేంద్ర బిందువుగా ఉండేదని తెలియజేశారు, 1968వ సంవత్సరం నుంచి భారతదేశంలో గ్రంథాలయ వారోత్సవాలు జరపడం జరుగుతుంది. దేశం మొత్తం ఒక లక్ష గ్రామీణ గ్రంథాలయాలు ఉంటే అందులో ఆంధ్రప్రదేశ్‌లో 2500 పైబడి పౌరు గ్రంథాలయాలు అలాగే 600 పౌరు గ్రంథాలయాలు తెలంగాణలో ఉన్నాయని తెలియజేశారు, అదేవిధంగా మన పన్నుల ద్వారా ఒక రూపాయి కడితే అందులో 8 పైసలు చెస్ రూపేణ ప్రభుత్వంకు కోట్లు రూపాయలు వెళుతుంది. కానీ ప్రభుత్వం ఆ డబ్బును గ్రంథాలయాలకు వినియోగించట్లేదని తెలియజేశారు. పన్నుల ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వం ఖర్చు పెడితే గ్రంథాలయాల్లో భవన నిర్మాణానికి, మౌలిక సదుపాయాలకు, ఉద్యోగాల కల్పనకు, పని చేసిన ఉద్యోగస్తులకు జీతభత్యాలకు ఆ డబ్బు పనికొస్తుందని తెలియజేశారు. అలాగే గ్రంథాలయాలు యువతకు, మహిళలకు, పెద్దలకు, అందరికీ అలవాటు కావాలని దాని ద్వారా రీడింగ్ హ్యాబిట్స్ ఇంప్రూవ్ అవుతాయని, అలాగే ఆటిట్యూడ్ మారుతుందని, బిహేవియర్ చేంజ్ అవుతుందని, జ్ఞానాన్ని నేర్చుకుంటారని తెలియజేశారు, మరొక ముఖ్యఅతిథి జేకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం భాగంగా అందరూ కూడా వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికలు ఎక్కువ కావడం వల్ల గ్రంథాలయాలపై ఆసక్తి తగ్గిందని ఆయన తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన అలాగే పాటల పోటీలు, క్విజ్, వ్యకృత్వ పోటీలు, వ్యాసరచన రంగవల్లికలు, చిత్రలేఖనం ఈ వారం రోజులు జరుపుతామని అన్ని స్కూల్స్, కళాశాలలో ప్రతిభ వంతులైన విద్యార్థులను గుర్తించి ఆఖరు రోజున రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ అవార్డులు ప్రధాన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంస్థ ఏఈ డి.మనోహర్‌రావు, అలాగే రిటైర్డ్ టీచర్ తమ్మినేని సూర్యనారాయణ, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

కంచిలి, నవంబర్ 14 ప్రభాతవార్త



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కంచిలి బలియా పుట్టుగ కాలనీలో గల గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ప్రతి ఒక్కరికి కావలసిన పుస్తకాలు ఉంటాయని దాని ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, కొత్తకోట చంద్రశేఖరం, జగదీష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యంత్రాలపై అవగాహన కల్పించండి ..సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు

సీతంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త

ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఉద్యానవనాల శాఖ ద్వారా అందజేయనున్న యంత్రాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడానికి ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని వాటిని రైతులకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉంటాయో ఆ యంత్రాలపైనే అవగాహన కల్పించాలన్నారు.

# 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, నవంబర్ 14 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్‌లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన వీసీబీ ఏర్పాటు వలన ఈనెల 17వ తేదీన సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, జీకే వలస,నిమ్మతొర్లాడ, పాతూరు, కొర్నప, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

శ్రీకాకుళం వార్త

## ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులే కొనుగోలు చేయాలి




సంతబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాత వార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీజేపీ నాయకులు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మన దేశంలో తయారైన వస్తువులే కొనుగోలు చేసి విదేశీ వస్తువులు విడనాడాలని పిలుపు నిచ్చారు. అలాగే విద్యార్థుల చేత భారతీయ జనతా పార్టీ నాయుకులు ప్రతిజ్ఞ చేయించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా యువ నాయకుడు బైపల్లి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు దేపల్లి కామయ్య అధ్యక్షత వహించారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ బైపల్లి రాజేశ్వరి, సంతబొమ్మాళి మండల యువత నాయకులు దేపల్లి నాగరాజు, దేపల్లి పాపారావు మరియు కళాశాల ప్రిన్సిపాల్ సిరిపురం భీమేశ్వరరావు, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మండలంలో కొత్తగా మూడు పోలింగ్ కేంద్రాలు

వీరఘట్టం, నవంబర్ 14 ప్రభాతవార్త



వీరఘట్టం మండలంలో కొత్తగా నీలానగరం, వీరఘట్టం, బిటివాడ గ్రామాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఏ.సాయి కామేశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఇంతవరకు మండలంలో 65 పోలింగ్ స్టేషన్లు ఉండగా కొత్తవి ఏర్పాటు కావడంతో మొత్తం 68 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. కొత్త పిఎస్‌లకు బిఎల్‌వో లను కూడా నియామకం జరిపినట్లు ఆయన తెలిపారు. నేటి వరకు మండలంలో 25349 పురుషులు ఓటర్లు, 26,403 మహిళా ఓటర్లు మొత్తం 51,752 ఓటర్లు ఉన్నట్లు ఆయన వివరించారు. 1200 ఓట్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉంటుందని 1200 ఓటర్లు దాటితే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా మండలంలో 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెబుతూ, ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## వైభవంగా శాంతిదూత జన్మదిన వేడుకలు




పాతపట్నం, నవంబర్ 14 ప్రభాతవార్త:

శాంతిదూత, ఛాఛా జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక విక్టరీ పాఠశాలలో వైభవంగా జరిగాయి. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పాఠశాల డైరెక్టర్ అప్పారావు నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర నారాయణ, డైరెక్టర్ తారకేశ్వరరావు, ఏట శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రధానిగా నెహ్రూ శాస్త్రీయ విజ్ఞానానికి పునాది వేశారని, పిల్లలు చిన్న చిన్న ప్రయోగాలు చేసి విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని నెహ్రూ నమ్మేవారని, నెహ్రూ శాంతికాముకులని, చిన్నపిల్లలంటే ఇష్టమని, వారితో ఛాఛా అని పిలిపించుకునేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లపై రాజకీయం మానుకోవాలి

### జగన్ ప్రభుత్వ క్రెడిట్ కొట్టేయడం దిగజారుడు రాజకీయం ..మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర అభ్యంతరం




కొత్తూరు, నవంబరు 14 ప్రభాతవార

నిరుపేదలకు అందించిన గృహాల విషయంలో కూడా ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయం చేయడంపై వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన, పంపిణీ చేసిన ఇళ్ల క్రెడిట్‌ను ప్రస్తుత ప్రభుత్వం తమదిగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆమె దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను, నిర్మించిన గృహాలను ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడంపై రెడ్డి శాంతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగనన్న హయాంలో నిరుపేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు, ఇళ్లను ప్రస్తుత ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం సిగ్గుచేటు. ఇది పూర్తిగా దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆమె స్పష్టం చేశారు. పేదల సొంతింటి కల నెరవేర్చే విషయంలో కూడా రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై, గృహాలపై కూటమి ప్రభుత్వం పునర్విచారణకు ఆదేశించడం మరియు అనర్హులను గుర్తిస్తున్నామనే పేరుతో వాటిని రద్దు చేసేందుకు ప్రయత్నించడం సరికాదని రెడ్డి శాంతి హెచ్చరించారు. జగనన్న పాలనలో ఏ ఒక్కరినీ విస్మరించకుండా, తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలను అందించామని ఆమె గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి అంకితమైన వైఎస్సార్సీపీ ప్రభుత్వ కృషిని వక్రీకరించి, క్రెడిట్‌ను దొంగిలించే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పేదల సంక్షేమానికి సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై అధికార కూటమి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

RAVOOF & VAZIR KHAN'S MEMORIAL COLLEGE OF EDUCATION
(Recognized by NCTE & Govt. of A.P., Affiliated to Dr.B.R.Ambedkar University, Srikakulam)
Indira Nagar Colony, Srikakulam- 532001
B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2025-26
25% మేనేజ్‌మెంట్ సీట్లు : మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ / పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC, 45 % మార్కులు పొందిన BC, SC, ST అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు : APSCHE & Ed.CET 2023 నిబంధనల ప్రకారం Ed.CET ర్యాంక్ ఉండేవారు గాని, ర్యాంకులేని విద్యార్థులు గాని స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో తేది 15-11-2025 లోపు ఉ॥ 10 గం॥లకు కాలేజికి వచ్చి ప్రవేశం పొందలరు.
Cell : 9440252876, 9246610374 -ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్